ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౧౯ { ప్రమోదూతనామసంవత్సరము. జ్యేష్ఠాషాఢ మాసములు. } సంచిక ౨

*అలంకారములు - స్వభావోక్తి.

సాహిత్యవిద్యాప్రవీణ, బులుసు వేంకటరమణయ్యగారు,

విజయనగరము.

విచక్షణు లగుసహృదయులారా!

ప్రభుసమ్మితము లగువేదశాస్త్రములును సుహృత్సమ్మితము లగుపురాణే తిహాసములును మనుష్యులను హితమునఁ బ్రవర్తింపఁజేసి యహితమునుండి మరల్చుచున్నవి. కావ్యములుకూడ నిక్కార్యములనే యొనర్చుచున్నను ధ్వని ప్రధానములై యవి కాంతాసమ్మితము లగుట వానికి గౌరవ మబ్బినది. అట్టి కావ్యము ధ్వనిప్రధానకమగుచో నుత్తమము వ్యంగ్యము ప్రధానమగుచో మధ్యమము. వ్యంగ్యమే లేనిచో నధమకావ్యము. మువ్విధమగు నీకావ్యము నకును గుణాలంకారాదు లుత్కర్షాధాయకములు.

కావ్యమునకు శోభఁగలుగఁజేయుటలో రీతి వృత్తి గుణములు కూడఁ జాలవఱ కుపయోగించుచున్నను, వానియన్నింటికంటె నలంకారములే యెక్కువశోభ నాపాదించును. శరీరమునకు సౌందర్యమును గలుగఁజేయుటలో నలంకారము లెట్లో, కావ్యమునకుఁ జారుతను సంపాదింప నలంకారము లట్లే. అలంకారము లాభరణస్థానీయము లగుట.

---

*ఇది నారచించిన సంస్కృతవ్యాసమున కాంధ్రీకరణము.

"హారాదివ దలఙ్కారా స్తత్రస్యుః.........'' ।

అనిలక్షణజ్ఞులు చెప్పుచున్నారు. కావున నలంకారములు వ్యక్తములు. శౌర్యాదిగుణములం బోలుగుణము లంతరింద్రియధర్మము లగుట నవ్యక్తములు- అనఁగాఁ దెలిసికొన మిక్కిలి దుష్కటములు మఱియు

"నకాన్త మపి నిర్భూషం విభాతి వనితాముఖమ్''

అని విచక్షణులసూక్తి కావున నుత్తమకావ్య మగుధ్వనియందును తప్పక యలంకారము లుండితీరవలె నన్నపుడు, మధ్యమాధమకావ్యములలోఁ గూడ నవి తప్పక యుండవలె నని వేఱుగఁ జెప్పవలయునా? కావుననే సాహిత్యమీమాంసాశాస్త్రము గుణవృత్తిరీత్యాది వస్తుసామగ్రి యున్నను నలంకారములే యెక్కువగ నుండుటవలనను, ప్రధానము లగుటవలనను అలంకారశాస్త్ర మని చెప్పఁబడుచున్నది. ఇం దలంకారములే పెక్కు లగుటఁ బ్రతాపరుద్రీయవ్యాఖ్యాత యగుకుమారస్వామి †ఛత్రిన్యాయము నంగీకరించెను.

అలంకారములు లేకున్నఁ గావ్యమునకు శోభయే లేదు. "దోషములు లేక గుణాలంకారములఁ గల్గినశబ్దార్థములు కావ్యము'' అను కావ్యలక్షణమున నలంకారములఁ జేర్చియున్నారు. అలంకారములు లేని కావ్యము కావ్యము కానేర దని యర్థము. అలంకారావశ్యకతం గూర్చి పలువురు చర్చించిరి. ప్రమాణముల నిట నిచ్చుచున్నాను.

నిర్దోషం గుణవత్కావ్య మలఙ్కారై రలఙ్కృతమ్ ।
రసాన్వితం కవిః కుర్వన్ ప్రీతిం కీర్తించ విన్దతి॥

భోజునిసరస్వతీకంఠాభరణము

కావ్యం స్ఫుటవదలంకారం గుణవ ద్దోషవర్జితమ్. (అగ్నిపురాణము)

కావ్యం రసాదిమ ద్వాక్యం శ్రుతం సుఖవిశేషకృత్ ।
అది పదేనాలఙ్కారపరిగ్రహః ॥ -(అలంకారశేఖరము)

"—ప్రజానాం వ్యుత్పత్తి మభిసంధాయ సూరయః।
వాచాం విచిత్రమార్గాణాం నిబబన్ధుః క్రియావిధిమ్॥
తైశ్శరీరం చ కావ్యానా మలఙ్కారాశ్చ దర్శితాః ।

---

†ఛత్రిన్యాయము- పనుగుడు ప్రయాణముచేయువారిలోఁ జాలమంది ఛత్రములఁబట్టుకొని యుద్దఱు ముగ్గురు మానిసులు [illegible] "ఛత్రిణో గచ్ఛన్తి" అనఁగా గొడుగులు ధరించినవారు వెళ్లుచున్నారని యందురు.

శరీరం తావదిష్టార్థవ్యవచ్ఛిన్నా పదావళీ॥

* * * * *

కావ్యశోభాకరాన్ ధర్మా నలఙ్కారాన్ ప్రచక్షతే॥-(కావ్యాదర్శము)
కావ్యం గ్రాహ్య మలఙ్కారాత్ । సౌందర్య మలఙ్కారః॥
సదోషగుణాలఙ్కారహానాదానాభ్యామ్॥"

(వామనునికావ్యాలంకారసూత్రములు)

"వాక్యం రసాత్మకం కావ్య" మ్మనువిశ్వనాథకవిరాజుగారును, "రమణీయార్థప్రతిపాదకశ్శబ్దః కావ్య" మ్మను జగన్నాథపండితరాజుగారును అలంకారములు కావ్యమున కుత్కర్షాధాయకములని యంగీకరించియేయున్నారు.

"తదదోషౌ శబ్దార్థౌ సగుణావనలఙ్కృతీ పునఃక్వాపి

అని శ్రీమదాచార్యమమ్మటుండు తనయలంకారాకర మగుంగావ్యప్రకాశమున నొకానొకచో నలంకారములు లేకున్నను కావ్యతాహాని కలుగదని యభిప్రాయపడినను అలంకారము లుండనక్కఱలే దని యాయనమతము కాదని మాత్రము మన మనుకొనవలెను. అలంకారము లుండితీరవలె ననియే యతని మతము. స్ఫుటాలంకారములే యుండవలె ననియు, అవి లేనియపుడస్ఫుటాలంకారములైనం దప్పక యుండవలె ననియు నతండే యిట్లు వ్రాసికొనెను.

"క్వాపీత్యనే నైతదుచ్యతే। య త్సర్వత్ర సాలఙ్కారతా-
క్వచిత్ స్ఫుటాలఙ్కారవిరహేఽపి నకావ్యత్వహానిః॥"

కావున నలంకారము లుండవలె ననియే యాచార్యునిమతము. విజ్ఞుల ప్రతివాక్యము నేదో యొకయలంకారము లేకయుండదు. అలంకారములను విడిచి కవి కావ్యమును జేయ సమర్థుఁడు కాఁజాలఁడు.

దేనఁ గావ్య మలంకరింపఁబడునో- అనఁగా నెద్ది కావ్యమునకు సౌందర్య మాపాదించునో యదియే యలంకారము. కావ్యమునకు సౌందర్య మిచ్చి యలంకరించునది కావుననే తక్కినవానికంటె నుత్కృష్ట మగునలంకార మన్వర్థ మగుచున్నది. దీని కిట్టియెడ నున్నంతసామర్థ్య మితరవస్తుజాలమునకుఁ గలుగఁజాలదు.

ఆయలంకారములు శబ్దాలంకారము లనియు, నర్థాలంకారము లనియు నిరుతెఱంగులు. అనుప్రాసయమకాదిశబ్దాడంబరముకలవి శబ్దాలంకారములు.

అర్థవైచిత్ర్యముకలవి- అర్థాలంకారములు. ఈరెంటిలో శబ్దాలంకారములకంటె నర్థాలంకారములే యెక్కువగఁ గావ్యశోభాధాయకము లగుటఁ బ్రధానములు. కావ్యమునకు వ్యంగ్యమే ప్రధానము కదా! వ్యంగ్యము వస్తువనియు, నలంకారమనియు, రసమనియు, మూఁడువిధములు. అందలంకార మన నర్థాలంకారమునే గ్రహింపవలెను. శబ్దాలంకారములకు శబ్దమే మూల మగుటచే నెన్నఁడును వానికి వ్యంగ్యత్వము సంభవింపదు. మఱియు రసప్రధాన మగు కావ్యమున ననుప్రాసయమకాదిశబ్దాలంకారముల నెన్నఁడును గూర్పఁగూడదు. అట్లుకాక కూర్చినచో రసవిచ్ఛేదము కలుగును. శబ్దాలంకారములు ప్రయత్నసాధ్యము లగుటచే సులలితపదములు కాక కఠినపదములను గూడ వాడవలెను. కాన శబ్దాలంకారరహిత మగురచనమే సర్వజనహృదయంగమమయి సులలితపదబంధబంధురమయి ప్రకాశించును. శబ్దాలంకారములు కల కావ్యము సులభముగ నర్థబోధకము కానేరదు. రసాస్వాదపరు లగుశ్రోతలకీశబ్దాలంకారము లర్థము నీయఁజాలక విఘ్నము లాచరించుచు వారిని విముఖుల నొనర్చును. అర్థాలంకారములు గుణీభూతవ్యంగ్యము లగుట మధ్యమకావ్యములు కూడ నగును. శబ్దాలంకారము లన్ననో వ్యంగ్యరహితము లగుట వాని కెల్లపుడు నధమకావ్యతయే కాని మధ్యమకావ్యత కలుగఁజాలదు.

అర్థాలంకారము లిన్ని యని నిశ్చయింప నవకాశము లేదు. వస్తుస్వభావముల ననుసరించి కల్పింపఁబడిన యీయలంకారములు సంఖ్యాతీతములు. చమత్కారపుసొత్తొకరిదే కాదు. వ్యక్తులబుద్ధివిశేషముం బట్టి చమత్కారము లనంతములు. చమత్కారమూలకము లగునలంకారము లంతముకల వని యెవ్వఁడనసాహసించును? నాట్యాచార్యుఁడును, నాట్యశాస్త్రకర్తయు నగు నాచార్యభరతునికాలమునకు నాలుగేయలంకారములు. దండ్యాచార్యుఁడును

"కావ్యశోభాకరాన్ ధర్మా నలఙ్కారాన్ ప్రచక్షతే।
తేచాద్యాపి వికల్ప్యన్తే కస్తాన్ కార్త్స్న్యేన వక్ష్యతి॥

(కావ్యాదర్శము.)

అని చెప్పుచు సూక్ష్మముగ ముప్పదియై దలంకారములనే చెప్పెను. నవీనాలంకారికు లగునప్పయదీక్షితులు నూటికెక్కువగ నలంకారముల నంగీకరించిరి. వేవిధముల మహాత్ము లలంకారములఁ జెప్పిరి. చెప్పుచున్నారు. చెప్పఁగలరు కూడను. కాన నియ్యవి యనంతములు.

అనంతము లగునీయర్థాలంకారములలోఁ గొన్ని ప్రధానములు. మఱి కొన్ని యప్రధానములు. అన్నియలంకారములకును సమానాధికారముండదు కదా! అన్నింటిలో నేదో యొకయలంకారమే ముఖ్యముగా నుండియుండును.

అర్థాలంకారము లన్నింటిలో నుపమాలంకారమే ప్రధాన మని యెంచి కొంద ఱాలంకారికులు దానినే తొలుదొల్త నిరూపించిరి. అప్పయ దీక్షితులుగారు స్వరచిత మగుచిత్రమీమాంసయం దుపమాలంకారమే యన్ని యలంకారములకును మూల మని చెప్పుచు, దానినే తొలుత నిరూపించుచుఁ దక్కినయలంకారము లన్నియు నందే యంతర్భవించు నని చెప్పినారు. "అన్ని యలంకారములలో వక్రోక్తి (అతిశయోక్తి) యుండు ననియు, నతిశయోక్తి చెప్ప కుండిన సొగసే లేదనియు, నదియే, మూలభూత మనియుఁ గావ్యమునకు జీవిత మనియు" నని కుంతకమహాశయులు తమ వక్రోక్తిజీవితమున నిరూపించి యున్నారు. ఇఁక నాచార్యదండిప్రభృతు లన్ననో స్వభావకథనమును విడిచినఁ గావ్యమునకు నలంకారమునకును శోభయే లేదని తలఁచి దానినే సకలాలంకారమూలభూతముగఁ జెప్పి యాస్వభావోక్త్యలంకారమునే తొలుత నిరూపించియున్నారు.

ఇఁక సవిమర్శముగఁ బరిశీలించినచో నేయలంకారమం దైనను వస్తుస్వభావము చెప్పఁబడియే యుండును. ఆస్వభావమే లేనిచో నలంకార మొక యింతైన శోభింపదు. స్వభావకథన మలంకారమునకు జీవాతువు వంటిది. వస్తుస్వభావముం గప్పిపుచ్చి కవు లుపాయాంతరమున నావస్తువు నలంకరింపఁ జాలరు. చూడుఁడు. నిదాఘకాలవర్ణనపరుఁ డగుకవి యప్పటిశీతోష్ణస్థితిని వర్ణించుచు మందమందముగ వీఁచుమలయమారుతముల వలెనే యుల్లమును జల్లఁజేయు నీవేసఁగిగాడుపు లెంతటిహృదయానందకరములుగ నున్నవి? అని వర్ణించినచో రమణీయముగ నుండునో యరమణీయముగ నుండునో యాలోచింపుఁడు. అట్లే సూర్యుఁడు శీతకిరణుఁ డని, చంద్రుఁడు చండకరుఁ డని యెవ్వఁడును వర్ణింపఁడు. విరహివిషయమును వర్ణించునపుడు చంద్రుఁడు తప్పక చండకరుఁ డనియే వర్ణింపనగును. ఆవర్ణన మౌచిత్యమునుబట్టి యుండవలెను. కావున వస్తుస్వభావమును విరోధింపవీలు లేదు. ఉన్నస్వభావమునకే వన్నెలను జిన్నెలను జెక్కి మనకవిశేఖరు లనేకాలంకారములను గల్పించుచుందురు. అందు స్వభావ ముండక తప్పదు.

రమణీముఖమునఁ జంద్రునియందువలెనే స్వాభావికము లగుగుండ్రఁదనము, నాహ్లాదతయు నుండుటవలెనే యీరెంటికిని సామ్యము సరిపడి "ఈమెముఖము చంద్రునివలె నున్న" దను నుపమాలంకారము, "ఈమెముఖము చంద్రుఁడే" అను రూపకమును "ఈచంద్రుఁడు చంద్రుఁడే కాఁడు. వనితాముఖమే చంద్రుఁ" డను నపహ్నవాలంకారము, నిట్లే యనేకాలంకారము లుద్భవించుచున్నవి.

వస్తుతత్త్వమును దిరస్కరింపఁ గవి సమర్థుఁడు కానేరఁడు. స్వభావమున నున్నతము లగుమేడలఁ జూచియే "ఇవ్వరంబాదలి యుప్పరిగలు మింటి నంటుచున్న" వని వర్ణింపఁబూనుకొనును. తాటియాకుగుడిసెలఁ జూచి యెన్నఁడైన నిట్లు వర్ణింపఁదొరకొనునా? ధనికునిఁజూచి "నీ వింద్రుఁడవు, చంద్రుఁడవు కుబేరుఁడ"వని వర్ణించిన వర్ణింపవచ్చును గాని గర్భదరిద్రుని గాంచి యట్లు వర్ణింపనగునా? దరిద్రుని బరిహసించుచున్నా వని చూచువా రాతనిని నిందింపకుందురా? అట్లు దరిద్రుని, దరిద్రకుటీరముల నెకసక్కె మాడుట తగునా?

స్వభావము వలెనే యతిశయోక్తికూడ సర్వాలంకారసాధారణముగ నున్నది. ముఖము చంద్రునివలె నున్న దనునుపమలో స్వభావ మున్నను, "చంద్రుఁ డెక్కడ! ముఖ మెక్కడ! ఈసామ్యము కేవలస్వాభావికము కాదు. కాన నతిశయ మిందున్న" దని యనవచ్చును. అట్టియెడ నతిశయము లేదని మాతలంపు కాదు. కాని స్వభావాతిశయోక్తుల కొకభేదము కలదు. అతిశయకథన మొకించుకంతయును లేనిస్వభావ సహోక్త్యాదు లగునలంకారములు, అర్థాంతరన్యాసాద్యలంకారములు కలవు. స్వభావమును విడిచి మాత్ర మొక్కయలంకారమును లేదు.

అట్లగుట నుపమాదులలో నతిశయము కలదు. స్వభావ మల్పము. అయ్యలంకారము స్వభావకథనవిశ్రాంతము కాదు కావున నే యట్టియెడ ధర్మము కాల్పనికము. చూడుఁడు.—"వసంతకాలో హనుమా ని వాగతః" అను నెడ సామాన్యధర్మము కాల్పనికము కాక స్వాభావిక మే మైనఁ గలదో. అట్లని యుపమ లన్నియుఁ గల్పితధర్మములు కలవనియే చెప్పఁగలమా? స్వాభావికములును గలవు. అవియే మిక్కిలి యాదరణీయములు. వస్తుస్వభావకథనము కల యుపమలనే సంగ్రహించుటనే కాళిదాసునకు "ఉపమా కాళిదాసస్య" అనుగౌరవము కలిగినది. చూడుఁడు.

"గచ్ఛతి పురః శరీరం ధావతి పశ్చా దసంస్తుతం చేతః
చీనాంశుక మివ కేతోః ప్రతివాతం నీయమానస్య॥   శాకుం—

శరీరమా ముందునకు నడచుచున్నది. కాని స్థైర్యములేని యామనసో! గాలికెదురుగఁ దీసికొనిపోఁబడు [ఎదురుగాలినుంచిన] జెండాయొక్క బట్ట వలెనే వెనుకకుఁ బరువిడుచున్నది. [పతాకదండమునకును శరీరమునకును సామ్యము.]

"సఞ్చారిణీ దీపశిఖేవ రాత్రౌ యం యం వ్యతీయాయ పతింవరా సా।
నరేన్ద్రమార్గాట్ట ఇవ ప్రపేదే వివర్ణభావం సస భూమిపాలః॥"   రఘు.

[పతిని వరింప స్వయంవరసభకు వచ్చినయిందుమతి యేయేరాజును దాటిపోయెనో, ఆయారాజు—రాత్రి రాజమార్గమునుండి తీసికొనిపోఁబడు దీప మేయేసౌధమును దాటునో ఆయాసౌధము వైవర్ణ్యము పొందినట్లే వైవర్ణ్యమును బొందె నని యర్థము.]

ఈయుపమాలంకారముల రెండిటియందును కొంచెమైన నతిశయ మున్నదా! ఈరెండవయుపమయే కాళిదాసునకు దీపశిఖాకాళిదా సనుబిరుదమును బ్రసాదించినది. స్వభావమును వర్ణించుటలో నతనికిఁ గలనేర్పు మఱొకనికి లేదు. కాన స్వభావవర్ణనమున కెక్కుడుగౌరవ మొసఁగిన మనప్రాచీనులే కాళిదాసుం గూర్చి,

"పురా కవీనాం గణనాప్రసంగే కనిష్ఠికాధిష్ఠితకాళిదాసా।
అద్యాపి తత్తుల్యకవే రభావా దనామికా సార్థవతీ బభూవ॥"

అని వచించియున్నారు. "ఉపమా కాళిదాసస్య" అనునట్లే "స్వభావోక్తిః కాళిదాసస్య" అని కూడ నుండనొప్పును. స్వభావకథనమే మిక్కిలి రమణీయ మగుట స్వభావోక్తియే యాద్యగణనీయ మనియు, సర్వాలంకారమూలభూత మనియు, సుస్పష్ట మనియు నామతము

ఉపమాదులు కల్పనమూలములు, స్వభావోక్తియం దణుమాత్రమును గల్పనావాసనయు లేదు.

వస్తుస్వభావము నందఱును జెప్పఁగలరు. కాని యాచెప్పుటలో సౌందర్యమును జోడించుటకు సూత్ర మొకకొందఱికే శక్తికలదు. రమణీయతఁ గల్గునపుడే స్వభావోక్తి యలంకార మగును. అలంకార మన నేమి? చమత్కృతిని గలుగఁజేయునదియే కదా! కావుననే,

"స్వభావోక్తి రసౌ చారు యథావ ద్వస్తువర్ణనమ్।"

అని స్వభావోక్తిలక్షణమును ప్రాచీనాలంకారికులు నిర్వచించిరి. ఈస్వభావకథనమును విడిచి యేయలంకారము నుండ దని యే యెంచి యిది సర్వాలంకారజీవాతుభూత మని యంగీకరింపఁబడినది. ఆచార్యదండిప్రభృతు లగు ప్రాచీనాలంకారికులును కొందఱు నవీనాలంకారికులును స్వభావోక్తియే గొప్ప దని దానినే యర్థాలంకారములలో నిరూపించిరి.

"స్వభావాఖ్యాన ముపమా రూపకం దీపకావృతీ।

... ...

నానావస్థం పదార్థానాం రూపం సాక్షా ద్వివృణ్వతీ।

స్వభావోక్తిశ్చ జాతిశ్చే త్యాద్యా సాలంకృతిః॥" దండి.

"అర్థ స్యాలంకారా వాస్తవ మౌపమ్య మతిశయః శ్లేషః।

ఏషామేవ విశేషా అన్యేతు భవన్తి నిశ్శేషాః॥"

"వాస్తవమితి తజ్జ్ఞేయం క్రియతే వస్తుస్వరూపకథనం యత్।

పుష్టార్థ మవిపరీతం నిరుపమ మనతిశయ మశ్లేషమ్॥" రుద్రటః-

"అల మర్థ మలఙ్కర్తుం యే వ్యుత్పత్త్యాదివర్త్మనా।

జ్ఞేయా జాత్యాదయః ప్రాజ్ఞై స్తేఽర్థాలఙ్కారసంజ్ఞయా॥

... ...

నానావస్థాసు జాయన్తే యాని రూపాణి వస్తునః

స్వేభ్య స్వేభ్యో నిసర్గేభ్య స్తాని జాతిం ప్రచక్షతే॥" భోజః-

అగ్నిపురాణమున నర్థాలంకారవిషయమును జెప్పుచు—

"అలఙ్కరణ మర్థానా మర్థాలఙ్కార ఇష్యతే।

తం వినా శబ్దసౌందర్య మపి నాస్తి మనోహరమ్।

అర్థాలఙ్కారరహితా విధవేవ సరస్వతీ।

స్వరూప మథ సాదృశ్య ముత్ప్రేక్షాతిశయా వపి।

... ...

స్వభావ ఏవ భావానాం స్వరూప మభిధీయతే ।

అని యర్థాలంకారవిషయమును, స్వభావోక్తివిషయమును జెప్పఁబడినవి. వీరిదివారు ప్రాచీనులు. నవీనులలో నొకరిని జేర్కొందును.

"అర్థాలఙ్కారా స్స్వభావోక్తి రుపమాదయశ్చ। తత్రస్వభావోక్తే ర్వస్తుస్వభావవర్ణనస్వరూపత్వాత్, స్వభావవర్ణనంచ వస్తూనాం ప్రకృతం చేత్తద్వస్తూని ప్రత్యక్ష మివ దర్శయిత్వా సహృదయమనాంసి నితరా మాకర్షతీతి తస్యా అతీవ చమత్కారిత్వా త్తామేవ ప్రథమమాహ—

"నానావస్థం పదార్థానాం రూపం సాక్షాద్వివృణ్వతీ-" ఇతి॥ కావ్యదీపిక.

కావ్యదీపికాకారుఁ డన్నింటిలో స్వభావోక్తియే మిక్కిలి యుత్కృష్టతమ మైన దని చెప్పినాఁడు. రుద్రటుఁడు స్వభావాదులు నాలుగే ముఖ్యము లగునలంకారము లనియుఁ, దక్కిన వన్నియు నీనాల్గింట నంతర్భవించు ననియు "ఏషామేవ విశేషా అన్యేభవన్తి" యనుమాటచేఁ జెప్పియున్నాఁడు. కానఁ గొన్నియలంకారములకు స్వభావోక్తిమూల మని తేలినది. కాని యన్నింటికిని స్వభావోక్తియే మూల మని నామతమును నిరూపింతును.

స్వభావాఖ్యానమున కొక్క చారుతయే కాక ప్రత్యక్షీకరణమును శోభాధాయకము, అప్రత్యక్షవిషయములను గూడఁ బ్రత్యక్షీకరించు కవియే కవి. అట్టిస్వభావోక్తియే స్వభావోక్తి. ప్రత్యక్షీకరణము లేనిస్వభావోక్తి యలంకారము కాఁ జాలదు. దీనితత్త్వమును బాగుగ నెఱిఁగిన యాచార్యదండి "నానావస్థం పదార్థానాం రూపం సాక్షాద్వివృణ్వతీ।" అని చెప్పు టెంతయు సమంజసము. కావున నాలక్షణమునే మనము స్వీకరింతము. కవి స్వభావవర్ణనమున నిపుణుఁడైనను, అప్రత్యక్షవిషయములను బ్రత్యక్షీకరించు సామర్థ్య మాతనికి లేనిచో నాతని స్వభావోక్తియేమియు రాణింపదు. అట్టిసామర్థ్యమును భగవంతుఁ డందఱికి ననుగ్రహించియుండలేదు. అట్లు చూపించుకవులు కాళిదాసప్రభృతులు ముగ్గురు నల్గురే కలరు. చూడుఁడు.

"గ్రీవాభంగాభిరామం ముహురనుపతతి స్యందనే బద్ధదృష్టిః
పశ్చార్ధేన ప్రవిష్ట శ్శరపతనభయా ద్భూయసా పూర్వకాయమ్।
దర్భై రర్ధావలీఢై శ్శ్రమవివృత ముఖ భ్రంశిభిః కీర్ణవర్త్మా
తస్యోదగ్రప్లుతత్వా ద్వియతిబహుతరం స్తోకముర్వ్యాం ప్రయాతి॥

[శాకుం.

[వెనువెంటనే వచ్చురథమును సొగసుగ మెడవంచి చూచుచు, శరభయమునఁ (వెఱగుచే) ముడుచుకొనిపోవుచు, నలసటచే నోరు తెరువఁబడ నందుండి సగముసగము కొఱికినదర్భలు జాఱియుంతటను జాఱుచుండ నా ళేఁడి

ఘంగున కుప్పిగంతులు వేయుచున్నది. (అవలీలగఁ దాఁటిపోవు చున్నదని భావము.)]

ఓపాఠకమహాశయా! భీతిలి పాఱిపోవు నామృగపోతమును రక్షింపుము. దానిగమనమును బరికింపుము. జాగ్రత్త. జాగ్రత్త. కనుమూసి తెఱచునంతలో నది కడుద వ్వేగఁగలదు. ఏ మట్లు వింతగఁజూచుచున్నావు? ఆమృగపోతము నీకుఁ గనుపింపనేలేదా? దానికేమి, ముందుమార్గమునుండి ప్రక్కకు మఱలిపొమ్ము. అదిగో! అదిగో! ఆవచ్చుచున్న యశ్వములు మనలను ద్రొక్కిపోఁగలవు. చూడు మవెట్లున్నవో!

ముక్తేషురశ్మిషు నిరాయతపూర్వకాయాః
నిష్కమ్పచామరశిఖాః నిభృతోర్ధ్వకర్ణాః
ఆత్మోద్ధతై రపి రజోభి రలఙ్ఘనీయాః
ధావం త్యమీ మృగజవాక్షమయేవ రథ్యాః ॥ [శాకుం.

[సారథి కళ్లెముల విడిచినంతనే నిక్కిలి సాఁగినవై చలింపనిచామరములవంటి శిఖలు కలిగి (కేసరములు) చెవుల నిక్కఁబొడిచి, దామెగురఁగొట్టిన ధూళికంటెను ముందుగ నుండి (ధూళినతిక్రమించిన) స యీరథాశ్వములు లేఁడిపరుగుం గాంచి పంతముపట్టినవా యనఁ బరుగులిడుచున్నవి.

పాఠకులారా! లో మెప్పుడైన నట్టియశ్వములఁ గాంచితిరా? లేనియెడల వానిని క్షణమాత్రము కాంచుఁడు. తెప్పపాటుకాలముననే యవి మన దృష్టిపథమునుండి తప్పిపోఁగలవు. ఏ మనుచున్నారు! వరాగమునఁ గంటికేమియు నగపడకున్నదనియా? రండు. రండు. అదిగో రథము. దానినెక్కుదము ఏమి? రాజకోపపడునేమో యని యనుచున్నారా? కవిబ్రహ్మగారిపలుకు నైనది. మనల నెవ్వరు నడ్డఁజాలరు. సావధానముగఁ గూర్చుంటిరా! ఇఁకఁ గనుఁడు.

"యదాలోకే సూక్ష్మం వ్రజతి సహసా తద్విపులతాం
యదర్ధే విచ్ఛిన్నం భవతి కృతసంధాన మివతత్ ।
ప్రకృత్యా యద్వక్రం తదపి సమరేఖం నయనయో
ర్న మే దూరే కిఞ్చిత్ క్షణమపి న పార్శ్వే రథజవాత్ ॥ [శాకుం

[చూచుటకుఁ జిన్నదగువస్తువు వేగముగనె పెద్దదగుచున్నది. సగము విచ్ఛిన్నమైనదియును సమముగనేయున్నది, స్వభావమున వక్రమగునదియు

దిన్నగనున్నట్లే యగపడుచున్నది. (మనకు) దూరమున నేమియులేదు. (అది వెంటనే సమీపించుటచేత) సమీపమున నేమియులేదు. (అది వెంటనేదాఁటుటచేత.) ఈరథవేగమే యిందుఁగారణము.]

ఏమనుచున్నారు? రథవేగమునఁ దల తిరుగుచున్న దనియా? కొలది కాలములోనే మన యాశ్రమమునకుఁ జేరుకొందము, భయము వలదు. క్షణమాత్రమోర్చియుండుఁడు. జాగ్రత్తసుఁడీ! రథమునుండి పడఁగలరు- ఓహో ఏమో ఆలోచించుచున్నట్లున్నది. చెప్పెదరా! ఏమనుచున్నారు? ఇట్టివేగము నెచటను గనలే దనియా? మీ రెప్పుడైన రైలుబండి నెక్కితిరా? ఎక్కియే యున్నచో నిట్లు వింతపడరు.

ఇదిగో! ఆశ్రమముఁ జేరితిమి. చాలఁగ నలసితిమి. కాన నిటక్షణమాత్రము సేదఁ దేరుదము. ఆహా! ఏమితపోవనము!

"ఆకీర్ణ మృషిపత్నీనా ముటజద్వారరోధిభిః
అపత్యై రివ నీవారభాగధేయోచితై ర్మృగైః॥
సేకాన్తే మునికన్యాభి స్తత్ క్షణోజ్ఝితవృక్షకమ్।
విశ్వాసాయ విహఙ్గానా మాలవాలామ్బుపాయినామ్।
ఆతపాత్యయసంక్షిప్తనీవారాసు నిషాదిభిః।
మృగై ర్వర్తితరోమన్థ ముటజాఙ్గణభూమిషు॥ [రఘు.

[మునిపత్నుల సంతానములవలెనే యున్నలేళ్లు పర్ణశాలద్వారముల నరికట్టి నివ్వరిధాన్యములఁ దినుచున్నవి. మునికన్యలు చెట్లకుదుళ్లయందు నీళ్లు పోయఁగాఁ, బక్షులు త్రాగుటకువచ్చినవి, తక్కినచిన్నచెట్లకుఁగూడ నపుడునీళ్లు బోసినచోఁ పాఱిపోవునేమోయని వారువానికి నీళ్లుపోయుట మానిరి. సాయంతన మగుట నెండపోవుటచే నెండఁబోసిననీవారము లోకచోనంగణభూమిపైఁ బోకపోయఁబడినవి. వానిచుట్టును లేళ్లు నెమరువేయుచుఁ గూరుచున్నవి.

ఆహా! ఏమివనము! మిత్రులారా! ఎవ్వతె యామె చెలికత్తెలతోనట నున్నది? ఆమె చెట్లకు నీరోసి యలసినట్లున్నది. చూడుఁడు.

"స్రస్తాంసా వతిమాత్రలోహితతలౌ బాహూ ఘటోత్క్షేపణాత్
అద్యాపి స్తనవేపథుం జనయతిశ్వాసః ప్రమాణాధికః।
స్రస్తం కర్ణశిరీషరోధివదనే ఘర్మామ్భసాం జాలకం
బన్ధే స్రంసిని చైకహస్త యమితాః పర్యాకులా మూర్ధజాః॥ [శాకుం

[సేచనఘటముల నెత్తుటచే నామెచేతు లెఱ్ఱఁగఁ గందిపోయినవి. భుజములు జాఱిపోయినవి. నిట్టూర్పు లిప్పటికిని స్తనములకంపమును బుట్టించుచున్నవి. కర్ణములందలి దిరిసెనలద్దిన చెమ్మటలు జాఱుచున్నవి. కొప్పు వీడిపోవ (సేచనపుతొందరచే) పెన్నెరు లొక్క చేతనే ముడివేయఁబడినవి.]

ఏమీ! ఇది మఱియొకవనమువలె నున్నది. నిశ్చయముగ నీపర్ణశాల మఱియొకటియే! ఎవరచట జంపతులవలె నున్నారు! ఓహో! తెలిసినది. నిశ్చయముగ వారు సీతారాములే. పాఠకులారా! వేగపురండు. పోవుదము. ఏమందురా!

"కిమపికిమపి మన్దం మన్దమాసక్తయోగా
దవిరలితకపోలం జల్పతో రక్రమేణ।
అశిథిలపరిరమ్భవ్యాపృతైకైకదోష్ణో
... ... [ఉత్తరరామచరిత్రము.

(ఎక్కువ ఆసక్తితో నెడతెగకుండనుండు రీతి మెల్లమెల్లగ నేమేమో చెప్పుకొనుచు నిరువురిచెక్కిళ్లను మిక్కిలి దగ్గఱించుచు శిథిలముకాని బిగియారు కౌఁగిటియం దుద్యోగించు బాహువులుకలవారై) మిక్కిలి యానందమునఁ దేలుచున్న యాదంపతులు మనలఁజూచినచో వారియానందమునకుఁ దప్పక యంతరాయము కలుగును. మఱియు, సుఖపరవశు లగుదంపతులం గాంచి నిలుచుట తప్పుకాదా మఱి?

ఏమనుచున్నారు? వెనుకటివనములో నేమో కోలాహల మగుచున్నదనియా? అచటికి మఱల వెళ్ళవలె ననుచున్నారా? సరే. రండు. అయ్యో! ఇదేమిది? శకుంతల నత్తవారింటి కంపుచుఁ గణ్వుఁ డిట్లేడ్చుచున్నాఁ డేమి? ఏమీ? మునులుకూడ విచారించుటకలదా! అతఁడేమనుచున్నాఁడు?

"యాస్యత్యద్య శకున్తలేతి హృదయం సంస్పృష్ట ముత్కంఠయా
కంఠ: స్తంభితబాష్పవృత్తి కలుష శ్చిన్తాజడం దర్శనమ్।
వైక్లబ్యం మమ తావ దీదృశ మహో స్నేహా దరణ్యౌకస:
పీడ్యన్తే గృహిణః కథం ను తనయా విశ్లేషదుః ఖైర్నవై॥" - శాకుం

(శకుంతల అత్తవారింటికిఁబోవునని యాశ్రమము మెండైనది. స్వరము గద్గదికమైనది. చింతచేఁ గన్నులకేమియుఁ గన్పింపకున్నది. అడవిలో ముక్కు మూసికొని జపముచేసికొనుచున్న మునికి- నాకు, కొంతకాలము పరిచయము

వలననే యింతటిదుఃఖము కలుగుచుండఁ దమయాడుఁబడుచులను గ్రొత్తగ నత్తవారిండ్ల కంపుగృహస్థులు నరాగు లెట్లు పరితాపమునఁ బీడింపఁబడుదురో కదా!)

ఈదృశ్య మెంతటిజాలి కలుగఁజేయుచున్నది! ఇచట నుండదుఃఖము కలుగుచున్నది. పాఠకులారా? రండు. మఱియొక యెడకుఁ బోవుదము.

చూడుఁడు. అదిగో; రాజుగారిదర్బారు. దుష్యంతచక్రవర్తి యాసీనుఁడై యున్నాఁడు. చూడుఁడు. దూరమున శకుంతలయు, మునికుమారులును గలరు. కనుఁడు. దుష్యంతుఁ డేమనుచున్నాఁడు! అయ్యో! అయ్యో! గాంధర్వవిధిని వివాహమాడియు, శకుంతలను దా నెఱుఁగఁడఁట! మునికుమారులో- తమదగ్గఱగ నామెఁ జేరనీయకున్నారే. పాప మా యబల యేమిచేయఁగలదు.'

"ఇతః ప్రత్యాదేశాత్ స్వజన మనుగన్తుం వ్యవసితా
ముహు స్తిష్ఠే త్యుచ్చై ర్వదతి గురుశిష్యే గురుసమే।
పునర్దృష్టిం బాష్పప్రసరకలుషా మర్పితవతీ..."　　శాకుం

(రాజు తిరస్కరించుటచేఁ దమవారిని జేరఁబోయి, "ఉండుండు" మని తండ్రిగారిశిష్యుఁడు కఠినముగఁ బల్కా నేమియుఁ జేయలేక తిరిగి రాజునెడ బాష్పములునిండిన దృష్టిని బ్రసరింపఁజేసిన దా శకుంతల.) ఓయిదుష్యంతా! నీవు పాషాణముకంటెను గఠినుఁడవు. అమాయిక యగునీబాల నిట్లు తిరస్కరించు టొప్పగునా?

మఱి యొక రంగమిది. దుష్యంతుఁ డవగతశకుంతలావృత్తాంతుఁడై తన్నునిందించుకొనుచు మారీచాశ్రమమునఁ బ్రవేశించును. అపు డటనున్న శకుంతల

"వసనే పరిధూసరే వసానా నియమక్షామముఖీ ధృతైకవేణిః।
అతినిష్కరుణస్య శుద్ధశీలా......దీర్ఘంవిరహవ్రతం బిభర్తి॥ (శాకుం

(మిక్కిలిముఱికిపట్టిన బట్టకట్టుకొని, ఉపవాసములచే మొగమెండిపోవ, నొంటిజడనే దాల్చి దుష్యంతుఁడు కారణముకాఁగా నాశుద్ధశీల యగు శకుంతల విరహవ్రతమున నున్నది.)

అమ్మయ్య! అవగతమైనది. ఇదియంతయు స్వప్నావస్థ. మనకవి యన్నియు నప్రత్యక్షవిషయము లయ్యును దనకవితానైపుణ్యమునఁ బ్రత్యక్షీకరించి

నాఁడు. అందు స్వభావోక్తియే యుండుటచేత వాని కాగౌరవము కలిగినది. కాన నీశోభ స్వభావోక్తి లేనిచోటఁ గలుగనేఱదు. "అయ్యా! మీరీపైశ్లోకములలో నేదో యొకశోభ యున్నదని చెప్పుచున్నారే ఆశోభ యేమిటి "అని పాఠకులు ప్రశ్నించుచో సమాధానము చెప్ప మాత్రము కానేఱదు. రసాస్వాదపరు లగుసహృదయులే దానిని నిర్ణయింతురుగాక!

అప్పయదీక్షితులవారు తమచిత్రమీమాంసయం దుపమాలంకారమే సర్వాలంకారమూల మని చెప్పియున్నారు. బాగుగ విమర్శించినచో స్వభావోక్తియే సకలాలంకారజీవాతుభూత మని యంగీకరింపవలెను. వారుపమలో నన్నియలంకారములను జాలవఱ కిమిడ్చియున్నను స్వభావోక్తి నిముడునట్లొనర్ప లేదు. ఉపమలో స్వభావోక్తి యంతర్భవింపదు. స్వభావోక్తియం దుపమ యంతర్భవించును. కాన వారిమతమున ను స్వభావోక్తియే యుత్కృష్టతమము. స్వభావవర్ణనము లున్నకవితకే గౌరవమెక్కువ. అతిశయ మంతటి యుత్తమముకాదు. నడుమఁ గొంతకాలమున నతిశయోక్తికి గౌరవము కలిగినను, ఇక్కాలమున నతిశయమును లెక్కచేయరు. ఉన్నదున్నట్లుగఁ జెప్పి యందుసారళ్యమును, సౌందర్యమును మేళవించుటయే యిప్పటివారి కవితావధి. ప్రాచీనకాలమునఁ గూడ నట్లే యుండెడిది.

స్వభావోక్తి యన్నియలంకారములందును గలుగుటను గొంచెముగ నిరూపింతును. "చంద్రునివలె ముఖముకలదు. (ఉపమ.) 2 ముఖము చంద్రుఁడే (రూపకము) 3 ముఖమునకుఁ జంద్రుఁడే సాటి. చంద్రునకు ముఖమేసాటి (ఉపమేయోపమ) 4 ముఖము చంద్రుఁడనియే యూహింతును. (ఉత్ప్రేక్ష) 5 ఈనెల నెలకాఁడు వనితాముఖమే నెల (అపహ్నుతి). 6 చూడు; నల్లకలువలనుండి వాడికోలలు వెడలుచున్నవి (అతిశయోక్తి)" ఇవి యుపమేయోపమానములకు స్వాభావికమగుధర్మము లేకయుండనేరవు. కాన వీనియందు స్వభావము కలదు.

(సాయంకాలవర్ణనమున) పద్మములును, స్వైరిణీముఖములును ముకుళించుచున్నవి (తుల్యయోగిత) శత్రువులతోఁగూడ నారాజుగారికీర్తి దిగంతములకేఁగెను (సహోక్తి). ఖలులు లేకుండుట నీరాజుగారిసభ ప్రకాశించుచున్నది (వినోక్తి). రాహువధూకుచములను వ్యర్థమొనర్చిన విభునకు నమస్సు (పర్యాయోక్తి). స్వభావోక్తిలేకాని వేఱుకాదు. "మస్తకదీపము

జ్వలించుచున్నను హృదయమున స్నేహక్షయము కాలేదనువిశేషోక్తియు, కఠినములు, వాడికలవి కాని యస్త్రములమరుఁడు లోకముల జయించుచున్నాఁడనువిభావనయు, వచనచమత్కారముకలస్వభావము లేగదా! "రక్తుఁ డగుచంద్రముఁ డైంద్రీముఖమును, జుంబించుచున్నాఁ"డను సమాసోక్తి యర్థాంతర విశిష్టస్వభావోక్తియే. పక్షులలో నింద్రునికంటె వేఁడకని నేమియుఁ గోరని చాతకమే ధన్యమ"ను నప్రస్తుతప్రశంస స్వాభావికము, దానివలనను బ్రస్తుత మగుస్వాభావికమే చెప్పఁబడును.

"త్రైలోక్యమునుండియు నున్నతింగనుటకుఁ బండితులు వంగినడచుచున్నా"రనువిచిత్రమును, "ఈమె గతజలసేతుబంధన మొనర్చె"నను లలితమును "మహాత్ములకు నసాధ్యమేమి?" అను నర్థాంతరన్యాసమును, బ్రస్తుత వర్ణన నిబద్ధము లగుట స్వాభావికము లనిచెప్పనొప్పును. కాన నంతటికిని మూలము స్వభావోక్తి యనియే మామతము.

ప్రాచీనాలంకారికులు స్వభావోక్తికే యుచ్చైఃస్థానము నిచ్చికవులకుఁ బ్రోత్సాహము చేయుటచే వారు స్వభావనిబద్ధము లగునర్థాలంకారములను వాడియున్నారు. కావుననే వారికీర్తి జగమెల్లెడ వ్యాపించినది. పాశ్చాత్యవిద్వత్ప్రకాండులు వారిగ్రంథములకే గౌరవ మొసఁగిరి. అతిశయోక్తి యనవారికేమాత్రమును రుచింపదు. వారికేకాదు. సామాన్యముగ నందఱికి ననిచెప్పవచ్చును. కావున, నడిమికాలపుగ్రంథముల కంతటిగౌరవము కలుగలేదు. రసపరతంత్రుఁ డగుకవి యతిశయోక్తి నంగీకరింపఁజాలఁడు.

అర్థాలంకారములు కల్గి-అందు స్వభావోక్తి యెక్కుడుగ నుండి, లలితపదబంధురమై, యర్థకాఠిన్యము లేక యుండుకవితనే మనపూర్వు లాదరించియుండిరి. కాని, పరిణామ మనునది ప్రకృతిసిద్ధ మగుటచే నది మనవాఙ్మయమునందును బ్రవేశించి యతిశయమూలకాలంకారముల ప్రతిభ యొక వెలుఁగు వెలిఁగించినది. స్వభావోక్తి మూలఁబడినది. సౌశబ్ద్యము తిరస్కరింపఁబడినది. శబ్దాలంకారపద్ధతియే స్వీకృతమయ్యెను. ఓజోగుణమువన్నెకెక్కెను. హనుమన్నాటకానర్ఘరాఘవాదిదృశ్యకావ్యములలోఁ గూడ నెంతటి రసభంజకముగ నతిశయములును, శబ్దాలంకారములును నిరూపింపఁబడినవో చూడుఁడు. అట్టియెడ శ్రవ్యకావ్యముల సంగతి వేఱ చెప్పవలయునా?

కాన స్వభావోక్తినే యవలంబించి మనప్రాచీనులమార్గమును ద్రొక్కుటయే యుత్తమ మని నాకుఁదోఁచుచున్నది.

మిత్రప్రబోధము.

—కవితావినోద- అల్లంసెట్టి అప్పయ్యగారు, పాందూరు—

ఉ. శిష్టవరేణ్యబోధితవిశిష్టసనాతనమార్గగామివై
కష్టసుఖంబు లాత్మకృతకార్యములంచుఁ దలంచి యన్నిటం
దుష్టివహించి నిర్దళితదోషుఁడవైన నొకప్పు డింతయున్
భ్రష్టముకాదు నీవిమలభావవికాసధురంబు మిత్రమా!

సా. అస్తోకంబగు తత్త్వబోధపరకావ్యాసంగ మాసద్గురూ
పాస్తిం గాని లభింప నేర దది సంప్రాప్తంబు నీకైన వి
ధ్వస్తాఘుండవు నై జితేంద్రియుఁడవై వర్తించి యాశాలతా
విస్తారంబును ద్రుంచి సత్పథము నన్వేషింపవే మిత్రమా!

శా. నీయజ్ఞానము మాని యస్థిరసుఖానీకం బపేక్షింప కా
త్మీయంబైన యఘౌఘము ద్రోలఁగ యత్నింపందగున్ దాన సు
శ్రేదాయకమా! మదుక్తులను నీచిత్తంబులో నిల్పుమీ
మాయామేఘసమీరణుం గొలిచి సేమంబుండుమీ మిత్రమా!

ఉ. ఈసచరాచరంబులు మహిం జనియించినచోట నెన్నఁడేన్
వాసిదొలంగి కూలు టది వాస్తవ మానని నీ వెఱుంగవే?
గాసిలనేల నైజమది గావున నిశ్చలతత్త్వచింతనా
భ్యాసుఁడవైన నీకు బహుభంగుల మేలు లభించు మిత్రమా!

శా. శ్రుత్యంత శ్రవణానుమోదమతి సంశుద్ధాంతరంగుండవై
యత్యంతం బగుసాధనంబున నగణ్యప్రాభవం బందియున్
నిత్యానిత్య పదార్థచింతన మహానిర్నిద్ర భావంబునై
సత్యైశ్వర్యఫలంబు నంది సుఖివై హర్షింపుమా మిత్రమా!

శా. అద్యంబున్ నిరవద్యమున్ బుధజనాత్యంతానుమోదంబు, స
ద్విద్యావేద్యముఁ జిద్విలాస మగు సద్విఖ్యాతతేజోమయుం
బుద్యద్భీతి నుపాస్తిసేయు మదె నీకుత్సాహసంపాదనం
బుద్యోగింపుము తొల్లి దుర్విషయవాదోల్లంఘనన్ మిత్రమా!

సంస్కృతదూతకావ్యోత్పత్తివికాసములు.

యీాయాస్కి వేంకటవీరరాఘవాచార్యులుగారు,

(గతసంచికానశేషము.)

9\. శ్లో. కృత్వా కార్యం మమపున రిదం కీర్తిమేనాం చ లబ్ధ్వా
ప్రత్యావృత్తః పునరపి (సఖే కా) స్త్వయా సజ్గతః సన్
చేతో రమ్యే విహర సలిలే స్వేచ్ఛయా నిమ్నగానా
మవ్యాపన్నో విహగయువయో రస్తు సంయోగలక్ష్మీః.

ఇతి శ్రీ భట్టవామనస్య కృతిః హంససన్దేశః సమాప్తః.

LVII హంససన్దేశము—61:—ఇందు వేదాంతాష్టకము లను 110 శ్లోకములు గలవు. గ్రంథకర్తృనామ మనుపలబ్ధము. ఈకావ్యము దార్శనికవస్త్వాత్మక మైనప్పటికి సరళకవితాసురభిళ మని తోఁచెడి. సంస్కృతసాహిత్యపరిషత్పత్త్రికలో నుల్లేఖింపఁబడిన యీకావ్యాద్యశ్లోకము నుదాహరించెద.

శ్లో. కశ్చి న్మాయామృగవశగతః కర్తణా ముహ్యమానో
భర్త్రా శమ్యో శ్చరణగతయా ముహ్యమానో నిమగ్నః
రామో యద్వజ్జనకసుతయా దణ్డకారణ్యభూమౌ
క్షేత్రే ప్రాప్తే క్వచన పురుషః కల్పయామాసవాసమ్.

LVIII హంససన్దేశము-62:—రఘునాథదాసకృతము.

LIX హంసదూత-63:—కవీన్ద్రాచార్యసరస్వతి నిర్మితము. ఇందు 40 శ్లోకములు గలవు.

LX హృదయదూత. 64:—భట్టహరిహరనిర్మితము. వసన్తతిలకావృత్తాత్మకము.

61\. "Journal of the Royal Asiatic Society" 1884; P. 450.

62 "వంగసాహిత్యపరిచయము" 850 పు. [D. C Sen]

63\. 'A Classified List of Sanskrit Manuscripts in the Palace Library at Tanjore'. Barnell. P. 1637.

64 A "Handscriften verzeichnisse der Koniglichen Bibliothek" Weber, I, no 571 (b) P. 227, No. 3087 of 'Ratnasamuchchaya' a comprehensive & classified catalogue of Skt. books—Mehr Chand Lachhman Das, Lahore 1928 also supplement to the same, P 48; No, 32. This Kavya has been published in Bombay,

—: కాళిదాసమేఘదూతకుఁ బరిపూరణగ్రంథములు. :—

కాళిదాసీయ మేఘదూతకు నధునాతనసృష్టితము లగుపరిపూరణ గ్రంథములు (Sequels) మూఁడుగలవు. i మల్లికల్ రామశాస్త్రిరచిత "మేఘప్రతిసందేశము." (ii) త్రైలోక్యమోహనగుహనియోగికవికృత "మేఘదౌత్యము" (iii) స్వర్గతకోరాడరామచంద్రవిద్వత్కవికృత "ఘనవృత్తము."

LXI "మేఘప్రతిసందేశ (65) మతిమనోరంజకముగా నున్నది. ఇందు యక్షస్త్రీ నిజభర్తయొక్క వృత్తాంతమును వినినవెంటనే ప్రత్యుత్తరరూపముగ నామేఘునితోడనే తనస్థితియుఁ దనకుటుంబపరిస్థితియు వర్ణించి చెప్పెను.

LXII "మేఘదౌత్యము (66)న యక్షస్త్రీ తనభర్త ప్రవాసశిక్షను దొలఁగింపుమని కుబేరుని బ్రార్థించుట, కుబేరుఁ డాపెను సఫలీకృతమనోరథం జేయుట, యక్షయక్షస్త్రీ సమాగమము నభివర్ణింపఁబడెను.

LXII *ఘనవృత్తము—67 "తత్సందేశం జలధరవరో దివ్యవాచాచచక్షే" "శ్రుత్వా వార్తాం జలదకథితాం తాం ధనేశోఽపి సద్యః" అను శ్లోకద్వయముతో మేఘసందేశమున సంక్షేపింపఁబడిన మేఘుని యలకానగరాగమనము [సందేశనివేదనము, యక్షాంగనాస్థితి, తచ్ఛుభవార్తాహరణము, శాపాంతమున యక్షయక్షాంగనాసంగమము మొదలగునంశములు] ఘనవృత్తమున విపులీకరింపఁ బడినవి. సందేశమును మార్గమునుం దెల్పును గావునఁ గాళిదాసుని కావ్యము మేఘసందేశమనఁ బడియెను. యక్షసందేశప్రేషణానంతరము మేఘుని వృత్తాంతముం దెల్పుఁగావునఁ బ్రకృతకావ్యము ఘనవృత్తమనఁబరఁగును. మహాకవి కాళిదాసుఁడు సీతను గుఱించిన హనుమత్సందేశమును మనస్సున నుంచికొని మేఘసందేశమును రచించినట్టులే రామచంద్రకవియు నద్దాని ననుసరించి "గంభీరేణ స్తనితవచసా భవ్యపాత్రం వధూటీభావత్కాత్రి స్ఫుట మకథయ ద్రామమే వాంజనేయః" అని రచించె.

---

65. జయాలయముద్రాలయము, మైసూరు. 1923.

66. Sanyal & Co., 25, Rai Bagan St., Calcutta, 1919

67. కవిరొక్కప్రోద్బలకు శ్రీకోరాడ రామకృష్ణయ్యగారిచేఁ బరిశోధితము, టీక, ఆంధ్రపద్య టీకాతాత్పర్యములతోఁ బ్రకటితము. ద్వితీయముద్రణము. రామమోహనముద్రాక్షరశాలయందు, ఏలూరు. 1917.

పూర్వమేఘమునఁ గాళిదాసుఁడు “మార్గం తావ చ్ఛృణు కథయతః” అని యలకానగరికిఁ బోవుమార్గముం జెప్పుమిషచేఁ దనయప్రతిమవర్ణనాకౌశలముం జూపెను. ఉత్తరమేఘమున నలకానగరరామణీయకమును, యక్షస్త్రీవిరహావస్థయు, సందేశముం జెప్పి రెండుశ్లోకములతో హఠాత్తుగా ముగించెను. మేఘసన్దేశరసాస్వాదన పరాయణులు కథ నామూలచూడము విననుత్కంఠితు లగుటంజేసి యంతదనుక రమ్యమై వారినానందార్ణవమున డోలాయమానము గావించుచుండిన కావ్యమును రెండుశ్లోకములతో విధిలేక మూయవలసి వచ్చెఁగదా యని పరితప్తహృదయు లగుదురు. ఘనవృత్త మట్టియసంపూర్తి కథను బూర్తిచేసి యక్షయక్షాంగనా సమాగమప్రకారముం దెల్పి వారి కుత్కంఠోపశమనముం జేయును.

ఈకావ్యము ద్విసర్గాత్మకము. ప్రబంధాది ప్రక్రియారూపమున మొదటమూఁడు శ్లోకములు (అమందాక్రాంతములు) గలవు. పిమ్మట మొదటి సర్గమున 92 మందాక్రాంతావృత్తములు గలవు. రెండవసర్గమున 83 శ్లో॥ గలవు. ఇందు 72 శ్లో॥ మందాక్రాంతములు, మిగిలినవి వివిధవృత్తములు. ప్రబంధప్రక్రియలోఁ గవి యిట్టులు వ్రాసియున్నాఁడు:—

శ్లో. శ్రీకాళిదాసకవిరాజవిక్లుప్తమేఘ
సందేశకావ్యపరిపూరణలాలసామే
సర్వేప్సితప్రణయనక్షమకల్పవల్యా
స్సూనైస్స్వయత్నరచితై రుపశోభనం సః ॥

శ్లో. జానన్నపీదమనిశం మనసోఽవశత్వా
త్తత్పూరణే పరినివర్తయితుం నదక్షః
కావ్యం కరోమి ఘనవృత్తపదం మహాంతో
మృష్యన్తు సాదరధియా దయయా విలోక్య॥

ఈకావ్యమునందలి ఒండు రెండు శ్లోకముల నుదాహరించెద.

1 శ్లో. ఇత్యుక్తోసౌ సపది జలద స్తేన దీనాత్మనాలం
శ్రుత్వా కామం సరసహృదయ ప్రాగ్రణీత్వాత్ప్రహృష్టః
లోకేదీనావన మనుపమం పుణ్యమాదత్త ఏవం
సంతః ప్రోచు స్తదిహహి మయా తోషణీయ స్సఖామే. 1 స. 1 శ్లో.

2 శ్లో. వల్లీ ర్వన్యా రుచిరకుసుమ స్తోమగుచ్ఛాభిరామా
యాతాయాతప్రసవవిలసత్పుష్పలిట్పఙ్క్తిరమ్యాః
హీరాంకూరస్ఫురణముకుళా శ్శశ్వదాలోక్యరాగీ
తీక్ష్ణశ్వాసై ర్జ్వలితకిసలయం దూషితం దంతచేలమ్. I. 39

3 శ్లో. కాలేకస్మిం శ్చ న రతివిధా ఖేదత స్సంప్రసక్తం
లాక్షారాగం హృదయకలితం మత్పదారోపితం తమ్
సందర్శ్యైవం పదవిసరణం కిన్ను తే యుక్తమాళీ
త్యుక్త్వా వ్రీడా చకితమనసం మాం వినాయాతిమోదమ్. II స.31 శ్లో*

—: దూతకావ్యోత్పత్తి :—

[ఈవ్యాసరచనమున శ్రీమత్పండిత చిన్తాహరణచక్రవర్తి కావ్యతీర్థుల యాంగ్లవ్యాసమే కాక, 'సంస్కృతసాహిత్యపరిషత్పత్రిక' లోఁ బ్రకటింపఁబడిన దూతకావ్యవిషయక మగు నాయనవ్యాసము (VIII సం. 4 సం. అగష్టు 1927) కూడ నుపకరించినది.]

సముపలభ్యదూతకావ్యములలోని కెల్లఁ గాళిదాసకృత "మేఘదూత" యే ప్రాచీనతమము. రచనాపాటవముచేతను, భావభాషాసమావేశకౌశలముచేత నీకావ్యరాజము, సంస్కృతసాహితీసామ్రాజ్యమున కధీశ్వరత్వము వహించుచున్న దని చెప్పనగును. ప్రియుఁడు తనప్రాణప్రియకుఁ గాని, ప్రియురాలు తనహృదయేశ్వరునకుఁ గాని యచేతనపదార్థముచేఁ బ్రేమసందేశము పంపుట దూతకావ్యములయందలి 'కథాబీజము'. ఈదృశప్రణయసందేశప్రేషణమే దూతకావ్యముల ముఖ్యలక్షణము. విచిత్ర మగు నిట్టి యనుత్తమకవితాభావవిశేషము, నీదృశమనోహరకావ్యనిర్మాణకల్పన మహాకవి కాళిదాసోపజ్ఞాసముద్భూతములో, లేక పురాణోపవర్ణితాఖ్యానములనుండి కాని, గ్రన్థాన్తరములనుండి కాని సమధిగతములో నిశ్శంకనీయముగఁ బ్రతిపాదింపఁజాలము. కాళిదాసునికంటెఁ బ్రాక్తనకాలమునఁ గూడ నచేతనములకు దూతత్వము కల్పింపఁబడియే యున్నది. పణులసవిధమునకుఁ గుక్కురరూపముతో నున్న "సరమ" ను దూతగాఁ బంపుట ఋగ్వేదోపనిబద్ధమైయున్నది. (X మం. 108 సూ.)

భారతవర్షీయేతిహాసము లగు శ్రీమద్రామాయణ మహాభారతములలో హేతువాదవివేకశూన్యము లగుప్రాణులు ప్రేమసందేశములఁ దీసికొని వెడలి, దూతకార్యమును నిర్వహించినట్టులు వర్ణింపఁబడియున్నది. సీతానేత సీతాన్ని

కముసకు [V. కాం. 44 శ్లో] నామె యాయనయొద్దకు [V. కాం. 40 శ్లో] ను హనుమంతుని సందేశహారునిగాఁ బంపుట యాదికవికోకిలముచే వర్ణింపఁ బడియున్నది. నలునిసన్నిధినుండి వచ్చిన రాజహంసమును దమయన్తి తిరుగ నలసవిధమునకుఁ బంపుట మహాభారతములో [III వ. 5331—2] నుప వర్ణింపఁబడియున్నది.

పూర్వోల్లిఖితగ్రంథములలో దేనియందును వివేకశూన్యము లగు సామాన్యజంతువులు దౌత్యమునకు నియుక్తములు గాలేదు. వార్తాహారణము నకు నియుక్తము లగునీజీవము లన్నిటికి మనుష్యవాక్కు, నించుక హేతువాద వివేకము మొదలగు నప్రాకృతశక్తు లున్నట్లుఁలు వర్ణింపఁబడుచుండెను. ఇట్లు లచేతనములు వార్తావాహకములుగా నియోగింపఁబడినట్లుఁలు వర్ణించుట యం దుత్తమకవితావైభవము మృగ్యము. అయినప్పటికి నీపురాణోదితవిషయము లు కాళిదాసు నీదృశకావ్యనిర్మాణమున కున్ముఖునిగాఁ జేసె ననుట యసమంజ సము కానోపదు. ఈవిషయము నాతఁడే "ఇత్యాఖ్యాతే" అను నుత్తరమేఘ శ్లోకమున సూచించియున్నాఁడు. అందుచే "మేఘదూత"రచనావసరమున జా నకియొద్దకు జానకీజాని హనుమంతుని దూతగాఁ బంపుట కాళిదాసుని దృక్ప థమున నుండె నని యెంచనగు. వ్యాఖ్యాతృసార్వభౌముఁడు, మ. మ. కోలా చల మల్లినాథసూరియు నీసందర్భమున "సీతాంప్రతి హనూమత్సందేశం మనసి నిధాయ కవిః కృతవాన్" అని పరంపరాగత మగు నొక జనశ్రుతిని వ్రాసి యున్నాఁడు. తత్ప్రాక్తనవ్యాఖ్యాత యగుదక్షిణావర్తనాథుఁడు గూడ "మేఘ దూత" వ్యాఖ్యారంభమున నికావ్యనిదానము నిట్టులే సూచించియున్నాఁడు.

కాళిదాసునకుఁ బూర్వము భారతవర్షమున, నితరదేశములలోఁ గూడ దూతకావ్యముల కనురూపము లగుగ్రంథములు గలవు. "కామవిలాప" సం జ్ఞక బౌద్ధజాతకము [297 సంఖ్య] లో నార్తుఁ డగు నొకానొక కాముకుఁడు, చేతన మైనప్పటికి జ్ఞానలవశూన్య మగువాయసమును దనప్రాణప్రియ సవిధము నకు దూతగాఁ బంపుట వర్ణింపంబడియున్నది.

* "కామవిలాపజాతకమ్" [297 సం] "తంపణపురి సంటిబసూలే ఉత్తా సేసుం సోతత్థణిసిన్నో గచ్ఛన్తం కాకం దిఖా తావ ఖరం పితం వేదణం అగణే త్వా పియభరియాయ సాసణం పేసేతుం కాకం ఆమన్తేన్తో ఇమా గాథాఅహ."

“ఉచ్చేసకరుణ ఓమూాణపత్తియూఃణ విహఙ్గమ బజ్జసిభో త్వం వాహుఃరుం చిరం భోసాఃకిరస్సతి ఇదం భోసా వజాఃణాతి అసిం సత్తి ఇచబేడిడలం సాచక్షో కాహాతికోధం తమ్మే తపతి నో ఇధ ఏస ఉప్పలసణ్ణహాో ణిక్షం ఉస్సీసకే కలెం కాసియఃచముదుం వక్షం తప్పదు ఘణకామియూా” *

నాగార్జునాచార్యుని “ప్రజ్ఞామూల శాస్త్రటీక”కు- చీనా (Chinese language) భాషానువాదకాఁడగు ‘Hsu kan’ అను నాతఁడు, క్రీ. శ. ద్వితీయశతాబ్దిలోనే [196—221 క్రీ. శ] మేఘదౌత్యముం గల్పించి యున్నాఁడు. ఒకానొక నారీమణి తనప్రాణేశ్వరు నొద్దకు మేఘుని దూతగాఁ బంపినట్లు లాతఁడు వర్ణించియున్నాఁడు. ఆకవి వాక్యముల కాంగ్లానువాదమునుల్లేఖించెద.

“O Floating clouds that swim in heaven above
Bear on your wings these words to him I love”
[Giles: ‘History of Chinese Literature.’ Pp. 119—20]

ఈగ్రంథజాల మంతయుఁ గాళిదాసునకు సుపరిచిత మని యనుటకుం బ్రబలప్రమాణములు లేవు. ఆతనికి ‘చీనా’ కవి కావ్య మపరిచిత మని యనుకొనినను, సార్వజనీనము లగు పురాణజాతకములు తెలిసి యుండు నని మన మూహింపనగును. తక్కినవిషయముల కేమియున్నను, నచేతనదౌత్యము నకైనను గాళిదాసున కీగ్రంథములు మార్గదర్శకము లని తోఁచెడిని.

దూతకావ్యప్రణయనప్రవృత్తి కాళిదాసోపజ్ఞాసముద్భూత మని యనుట కూడ నయుక్తము కా దని తోఁచెడి. ఏలన, హనుమంతునికి మానవ సామాన్య మగుజ్ఞాన మున్నట్టులు, మహాభారతాంతర్గతనలోపాఖ్యానములోని హంసకు మానుషభాష, హేతువాదవివేచనము మొదలగు నప్రాకృతశక్తు లున్నట్టులు వర్ణింపఁబడుటయందుఁ గవితారససౌరభము శశవిషాణకల్పంబు. దీనికి భిన్నాభిప్రాయము లున్న వనినను, నీఘట్టములు కవికులగురువున కుపజీవ్యము లగునంతటి యుత్తమకవితాసురభిళములు గానోపవు. శ్రీమద్భాగవతము [X స్కం. 47 అ.] లో నభివర్ణింపఁబడిన ‘యుద్ధవదౌత్యము’ 52 వ అధ్యాయములోని ‘వృద్ధద్విజదౌత్యము’ను శృంగారరసవిషయకము లైనను, గాళిదాసున కవి యుపజీవ్యములా, కాళిదాసానుకరణజన్యములా యనువిషయము నేఁటివఱకు విబుధధిషణానికషోపలమునఁ బరిష్కృతి నందలేదు. ఎట్టులైనను గాళిదాసుని కావ్యమునందలి యితివృత్తము, భారతరామాయణముల

యందలి యీదృశవస్తువులకంటె రమణీయతలో నగ్రగణ్య మనుటలో నావంతయు సందియము లేదు.

కాళిదాసమేఘసందేశసౌధమునకు జాతకకథేతివృత్తము పునాదివంటి దని కొందఱియభిమతము. జైనికకవికృతిగూడ నీకావ్యసౌధమున కాలంబ మని చెప్పవచ్చును. ఈగ్రంథములోని యితివృత్త మించుక భిన్నముగా నైనను భారతవర్షములో వ్యాపించియుండనోపు. తత్ప్రతి కాళిదాసునకు "మేఘసందేశ" రచనాకాలమున బీజారోపణమునకైన నించుక యుపజీవ్యమై యుండ నోపు. ఈవిషయముల నిరంకుశముగా నిరసింపఁజాలము.

కాళిదాసుని కవితాకల్పవల్లి కీయీకావ్యకల్పమహీరుహము లుపఘ్న సదృశము లనుట యాకవిసార్వభౌమున కావంతయు న్యూనత నాపాదింపదు. ఖండాంతరకవులగ్రంథములలోఁ గూడ దీనికి సామ్యము గానవచ్చుచున్నది. ఆంగ్లనాటకనిర్మాతృచక్రవర్తి యగు "షేక్స్పియర్" (Shakespeare) మహాకవికిని, కవితాసాహితీసామ్రాజ్యలక్ష్మికి నధీశ్వరుఁ డగు "మిల్టన్" (Milton) మహాకవికిని బూర్వగ్రంథము లుపజీవ్యము లైనవి. "షేక్స్పియర్" నాటకములలోపలి యొండు రెండు నాటకములకు మాత్ర ముపజీవ్యగ్రంథముల (Sources) విద్వల్లోకము నిర్ణయింపఁజాలదయ్యె. తక్కిననాటకము లన్నింటికి నితివృత్త మాతఁడు పూర్వగ్రంథములనుండి స్వీకరించినదే. అంతమాత్రముచే నాతని కవితాప్రతిభలకుఁ గీర్తిమూర్తికిఁ గళంక మావహింపదు. అమెరికా ఖండమునందలి కవిశిరోమణి యగు "ఎమర్సన్" (Emerson) అను నాతఁడు "షేక్స్పియర్" కవిం గూర్చి వ్రాసిన వ్యాసమున నిట్టులు వ్రాసియున్నాఁడు.

"Greatmen are more distinguished by range and extent, than by originality.

The greatest genius is the most indebted man."

ఆంగ్లసారస్వతమునందలి యనేక మహాగ్రంథములకు విమర్శవ్యాఖ్యాదుల రచించినట్టి "వెరిటీ" పండితుఁడు (A W Verity) "షేక్స్పియర్" యొక్క కవితోపజీవనముంగూర్చి యిట్టులు వ్రాసియున్నాఁడు.

"It is one of the commonplaces of criticism that Shakespeare's works are not remarkable for originality of plot and incident. There are indeed, only two or three of which some original has not been discovered. Delineation of character, with the

treatment of incident as a medium of characterisation, is primarily what constitutes his supremacy." [Prof. Verity's ed. of "Hamlet", Intro. P. XII. 1926.]

"వెరిటీ" పండితుఁడే 'కావ్యనాటక' మనఁ దగు 'మిల్టన్' మహాకవి గ్రంథము 'కోమస్' (Comus) యొక్క పీఠికలో, నీగ్రంథరచనావసరమున 'మిల్టన్' కవి కాధారభూత గ్రంథప్రసంగము నుపేక్షించుట కాని, యాయా గ్రంథము లీతనికుపజీవ్యములు కావని నిరసించుట కాని యామహాకవికి మహాత్మ్యాపాదకములు గావని యిట్లు వ్రాసియున్నాఁడు.

"It is not doing Milton any real service to ignore or deny his indebtedness to these various sources. Absolute, unqualified originality is practically impossible. Literature is a series of echoes, and one of the tests of genius is to take inferior work and tune it to finer issues. Has the artist breathed fresh suggestion into things old? has he added things new? If we can answer 'yes' to each of these questions, his record is clear" [Prof. A W Verity's ed. of "Comus" Intro. P. XXXIII; 1914]

అభిజ్ఞానశాకుంతలము, రఘువంశము, కుమారసంభవము మొదలగునవి రచించుటకుఁ గాళిదాసునకుఁ బురాణము లుపజీవ్యములు గా లేదా! [ఈవిషయముంగూర్చిన విపులసమాలోచనమును మున్ముందుఁ బ్రకటింపఁబడిన, మత్కృత మగు 'కవితాహరణవిచారము'—'The Ethics of Plagiarism' అను వ్యాసమునఁ గననగు.

విషయప్రదర్శనాపాటవము [Power of representation] మానవశీలపరిశీలనావసరమున నిశితదృష్టి [Penetrative insight into human nature] మానవస్వభావవర్ణనాసందర్భమున నౌచిత్యము [Right and effective delineation of the characters of a poetic composition.] మొదలగు విషయములే, కవిప్రజ్ఞారత్నపటలికి నికషోపలములు. ఈలక్షణము లచేఁ బరీక్షించిన, మేఘదూతయం దేవేని పూర్వకవితానుకరణము లున్నను గేవలముఁ దత్కావ్యకల్పనముచేతనే కాళిదాసుఁడు కవితాసార్వభౌమపీఠము నలంకరింప నర్హుఁ డని ఘంటాఘోషమునఁ జెప్పనగును. దూతకావ్యముల కుపజీవ్యముః లనఁబడు పురాణములలో నీదృశఘట్టముల మందునకైనం గానరాని యుత్తమకవితాలక్షణములు 'మేఘదూత' యందుఁ గానవచ్చుట లేదా? కాళిదాసునివలెనే విక్రమాదిత్యవిద్వత్కవిగోష్ఠి నలంకరించిన నవరత్నములలో

యౌవనోత్థభావహావాద్య లయ్యలం, కృతుల నూపురాది వితతభూష
లౌఁ దటస్థములు పికాదులు దండచ, క్రములగతి నిమిత్తకారణములు.

వ. అం దాలంబన కుదాహరణము—

చ. మెఱుఁగులపుంజ మీతరుణిమేను సుధాకరుకాంతిచేగ యీ
తెలివశరీర మీయబలదేహము క్రొవ్విరితావిక్రోవి నా
నొలపగు రుక్మిణీరమణి యుజ్జ్వలవాసవరత్నరాజమై
మెఱసినగోపకృష్ణుఁడు సుమీ పొసఁగున్ హృదయేశ్వరుండుగాన్.

వ. మఱి యుద్దీపనభావకంబులందు నాలంబనగుణంబున కుదాహరణము—

చ. ఉదరకృశత్వముం బిఱుఁదునున్నతి*యుం జనుదోయి పెర్మియుం
బొదలిన నీలవేణియును బున్నమచందురుని నాదరించు న
వ్వదనముఁ గన్నుదోయిగరువంబును రుక్మిణి కింతయొప్పనే
మదనునితల్లి దా ననుట మానిని యౌవనమందె† తెల్పెడిన్.

వ. ఉద్దీపనంబునందు శృంగారచేష్ట లన్నవి భావ, హావ, హేలా, మాధుర్య, ధైర్య, లీలా, విలాస, విచ్ఛిత్తి, విభ్రమ, కిలికించిత, భావసూచక, కుట్టమిత, బిబ్బోక, లపిత, కుతూహల, చకిత, విహృత, హాసంబు లనం బదునెనిమిది యయ్యెం దత్స్వరూపోదాహరణంబు లెట్టి వనిన.

క. మానితమైనరసాభి, జ్ఞానమునకు యోగ్యమగుట‡ ననుభావంబై
దాన నొకించుక గానఁగ, నైనవికాసంబు పేరు హావం బయ్యెన్.

భావహావములకు రెంటికి నుదాహరణము—

ఉ. అలతి చేసి వల్లకి నఖాగ్రమునన్ శ్రుతిఁగూడ మీటుచున్
బాలకి నిర్విశంకగతిఁ బాడెను§ బాల్యమునందు నీకథల్
మే లనవచ్చు నవ్వనిత మిండతయయ్యును బాడుచుండె సి
గ్గేల తనూలతం బులక లించుక యేల వహించెఁ గేశవా.

క. భావంబున సువ్యక్తం, బైవిక్రియ దోఁప హేలయగు నాభరణా
భావమునందును నంచిత+, భావము మాధుర్య మనఁగఁ బ్రస్తుతికెక్కున్

హేల కుదాహరణము—

చ. ఇతరు లెఱుఁగకుండఁ గమలేక్షణ నీహృదయంబులోన దాఁ
చితి మురవైరి నించుకయుఁ జెప్పవు చెప్పకయున్నమాను నీ

* బిఱుఁదియున్నతి. † యౌవనమందుఁ ‡ యోగ్యమగుట. § బాడఁడు. + నచంచిత.

యతులతనూలతం బులక లంతట నిండఁగఁ బర్వ నీమనో
గతమున నున్నగోప్యము ప్రకాశముగా నిదె చాటిచెప్పెడిన్.

మాధుర్యంబున కుదాహరణము—

క. గెలిచిరి ముజ్జగములు నీ, లలనలు కృష్ణస్వభావలావణ్యత నో
చెలిమఱియును గైసేయుట, పొలుపుగఁ దద్భూషణములు *భూషించుఁ జుమీ

క శీలమువదలమి† ధైర్యం, బాలోకింపంగఁ బ్రియుని యట్లం బ్రియయుం
బోలఁగ నాగతిచేష్టలు, చాలఁగ నొనరించెనేనిఁ జను లీలయనన్.

క. కులసతులు మాట దప్పటఁ, దలవంపుల నెల్లచో గదాధరుని గుణం
బులు న న్నెలయింపెడినో, చెలియా నేనింక నేమిసేయుదుఁ జెపుమా.

లీల కుదాహరణము—

క. హరి యెం దరిగిన నరుగును, హరియెయ్యెడనున్న నుండు హరిచేయుపనుల్
బరువడిఁ దానుం జేయును, హరికి సతివ తోడునీడ యైనది చెలియా.

క. ప్రియశుభదర్శన మగు ప్ర, క్రియ పేరు విలాసమగు ధరిత్రిని విచ్చి
త్తియనంగాఁ బొల్పగు నా, రయసర్వాభరణములకు రమ్యం బైనన్.

విలాసమున కుదాహరణము—

ఉ. భామ ముకుందుఁ జూచె విలసద్బహులీలలు మేళవింపఁగాఁ
బ్రేమరసోదయస్ఫురణ పెల్లున నొక్కట సాత్త్వికంబు లు
ద్దామత నంకురించె విదితంబుగ నిట్టివిలాససంపదం
గాముని శిల్పచాతురి జగంబున సన్నుతికెక్కె నెంతయున్.

క. పలుదొడవులు నాకేటికిఁ, బలుదొడవులు కృష్ణరచితభావజచిహ్నం
బు లను తెఱంగునఁ గోమలి, పొలుపారెడుఁ గంటికొంచెపుందొడవులతోన్.

క. కడురయమునఁ దొడవులు వి
డ్వడఁ దొడుగుట విభ్రమంబు భయమును బ్రియుమున్
వెడగినుకయు మొదలుగఁ జొ
ప్పడు నే గిలికించితంబు పతిఁ గవయునెడన్.

విభ్రమమున కుదాహాణము—

క. తరుణి తను శౌరి రమ్మని, కరుణించుటఁ బ్రియసఖీముఖంబున విని ని
ర్భరసంభ్రమమునఁ దొడిగెం, గరములనందియలుఁ గాళ్లఁ గరవలయములున్

* సమభూషణములు. † వదలిన.

కిలికించితమున కుదాహరణము—

క. వనజముఖకమ రె బృందా,వనమున నేకతమ నల్లనప్రభుఁడు ప్రియం
బునఁ గొంగుపట్టఁ* గంపిత, తనువునబొమముడియుగద్గదస్వరమునొగిన్.

క. పతి దడవఁగ నుదయంబగు, సుతనూరుహసమితి భావసూచకమయ్యెన్
రతిసమ్మర్దమున నపరి,మితసౌఖ్యము కలిమి కుట్టమిత మనఁ బరఁగెన్.

భావసూచకమున కుదాహరణము—

క. శౌరికథాశ్రవణసుధా,సారంబున నలరియును వ్రజశ్రీ యొప్పెన్
శారీరవంచనంబున, వారింపఁగనేర రవయవంబులఁ బులకల్.

కుట్టమితమున కుదాహరణము—

క. కనమసతో హరి గవయుటఁ, గుసుమశరాంకములు సఖికి గొంకించిన సి
గ్గునఁగఁగ నమ్రానన యై, వసుధాతల మిందువదన వ్రాయుచు నుండెన్.

క. వరునిప్రసంగమున నవా,దర మది బిబ్బోక మనఁగ ధారుణి నెగడున్
భరితసుకుమారగాత్రాం,తరవిన్యాసంబు పేరు చా లలిత మగున్.

బిబ్బోకమున కుదాహరణము—

ఉ. ఆతతసంపదాఢ్యుఁ డగునంతియ కాదు వదాన్యుఁ డౌ జగ
జ్జాతసముల్లసద్భరణశాలిభుజాపరిఘుండు నౌ కళా
స్ఫీతుఁడు నౌ మురారి యని చెప్పఁగనేల ప్రియోక్తు లల్పమా
దూతిక చాలుఁ జాలు† మరుతూపులు దాఁకినఁ దాఁకనీ తుదిన్.

లలితమున కుదాహరణము—

మ. మొలనూ లున్నవరత్ననూపురములున్ మ్రోయం బదన్యాసలీ
లలు చేపిఁచినఁ గంకణక్వణనజాలం బొప్ప నుద్యన్మృదూ
క్తు లొనర్పన్ దరహాసచంద్రికలు నిక్షున్ గోపకృష్ణాంతికో
జ్జ్వలదాభీరవధూలలామలవిభాస్వద్భూషి యిం తొప్పునే.

క. ఆపోవక ప్రియుఁ జూచెడి, చాపలము కుతూహలంబు శశిముఖ భీతిం
‡జూపులు పచరింపఁగడుఁ, జూపట్టుట చకిత మనఁగ సొంపు సెలంగెన్.

కుతూహలమున కుదాహరణము—

క. హరి గరుడారూఢుండై, యరుదేరఁగఁ జూచుటకు రయంబున సతు లె
క్కిరి హర్మ్యములు విమాన,స్ఫురితసురాంగనలతోడఁ బురణించుగతిన్.

*గొంగుముట్ట. †చాలుఁదోలు. ‡జూపులు చలింపఁగాఁగడుఁ,

చకితమున కుదాహరణము—

చ. ఎఱుఁగకయుండి యొండెఁ జెలి యేమియుఁ జెప్పక యొండె బిట్టు ద
గ్గఱినఁ దలంకి చూచు సతికన్నుల విప్పును భ్రూవిలాసముల్
దరము మనోజవిభ్రమవిధంబును నిం పొనరించు శౌరి దా
మఱియును నవ్విలాస మొకమాటు గనుంగొనఁ గోరు వేడుకన్.

క. మును ప్రాణేశ్వరుఁ గూడుట, యొనరఁగ సిగ్గుపడి చెప్పకుండుట విహృతం
బనఁ జను నెలప్రాయంబున, ననువగు మధురస్మితంబు హాసం బయ్యెన్.

విహృతమున కుదాహరణము—

క. గిరితటమునఁ గలవఁటపో, హరినఖమౌక్తికము లనిన నది యేల పయో
ధరతటము మూసికొనుచుం, దరుణీ లజ్జింప నింతదానవె చెప్పుమా.

హాసమున కుదాహరణము—

క. అసదృశభావనగుణమున, హసించు నెంతెంత మధుర మగునట్లుగఁ బ్రే
యసియంతంతయుఁ బొదలుం, గుసుమశరునిజయమునమ్మకుండుని ప్రియముల్

క. అగు నీపమనెనిమిదియును, మొగి నుద్దీపనవిభావములఁ బో విదితం
బగు నాలంబనచేష్టలు, జగదేకాలంబన ప్రశస్తశరీరా.

మఱియు నుద్దీపనాలంకృతి :—

సీ. మట్టెలమ్రోఁతలు మణినూపురారావములకిశోరంబు లై ముద్దుఁజూళ
నంగుళీయకరోచు లంగదాదికరుచిశ్రేణి నెదుర్కొని చెలిమిసేయ
రత్నచేలాంచలప్రభలు మౌక్తికహారలతలతోఁ గలసి మేలంబులాడ
బవిరలతళుకులు పద్మరాగోజ్జ్వలతాటంకరుచులకు సాటికెక్కఁ
దొడఁగి భూషణలక్ష్ములతోడుసూపు, కరణిఁ జనుదెంచి రధికశృంగారమమరఁ
బౌరకాంతలు కౌస్తుభాభరణలలిత, మణికిరీటకుండలుఁ గంసమర్దిఁ జూడ.

ఉద్దీపనస్థలంబు లెట్టి వనిన—

చ. పికములుఁ గీరశారికలు భృంగతతుల్ మృదువాయువు ల్వలా
హకనినదంబుఁ జంద్రునుదయంబు వనంబును దీర్ఘికల్ హిమో
దకము సుగంధవస్తువులుఁ దల్పములము *ల్వరగేహముల్ ఋతు
ప్రకరము దూతికోక్తియు విపంచియు నాది యగుం దటస్థముల్.

* ల్వరగేహమంబుర్త్వకరము,

అందు ఋతువులు—

సీ. నిసికంబె మేలు మానిసి గానరాదు మాచునఁ గృష్ణుపాలికిఁ జనఁగఁగలరు
చలి విచ్చునందాఁక సైరించు మని శౌరి నిండుఁగౌఁగిటఁ దడ వుండఁగలరు
పువ్వుల నెపమున మవ్వంపుఁదోఁటలఁ బలుమాఱు హరిఁగూడి మెలఁగఁగలరు
వివ్వలి ఘనమంచు వెన్నునితోఁ దీఁగెచప్పరంబులఁ బ్రొద్దు జరపఁగలరు
చెదలనుఱిమిన గోవిందుఁ బొదలఁగలరు, జలవిహారంబు చక్రితోఁ జలుపఁగలరు
నాఱుఋతువులయందు పాఖ్యాంతరముల, గోపికల భాగ్య మెట్టిదో కోతలంప.

క. ఘనతరముగ నిటు వివరిం,చిన వెల్ల విభావగతులఁ జేసన్నలు నాఁ
గనుసన్నలు మొదలైనవి, యనుభావము కార్యభాగ మని యె ట్లన్నన్.

ఉ. సన్నపు *నవ్వు బాలశశిచంద్రిక నవ్వఁ గటాక్షదీధితుల్
తిన్ననిక్రొమ్మెఱుంగులకు దీకొన నెయ్యపుఁబోటిఁ బిల్చు చే
సన్నలు మావి కెంజిగురుచందము క్రిందుపడంగఁ జేయు నీ
కన్నియ వెన్నునిం గవయుకాంక్షఁ జమీ వలరాజు నోమెుషిన్.

క. ఊహింపఁగ ననుభావో, దాహరణం బిద్ది; యింకఁ దగ సాత్త్వికసం
దోహము లక్షణములును ను,దాహరణముఁ జేసి తెలుపఁ దగు నెట్లనినన్.

వ. అపగతంబగు సుఖదుఃఖభావనం జేసి భావింపంబడు నంతఃకరణత్వంబు సత్త్వంబు, తత్సంభవంబులై సాత్త్వికంబు లనంగా స్తంభప్రళయరోమాంచస్వేదవైవర్ణ్యకంపాశ్రువైస్వర్యంబు లనిమిది యయ్యె, నందు:—

క. తలకొనిన రాగభీత్యా, దులకతమునఁ జేష్టలెల్లఁ దొలఁగి శిలాదా
రులఁ జేసినయట్లుండినఁ, గలితస్తంభాఖ్యసాత్త్వికం బై నెగడున్.

స్తంభమున కుదాహరణము-

క. ఒడ్డారపుఁబట్టి కడు, నొవ్వెక్కరి యగుశౌరిఁ జూచి వెఱవడి యిదె శ్రీ
బిడ్డఁడు తన బాణంబుల, కొడ్డినగుఱిపోలెఁ గదలకున్నది కంటే.

క. రూఢిగ సుఖదుఃఖాదుల, గాఢేంద్రియమూర్ఛనంబు గదిరిన నది దాఁ
ప్రౌఢకవీంద్రులచేతను, గూఢతఁ బ్రళయ మను సత్త్వగుణమై పరఁగున్.

ప్రళయమున కుదాహరణము—

క. శ్రీనిధిఘనలావణ్యాప, యోనిధిలో మునుఁగఁబోలు నుల్ల మబలకున్
వీనులఁ గన్నుల వినదుం, గాన దనం జెలుల కెల్లఁ గడు నెరవయ్యెన్.

---

* నవ్వుచాలం శశి.

క. ఖ్యాతసుఖాదులవలనఁ బ్ర, జాతం బగురోమవితతి సరభసముగఁ బ్ర
ద్యోతించిన నది విద్యా, స్వీతులు రోమాంచ మని గణింతురు* ప్రీతిన్.

క. శ్రమరతిఘర్మాదులచే, విమలశరీరములయందు విస్ఫుట మగున
చ్ఛెమటకు నభిధానము స్వే, దముగాఁ బల్కుదురు సన్మదమున నభిజ్ఞుల్.

రోమాంచస్వేదంబుల కుదాహరణము—

క. మనసున హరి నాలింగన, మొనరింపఁగఁ బోలుఁ బులక లొదవె నతివకుం
జనసీక యతివఁ గైకొని, పెనఁగుటఁ గాఁబోలు ఘర్మబిందువు లెసఁగెన్.

క. మదరోషవిషాదాదుల, నుదయించినపాండురత్వ మొగిఁ బ్రస్ఫుట మై
వదనమునఁ దేటపడునే, నది వైవర్ణ్యంబుపేర నలవడి యుండున్.

క. మోదమున నేని రోషభ, యాదుల నేనియును గంప మధికంబగుఁ దా
నేదేహిదేహమున నది, మేదిని వేపథు వనంగ† మెఱయుచునుండున్.

వైవర్ణ్యవేపథులు రెంటికి నుదాహరణము—

క. శ్యామసమంచితమేఘు, శ్యాముని దలఁపంగ నేమిచందమొకో న
మ్మోము గడు వెల్లనయ్యెను, గాముఁడు జంకింపకున్నఁ గంపము గదిరెన్.

క. సంతోషరోషదుఃఖా, క్రాంతస్వాంతులకుఁ బొడము కన్నులనీళ్లల్
చింతింప నశ్రులని వర్ణింతురు భావవిదు లగుమనీషులు కృతులన్.

క. ఆనందాదులవలనం, గానంగా నైనయట్టి గద్గదభాషి
త్వాహ్వానత వైస్వర్యా, ఖ్యానంబున నుల్లసిల్లు నాగమసరణిన్.

అశ్రువైస్వర్యంబులు రెంటికి నుదాహరణము—

క. ఎందరిగితి కృష్ణుఁడ నా, డెందము గరు‡పొడిచి తన్ను డీకొనునశ్రుల్
డిందించుకొనుచుఁ బలుకఁగఁ, గందర్పుఁడె తెలియు దానిగద్గదభాషల్.

క. ప్రణుతము లగుసాత్త్వికల, క్షణముల నిటుచెప్పి యింక సంచారికల
క్షణములు ముప్పదిమూఁడును, గణుతించి సలక్షణములుగా నొనరింతున్.

వ. అవి యెయ్యవి యనిన నిర్వేద గ్లానిశంకా సూయా మద శ్రమాలస్య దైన్య
చింతా మోహ స్మృతి ధృతి వ్రీడా చపలతా హర్షావేగ జడతా గర్వ విషా
దౌత్సుక్య నిద్రాపస్మార సుప్తి ప్రబోధామర్షావహిత్థోగ్రతా మతి వ్యాధ్యు
న్మాద మరణ త్రాసవితర్కంబులు ముప్పదిమూఁడును సంచారికాభావములు.

---

* స్వీతులురోమాంచమనిరచింతురు. † మేదినివైఁగంపమనఁగ.

‡ డెందము గురుపొడిచి తన్నుదుర్కొనునశ్రుల్-

క. శోకాసూయాత్త్వవి, వేకాదుల నన్యరుచులు విడుచుట నిర్వే
దాకృతి దానఁ గలుగు బా, ష్పాకులతాదైన్యచింత లాదిగఁ దఱితోఁ.

నిర్వేదమున కుదాహరణము—

ఉ. చందనచర్చ లేల విలసద్ఘనసారలవంబు లేలకో
యెందును లేనిచల్లఁదన మీక్షణరోచులఁ గల్గువాని నా
నంద మెలర్ప సర్వభువనంబులునుం గుణసౌరభంబుపెం
పొందఁగఁ జేయువానిఁ గమలోదరుఁ దోకొని రావె నెచ్చెలీ.

క. గ్లాని యనఁగ రతికారణ, మైన సొలపుపేరు వెండి యాత్మారిష్టం
బైనపనిఁ దలఁచి యది యె, గ్లానో యని తలఁకుచుండునది శంక యగుఁ.

గ్లాని కుదాహరణము—

క. లోకత్రయము వహించిన, యాకృష్ణుని మోచిలిం గుచాగ్రంబున నా
శీకముఖ సాహసంబున, నా కీయలయికకుఁ గారణము మఱి గలదే.

క. ఒరు లెఱుఁగకుండ నంతః, కరణంబును శౌరితోడుగడ చేసితి నేఁ
బరిచయము నిబిడపులకో, త్కరము బయలువఱుపునో కదా ననుఁ బ్రజకుఁ.

క. ఇతరోత్కర్ష సహింపమి, సతతంబు నసూయ మోదసమ్మోదములం
గృతమదిరాపానాదుల, నతిశయముగ నుద్భవించు నదె మదమయ్యెఁ.

అసూయ కుదాహరణము—

క. సదమల రూపగుణంబున, నది దా నాకంటె నెక్కుడా చూడఁగ నే
మిదపంబుననో కా వెన్నుఁడు, వదలక చేపట్టె జాంబవంతుసికూఁతుఁ.

మదమున కుదాహరణము—

క. పలుమఱుఁ బ్రస్ఖలితోక్తులు, పలుకుచు నెలుఁగెత్తి నగుచుఁ బటురక్తిమఁ గ
న్నులు దేఱఁగ సోలెడిఁ దొ, య్యలి హరిపరిరంభచింతనామృతమదమే.

క. ఉపరిసురతాదిఖేదం, బపరిమితస్వేదకారి యది శ్రమ మగు న
చ్చపుసోమరి యై కర్త, వ్యపుఁబనులకు నైనఁ జొరమి యాలస్య మగుఁ.

శ్రమమున కుదాహరణము—

క. మరుజనకుఁడు నీయింటికి, నరుదేరఁగ నేల చెలఁగి యట్టును నిట్టుం
దిరిగెదు ఘర్మాంబుకణో, త్కరమున మైపూఁత గరఁగి దస్సితి చెలియా.

అలస్యమున కుదాహరణము—

క. వరగృహభార మటుండెను, శరీరపోషణము చేయఁజాలదు కంఠే
తరుణీమణి హరిగొద్దను, మఱి బలిమిని జేయుతల్పమాగమలీలఁ.

క. చేవ చెడి తనవిరోధిం, దా వేఁడుట దైన్య మంత్రు తనకు నభీష్టం
జేవంక వచ్చునో యని, యా వేదనఁ బొరలుచుండు టది చింతయగున్.

దైన్యమున కుదాహరణము—

క. మత్పతిఁ గృష్ణుని బిలువఁగ, నుత్పలనయన చని తడసె నోమన్మథ నే
డుత్పలబంధునితీవ్రస,ముత్పలినము మాన్పుమయ్య మ్రొక్కెద నీకున్.

చింత కుదాహరణము—

క. గురుజనములు చేరినఁ జె,చ్చెరఁ జూడదు పలుక దెంత చీరిన నభ్యం
తరయుతఁ డగుపురుషోత్తము,కరుణవడయు పనికి నతివ గలియూహించున్.

క. భీతిని దుఃఖావేశత, నాతత మగు చింతనముల నగుమూర్ఛకుఁ జే
చైతనరు మోహ మనునది,భూతవిషయమైన తెలివి పో స్మృతి యనఁగాన్.

మోహమున కుదాహరణము—

క. ప్రకటమనోభవాతపనిరంతరదీర్ఘదివంబు లెట్టకే
లకుఁ గడతేర్చి దూతిఁ దగులాగునఁ బిల్వఁగఁబంచి యొక్కగో
పిక యభిరామవేషమునఁ బ్రీతి నలంకృతిచేసి కృష్ణుఁ డిం
చుకవడి రాకయున్నయెడ సోమకరావళి దాఁకి మూర్ఛిలున్.

స్మృతి కుదాహరణము—

క. ఉరమునఁ బాయకయున్నది, సిరి దా ము న్నేమి తపము చేసెనొ జలజో
దరు మే నించుక సోఁకినఁ, బరితోషము మేను నిండి పాయదు నాకున్.

క. ధృతియగు సంజ్ఞానాభీ,ప్సితసిద్ధుల నితరవాంఛ శిథిల మగుట, స
న్నుతుల మనోరాగాదుల, మతి సంకోచనము కలిమి మఱి వ్రీడయగున్.

ధృతి కుదాహరణము—

క. నీవల్లభుఁ డరయఁగ ల,క్ష్మీవల్లభుఁ డమ్మ మేలు మేలు లతాంగీ
నీవు కృతకృత్యురాలవు, పో వీక్షించెద వసారముగ జగ మెల్లన్.

వ్రీడ కుదాహరణము—

క. వాడలవాడల వనితలు, వేడుకపడి చూడవచ్చి విలసితపింఛా
చూడునిఁ గృష్ణుని జూడఁగఁ,దోడనె నయనములు గప్పెఁ దొంగలిఱెప్పల్

క. ఘనమగురాగద్వేషా, ద్యనవస్థానంబు చపలకాఖ్యము హర్షం
బన నొప్పు నుత్సవాదులఁ, జనుఘర్మజలాదికృత్యసక్తిఁ దలంపన్.

నాగమోదన్తాదోః
తనివా హ్రస్వః
టమన్వాత్షు
డిలోర్వః
ఏర్వా
హ్రస్వా త్తదర్థస్య మహతః
ఏకస్య వో హ్రస్వే లోపః
మహాత్యాం నిత్యం వక్
చిద్వా
వకో రి న్రికౌ
మువ త్తః
తహ్యతో హేడితో వా
అస్యత స్తదర్థస్య (అత స్తదర్థా ద
న్యా న్తికార్థానా ముపధా రిత్యేషః)
శేషస్య హే నిత్యమ్
సీనో ర్బహువచనే నోమః
ఏతివా
తాభ్యాం సుపో పునూ
జసో రుమూ
చితో మన్మాటా వమ్శసోః
సుసి నోలుగ్వా
ఏదాతః
ఈతో రగ్వా జసి
ఉభయార్థోమనః
తతో జసోముః
లట్చసః
ఆత్మనో స్మద్వత్ప్రథమయోః
జసో రుర్వా
సకాలుపి

మన్బహువచనే
దావా
హ్రస్వేన స్వరోః
టికేక్యకా క్యేకా స్తయో ష్టేర్లోపః
ఏకస్యహా తేతః-ఒకపురుషుఁడు
అతో వా-ఒకో పురుషుఁడు
కో ద్వేనానుకి-ఒక్కపురుషుఁడు
రుణ్ణుభా టేః-ఒండుపురుషుఁడు
టిణ్ణేకానినిత్యమ్-ఒంటిపురుషుఁడు
ఎక్కటి
డుజోనిః
రుగ్రు (అత్రవిచార్యమ్)
నిత్యం మహతః
రుగ్రువుకా వకర్మధారయే
రుగ్రువుకా వన్యతరస్యామ్ (ఒకరుండు,
ఒకరువుండు, నోత్తరపదే సమా
నాధికరణే-ఒరుఁడు, ఒరువుండు)
రుగ్రువునా వకర్మధారయే వా
మనోరస్యాలఘు అలః బహువచనే
మహాత్యా మేద్వ త్తవర్ణకో నిత్యమ్
రాత్తస్య తుర్వా
ఓక్రరః
ఒరిమ భావే
ఒండు రామ్రేడితే ఆద్యార్థే
నిత్యం కర్మవ్యతీహారే
అగుగసనత్యే
ఒరు స్సమానాధికరణే సమాసే పూ
ర్వస్య
ద్విరుక్త మిదమ్

ఓరుః క్త్వాపి
నిత్యం నాలుగో నలుః
ద్వివాచినఇరుః
అష్టనవార్థయో రేనమతో౽ష్టా
నూతౌ
మూండో ర్ద్విజో లోపః
తతో హాలో ద్వే
గుప్పునో ర్వా
నల్వాదయో రాదా సుపి
పల్వాదే రుతో గుక్
వేః
నేర్ద్వః
పెక్షోరద్వా
ఇరో రిద్ధః
నిత్యం దే ర్వింశత్యాదే ర్లోపః
అతో సిద్ధస్యడ్యక్
అతో లఘ్వాడ్యక్ (లఘూ కొందఱు)
పలో ర్గునో వా
పదేష్ట్వల్లోపా
దేరుకస్సంఖ్యాయా మాష్టం ద్వంద్వే
ద్వివాచిని నిత్యం డ్యక్
సర్వనామాని ప్రకృత్యా సమానాధికరణఉత్తరపదే (న వికార స్సర్వనామ్న స్సమానాధికరణ ఉత్తరపదే)
నహ్యేకార్థస్య రుగ్రువుక్టికః (ఏకార్థస్య రుగ్రువుకౌ టక్చ-ఏకార్థస్య కోపధస్య ఇక్ టిలయ ఉపవిభక్తయః)
అచినుక్
ఉరోనుక్

నద్వంద్వేనుక్
ఐదో రేనుః
ఏఁబదిః పంచాశత్
అఱువది షష్టిః
డెబ్బదిస్స ప్తతిః
ఎనుబది రశీతిః
మహద్వస్తూత్యాంధాతుసర్వనామ్నో ర్బహువచనమ్.
గోయిప్రభృతే ష్టే. స్త్రీర్వభక్తౌ
ఆసూ వేకవచనే బహుళమ్
అంగిల్యాదే ష్టిః
ఇరుతో ష్టి కస్సర్వనామ్నో నిత్యమ్- ఇరుగేలు, నలువంకలు-టిగాపోన్నతి- నచ విభక్తిలోపా న్నేతి వాచ్యమ్- నాలుగిటిమ ర్థమిత్యత్రాపి తదనాపత్తేః)
నిన్నాదేః
ఏమ్యాదే రన్యతరో నిత్యమ్ (ఏమ్యాదే రన్యతరస్య)
గోర్వాదే ష్టిః
ఇక్
నద్వంద్వకర్మధారయోః పూర్వస్య (ఇతి వక్తవ్యమ్, ఇతి నవక్తవ్యమ్-ఉత్తరపదే సమానాధికరణే ప్రకృతివద్భావానుశాసనాత్ గోరుగొమ్ములిత్వం ద్వార్థనిషేధః)
అదన్నాదేః
సంఖ్యాయా ఇతిష్టికివా (పదియిటికి)

అశిరసదో(ఇక్తిక్తో పరయో రజ్ఞస్య ఇత్వంనస్యాత్)
అజ్ఞస్యోత ఇః స్వార్థేతాలవ్యేఽచి (నాలుగు, నెత్తురు, నుదురు)
నాలుగ్వాదే రన్నిమస్య
నేక్తిక్తోరశిః (నడుమ,కొఱుత) ఇక్తిక్తో కిం-నాలుగిటి -
ఇంచుగాచ్ఛికస్య బహుళమ్(అచ్ఛికస్య కిం-కరుణించె)
అఙ్ప్రభృతే స్తిక్
చేదో స్తిః
ఏడుజీ
జీస్తుతో రుపధాలోపః
ఇత్వం ట్యాదేశే నేతివాచ్యం(నుదుటికి, ఆదేశే కిం,పొదిగిటికి,కుదిటికి, నెత్తుటికి, ఎదుటికి, కథం తవిటికీతి పురుటికీతిచ)
క్రిందుమీఁదుముందునాం టావః పో
ఇంచుకి బహుళమ్
నోపవిభక్తే రశి.
నాశి (కథం మూఁడిట నాల్గిట నిత్యాది, మగిడిరి,మగిడె)
నలిదినోరశీతి వక్తవ్యమ్
అప్రభృతీ న్యవ్యయాని
యుప్రభృతేర్ను క్
నవ్వాంద్వేనుసుపవిభక్తౌ (అఱుత, నడుమ, నాలుగిటికి, నెత్తుటికి, నుదుటికి)

---

(4) కారకపరిచ్ఛేదః.

సంస్కృతవద్విభక్తిః
టాసశ్చేతః (కర్తరీతి యోజ్య మితి స్ఫురతి)
సహార్థే తోడః
సంసృజ్యత్యాదిషు
తుల్యార్థయోగే
కరణే బహుళమ్
ఆఖ్యాతురుపయోగే జపిసః
నాప్రధానాద్యే త్రయోగే
అవధి ర్వీరమత్యర్థే
వచ్యర్థానామముఖ్యకర్మణః షష్ఠీ చాన్యతరస్యామ్
జసిసో వలనః
గృహీత్వాదిషు చేతోవా
షట్టిగేతౌ గుణక్రియయోః
అన్యస్మాదపి దృశ్యతే
కంఔనన్యార్థానాం యోగే నిర్ధారణే.
సంఖ్యా ప్రమాణ సర్వనామ తత్సమానాధికరణేషుయత్పూర్వం ప్రయుజ్యతే తతః ప్రథమా.
తస్య షష్ఠీబహుళమ్
అజాతే రపత్యస్య ప్రకృతేః
భయార్థాది యోగే
జేసః

మర్షణార్థేకర్మణః
బుధ్యాదీనాం ప్రయోజ్యకర్తుః
సంబంధే ప్రాయశో యోక్తః
నమః కుః
నిర్ధారణే లోపలః
విషయాదిశబ్దాంతరర్థే
క్త్వాపిభేదకస్య కోః ప్రథమాన్యతరస్యా
మ్- (కృశమధ్య ల్పదివేవు రంగనల
తోఁ గీడింప-అత్ర సర్వనామ్నా
సః విశేషణానాం చ ప్రథమా)
భావ్యవధానే నిత్యం సుపః (నిత్యపద
మపి నేయమ్)
సర్వనామభేద్యయో ర్యత్ ప్రాక్ ప్రయు
జ్యతే తణో బహుళమ్. (కథం వష్ట
తూ మేఁడింటికి వెల నాలుగుహూక
లితి, లోకమంతటికీతి చ)
కాలాధ్వనోః
జడా త్తీ ర్తణి ద్వితీయా వా (జడాన్తిం-
కుండేటియందుఁ, తాఁ జేటియందు,
ఆలియందు, గుఱ్ఱములు మూఁట
నాల్గిట నొక్క మేఁక ఇతి - ఔపవి
భక్తికాత్ టాజ్యోరశి కర్తృప్రాణినా
మ్నోః.

క. ధృతరాష్ట్రభూపతికి వృ
ద్ధతకతమునఁజిత్త మొకవిధముగావి
సుతో। ద్ధతినూన్పఁడు నాఁ డమన
స్థతఁ బిదపం బుట్టి యిపుకు శాం
తుండయ్యెన్.

(ఉద్యోగ- ౧. ఆ.)

అన్యస్మా త్సప్తమ్యాశ్చ ద్వితీయా.
ద్వి. అలరుచు జాతివై రాదులు లేక
మెలఁగునానావిధమృగసమూహముల
వసిలాంబుశీర్ణపర్ణాశులై తపము
లొనరించుతపసుల యోగిపుంగవులఁ
బన్నగఖేచరప్రవరగంధర్వ
కిన్నరాదుల వాలఖిల్యాదిమునులఁ
గడునొప్పి బ్రహ్మలోకమువోలె-
ఇతిరంగనాథః బాలకాండే. కథ మత్ర
భిసోద్వితీయా-అప్రసిద్ధః ప్రథమా టా
యోగే- కథం నీవు కొట్టంబడుట
ఉపవిభక్తే రనేకార్థా తృతీయాసప్త
మ్యోరశ్
తే రమహాతః
ఉపవిభక్తేష్టాజ్యోరశ్
కాలాః జసేః ప్రభృత్యర్థయోగే ని
త్యమ్- (నాఁటఁబట్టి, నాఁటఁగోలె,
ఏతత్సూత్ర మననీయ చిక్ః కారకే
చేతిసూత్రయుక్త్యా క్రియా ప్రకరణే
యోజ్యమ్.)
అఃధినిర్దేశే సర్వస్మా న్నిత్యం షష్ఠీ
స్త్రీసమభేదకస్య బహుళ మేకవచనమ్
భావ్యవాయే బహువచన స్యేతి వక్త
వ్యమ్
క్త్వాపిమ్యంతస్య
నిత్యం ప్రీహిభ్యః- ఫలే బహువచనమ్.
నిర్గచ్ఛ త్యవతరత్యర్థానా మపాదానం
కర్మ.
విశ్లిష్యత్యర్థేవా.
ఏలోః ప్రయోజ్యకర్తా. (ఏలాదేః ప్ర
యోజ్యకర్తా)
ప్రయోజ్యస్య నుభ్యభిధానే
హేతౌ మనవలనాభ్య శ్చేసిర్వా నుప్ర
యుజ్యతే.

క్త్వాపి వలనా దుండిః
ఉంపా తస్యద్వితీయాసప్తమ్యా
చిః కర్తృపదస్యస్య ప్రాధాన్యే నిత్యం విశేషణం భవతి
తదీయస్య క్రియాయాం తస్తదా
తత్కర్తుః ప్రథమా
అస్తి తస్థా-
సమాసే షష్ఠి
విభక్తిరన్యా క్త్వా ప్యన్యస్యాః
యుష్మదస్మత్సమానాధికరణయోః బహువచనయోః ప్రథమాన్తయో రుక్తా
ఏకాన్తే వృత్త్యా
ఉత్తమ్యాః నిత్యమ్. (తేషాం త్వనేన రుగాద్యాగమా·నా మనిత్యత్వం జ్ఞాయతే- తేన- "మీరలు పెద్దలు త్రైలోక్యారాధ్యులు" ఇత్యాదిసిద్ధమ్. ఓ వృక్షమా నీవుధన్యమవు. ఓవృక్షములారా మీరుధన్యములరు. నేను ధన్యమను. మేము ధన్యములము. (వ్యక్తో క్రియయా)ఓవృక్షమా నీవు గొప్పదానవు. వర్ధిల్లినదానవు. ఓ వృక్షములార మీరువర్ధిల్లినవారరు. నతువర్ధిల్లినది. మేము వర్ధిల్లినవారము. (వ్యక్తో క్రియయా)
అదేశ్యానః
సంబోధనేచ
రుక్తగ్వివహే మహాన్య స్తచ్ఛ్నః
అన్యయుష్మదస్మదార్థేషు యథోత్తరం బలీయః.
కుకొాటుకోః గానాకయి రిత్యారాః

సమాసషష్ఠీ
కిం కేవ త్ర చేమః
క్త్వాన్యాన్యత్ర
భాదినిరపి
షష్ఠేనిష్
తయోర్లుక్
క్తవత్వేనః
వ్యతిరేకేనిః
ఉన్నాదయోాచిః (ఉన్నానుబంధః)
అంద్వవగ్వృత్తికా అపదాని
నిష్ఠానేవః
లఘ్వోకాక్షరపూర్వా దన్తిమా దజ్వ బహుళమ్
స్త్రీన త్పరిమాణాత్ - (పరిమాణవాచినః క్రీతార్థే యే తకాదయః ప్రత్యయావత్ష్యన్తే, తే వికారేపి భవంతి. నిష్కేణ క్రీతం నైష్కికం-ఏకం నిష్కస్యవికారః నైష్కికః. సంఖ్యాప్యత్ర పరిమాణం.శతస్యవికారో, అవయవో వా శత్యః,శతికః-కాలాధ్వనోః- నాలుగుగడియలు నడచెను. నాలుగుగడియలకునడచెను. నాలుగుగడియలకు వచ్చెను. నాలుగుగడియలకు దీపపుమానె చాలును. నాల్గునాళ్ళకునాలుగుపళ్ళు చాలవు. నాలుగుగడియలలో వచ్చెను. నాలవగడియకు వచ్చెను. నాలవనాఁటికి రక్షా. నాలవనాఁడువచ్చెను. నాలవనాఁటికి వచ్చె. నాలవనాఁటి కారంభించె. నాలవనాఁ డారంభించె. నాలుగునాళ్లు భుజించె. నాలుగునాళ్లకుభుజించె. నాలునాళ్లకు భు

జించె. నాలవనాఁడు ముగిసె. నాలవనాఁటికి ముగిసె. నాలవనాఁటితో ముగిసె.

వనుష్టకా- (ఆపురుషుండు- వుట్; ఈపురుషుండు- వుట్; ఏపురుషుండు- ఎవ్వఃఏకాంత- ఎవ్వ; ఒక పురుషుండు- రుక్, రువుక్; ఒక నాఁడు. టిక్.

అంటోట్లు, అట్టవ్వ, అబ్రాఁక, అబ్రాఁకలి, అఁడవి, ఆకొత్తు, ఇల్లరి- "ఇప్పుడమికినన్ను శాశ్వతవిభుండుగఁ గోరెదరెల్ల వారలుర్" (ఉత్తరరామా-పు- 3.)

అవారణమైవినినిశ్చయంబుగా- కలకంబు లభినవగంధంబులుగఁ గూర్చి-ముడికొ క్షభంగిగా నెత్తులు వట్టియిచ్చు - ఆయిల్లాలు, ఈరాజు, ఉల్లాకు, ఉవ్వెత్తు, ఏఞాకులకఁటిఏరాలు, ఒడ్డోలగము, ఓకంత, కంపిరుగుడు.

వర్ణాభిధానాని:—బాఁకుండు, బాఁపఁడు, బాఁపన; పాఱు, పాఱుండు, రాచ, కోమటి, శేరి, బేహారి, వాని, గొల్లండు, గొల్లఁడు; కంచర, కమ్మర, కంసాల, వడ్లం (ద్రం) గి, వడ్ల, కాసె, కుమ్మర, మంగల, మంగి, చాకల, చాకి, సాలె, జాంద్ర, ఈంద్ర, ఈడిగ, కజ్జలి, రెడ్డి, కమ్మ, వెలమ, బలిజె, మేదర, వ్రే, బచ్చు, మాల, మాదిగ, చెంచు, కోయ, సవర, బోయ, ఎఱుకు, సుకాల, సావల, ఒడ్డె, ఉప్పర, గొడగరి, పాకి, చచ్చుడి, బెస్త, తెలిక, గాండ్ల, అఱవ, మఱవ.

సమాసః.

త్రివిధా సాంస్కృతికాచ్ఛికమిశ్రభేదాత్

సాంస్కృతికో ద్వివిధ స్సిద్ధసాధ్యశ్చేతి. (కథం- ఒంటిగాఁడు-మగాదిపాఠాత్)

జీకః సర్వనామమ్యన్తం సమానాధికరణేన సమస్యతే

అమహాత్సంఖ్యా

స్త్రీసమః

ఆచ్ఛికే నద్వంద్వః-నను విభునిగఁ గోరెదరు. అత్ర నసమాసః విభక్తేః శ్రవణాత్. నచాలుక్సమాసః. నీవు రక్షకుఁడుగ.

క్రియావిశేషణాన్నిజీర్భవతి రను ప్రయుజ్యతే

నుశేర్వా

జీకాగచ్ఛన్తి

తి కథికటి ష్టగాదిభ్యః

స్త్రీసమవర్ణాభ్యాం బహుళమ్. (జీకస్యాఽఽశ్చేతి ద్విప్రకరణే సమాసః యోజ్యమ్)

సమాసః

సర్వనామమ్యన్తం బహుళమ్

ఉత్తరపదే కిమ్. (కుతో నస్యా చ్చేసినయప్పు- ఇత్యత్ర,-

కుడుము- అస్యపః నీః

అనుమాన్వాదేః
జీకాత్పరతః అట్టిర్వాహ్య దుత్తరపదే.
అవికృతస్సిద్ధః
సాధోర్యస్యః
తత్పురుషస్సంస్కృతవత్ప్రాయశః
జికమ్యాన్త స్సమానాధికరణేన సమస్యతే
షిరవ్యయో ధాతుసామ్యే మిజీనా.
జీకేన జికః
రోః ప్రభృతయః పలిభిః
క్త్వాప్యాచ్ఛికష్షినుజ్
బహువ్రీహి క్వాపి స్త్రీసమవానేవ దృశ్యతే
కప్పురగంధి-కలుకంఠా.
ఉపమానం మేనునా స్త్రియామ్-(ఉపమానా న్మేనో ర్బోఁడి స్త్రియాం-పూఁబోఁడి)
భోజ్యం తిండినా
నికా త్తచ్ఛబ్దోనుప్రయుజ్యతే
త్రిక స్త్రీసమాభ్యాం బహుళమ్
సర్వస్మా త్సంబంధే
యుష్మదస్మ దాత్మార్థానాం రుగ్వోత్తర పదే
తుల్యార్థే బోటా ద్వితీయా
చిచ్చోఁలగులకో- (చిచ్చులు చిచ్చుతా ఉత్తరపదే)
శతస్య అష్ట స్సంఖ్యాయాం ద్వంద్వే నిత్యమ్
అనుత్తరపదస్య పదేద్దనుక్
హాల్యుక్
ఇర్విద్దలోః- పన్నుః పన్నెండు (పండ్రెండు)
ఆచ్ఛికస్య ద్విగోరేకవచనం ప్రాయశః
నిత్యం సంఖ్యోత్తరస్య

సమిశ్రస్య
ఉతస్సప్తమ్యా అలి గుత్తరపదే
తృతీయా పంచమ్యో రత ఇః
ప్రాఁతాదే రజ్జస్య బహుళం లోపః
సవార్థాదీనా మేకశః కేషుచిత్
అర్థస్య మగ్రాత్తౌ
రేయే వడేః కిక్
చిన్నపిన్నయో ష్టగ్నాఁడా
రుక్కోప్పదబొమ్మయో రిగ్గా నిత్యమ్
వాళో రష్టా
పాఁపరస్సు
నిత్యమాలా వనుప్రయుక్తే
జవళ్ళే జవ్వనేః
ఊరు కస్సంస్కృతసమస్య చ
నామ్న్యాదే రేకార్థస్య షష్ఠ్యామోః పజ్ నుగచి
సమిన్నాపాదిషు
జికస్య
అన్యస్య లు క్సమానాధికరణేషు
పేర్వాదేర్వా (వాలన్ము, పాలన్ము)
నున్నస్య నును ర్హాలి.
పెద్దస్య పెనుః-(పెద్దన్రాను = అరుళః- పెనుబాము = అజగరః)
పెన్నురచి-
నిత్యాంమోః పుంపుణా
తచ్ఛబ్దస్య లక్చి ర్బహుళమ్
ఆమ్రేడితస్యాయిః (అత స్త్రికా దామ్రేడిత స్యాయి ర్వా)
అనుప్రయుక్తస్య నిత్యం లోపః
టిమో మహతో వావాః
చిఱుతాదీనాం ఉర్వా
మూఁడో ర్డుజో నిత్యమ్
తతో హాలోద్వే

గురోర్వా
సరళలః
త్రికాదేకహల్లోపస్థరః
నుక్ప్రతిభ్యర్థయోర్నిత్యమ్
తనజి
ఉతస్త్రీసమపుంపుణాం జసి చయి
లుప్తాజస్య
పదే స్తామునవార్థయోః
సంగోరాద్వదయః
హ్రస్వాదస్యస్వ హలాద్వే
నిష్కలాదయః
ధికస్యనిక్-ధికస్యని క్స్యాత్సమానాధికరణేఉత్తరపదే-చల్లనివాఁడు, చల్లవాఁడు, సమానాధికరణే కిం-చల్లగా, నల్లగా-కథం తమ్ముఁడుట్లు, అల్లువాఁడు, కొడుకుఁగుట్లు, అన్నయట్లు ఇత్యాదౌ నాట్టి ర్దృశ్యతే-తమ్మువాఁడు.
పూర్ణార్థతః
నవార్థా త్థార్వాదిషు
జీవద్ద్వంద్వే తచ్ఛబ్దస్య లోపః
క్రిందోః క్రి
ద్రుతస్య
ననుజీలటః
ఊరఁగండాదిషు
జీపోబహుళమ్
శ్వాపిచేలతోడవలనానామ్
అంద్వవోరతః
నజరాదుతః
నిత్యమితః
ఓమలస్థానార్థ స్యోత్తరపదస్య టి
నాజే ర్నుర్వా

ఏకేతరసంఖ్యావచనం సమానాధికరణే నామహతా సమస్యతే.
జికాదట్టర్వానుప్రయుజ్యతే - మగవాఁడు, తచ్ఛబ్దః - అల్లువాఁడు, టీషః-తమ్ముఁవాఁడు,గొల్లవాఁడు.
మగాదిత్రికస్త్రీసమేభ్యో బహుళమ్ - (మగఁడు, మనుమఁడు, వ్రేఁడు, ముదుకఁడు, బాఁపఁడు, గొల్లఁడు, జాణఁడు, పాఁపఁడు, రాయఁడు, బొట్టెఁడు, ఏతే మగాదయః)
సర్వస్మాత్సంబంధే- (రామునంతవాఁడు, రామునట్టివాఁడు, రామునియంతవాఁడు, రామునియట్టివాఁడు, నీయట్టివాఁడు, నీయంతవాఁడు,అత్ర సమాసో అర్థస్యనిరూప్యతే)
కులవాచకాదితివక్తవ్యమ్
నబాఁపాత్
కన్నోశ్చటేష్టిక్
యుష్మదస్మదాత్మార్థానాం దుగ్వోత్తరపదే-ఉత్తరపదేకిం: నాది ఇత్యత్ర దుబ్నదృశ్యతే, అతదర్థేకిం-నావాఁడు, నాయది?
యుష్మదస్మదాత్మార్థానాం తల్లోపేదుగ్వా
నల్వాదిభ్యో వాయేర్వః
మ్యన్త్రీసముయోః ప్రాక్ణికత్రికౌ ప్రయోజ్యౌ
ఉ రానజ్వోషయస్య రోవా- (అనజ్విష యస్య ఋతోరః)
దీర్ఘసమాసే జీప్చకావాహ్రస్వః
అనుప్రయుక్తస్య నిత్యం లోపః
అన్నిప్రభృతయ స్సర్వనామాని-(అన్ని,

క. ఆనృపనందనుసోదరి, మానసభవురాజ్యలక్ష్మి మదిరావతి య
న్మానవతీతిలకం బు,ద్యానవిహారంబు సలుప నరిగెడు వేళన్. ౪౧

క. విలసితమరాళరాజీ, కలకల మెసఁగంగ మెలఁగు కమలిని పోలెం
గలనూపురకాంచీమం,జులరావము లెసఁగ నింతి చూడ్కికి నబ్బెన్. ౪౨

క. హారావళిలో నయ్యం, భోరుహలోచనకుచాగ్రములు గనుపట్టెన్
శారదనదిఁ గానంబడు, హారిసరోజాతకుట్మలాగ్రములగతిన్. ౪౩

ఉ. అవ్వనజాక్షిఁ జూచి హృదయంబున రాగము నివ్వటిల్లఁగా
నివ్వెఱఁగంది ఱెప్ప లిడ నేరక చూడఁగ ధైర్యమూలముల్
ద్రవ్వెడుమాపుల న్వికచతామరసానన చూచె నామదిం
బువ్విలుకాఁడు దట్టముగఁ బుష్పశరంబులఁ దూఱనేయఁగన్. ౪౪

క. పులకలుఁ జెమరును గంపము, నెలకొన నొకమాటునందు నిలిచితి నేను
జ్జ్వలపుష్పబాణబాణా, కులిత యగుచు నెట్టకేనిఁ గోమలి చనియెన్.

వ. ఏనును మీనకేతనోదార శరాసారవిదారిత మానసుండ నగుచు విజయ సేనుం గొలువ నరిగి యవసరం బగునంతకు నగరిలో నొక్కెడ వసియించి మదిరావతినిం జింతింపుచున్నంత నన్నాతి యుపమాత గనుంగొని కన్ను సన్న నన్నుం జేరి ధవళాంబరంబునం బొదివినకందుకంబు చందంబున నున్న పూదండ నాకుం జూపి యి ట్లనియె. ౪౬

క. ఏనితపం బొనరించితొ, మామదిరావతి ప్రియంబు మదిఁ గదురంగాఁ
దా ముదముతోడఁ గట్టిన, యీమాలిక నన్ను నీకు ని మ్మనిపలికెన్. ౪౭

క. వేయింటికి నీవ మనో, నాయకుఁడవు మేదినీశనందన యని తా
నాయుజ్జ్వలదామంబును, నాయఱుతం బెట్టె నాననము వికసిల్లన్. ౪౮

క. అలలన తాన కట్టిన, మాలిక ధరియింపఁ దద్రమణికరములగా
ఢాలింగన మొనరించిన, యీలా గొందుటయు సుఖమయాత్ముఁడ నైతిన్.

వ. అ ట్లత్యంత మోదాయత్తచిత్తుండ నై యన్నాతి నన్ను వరియించు నని యున్నంత. ౫౦

క. జగతీపతి తనపుత్రికిఁ, దగువరుఁ డని యొక్కరాజతనయునకుఁ దగ
న్మృగనేత్ర నిచ్చువాఁడై, యగణితశుభలగ్ననిశ్చయము సేయుటయున్.

క. అమ్మాట పిడుగుమ్రోఁతవి,ధమ్మునఁ గర్ణములు పగులఁ దాఁకుటయును న
ల్లమ్ముగడుఁ దల్లడిల్లఁగఁ, గ్రమ్మెడు విరహాగ్నిసైఁపరాక తరలఁగన్. ౫౨

వ. అత్తఱి మదిరావతిపుత్తెంచినపరిచారిక యొక్కతె యరుగుదెంచి నన్నాలి
డించి యబ్బోటి తనయాడినమాటలు విను మని యి ట్లనియె. ౮౩

ఉ. భూమివరుండు తన్ను నొక భూపకుమారున కిచ్చునంచు నీ
వేమియుఁ జింతఁ బొందవల దీక్రియ నిన్ను వరింతు నెంతయుం
బ్రేమ దలిర్ప నొడ్లను వరింపఁగ నామది కియ్యకోలు గా
దామనుజేంద్రుఁ డేల నను నన్యుల కిచ్చు ననాదరంబునన్. ౮౪

గీ. అనెడుపల్కు సుధాసేక మగుచుఁ జెవుల
నలరఁజేసె డెందంబు కొందలము మాన్పెఁ
జలనమొందినప్రాణంబు నెలవుకొలిపె
నూతనాంగజరాగంబు నూలుకొలిపె. ౮౫

వ. అమ్మగువమాటలు విని నమ్మి యిమ్మెయి నూఱడిల్లి యున్నంతఁ గొన్నిదినం
బులకు లగ్నదివసంబు వచ్చుటయు. ౮౬

సీ. రాజనిశ్చితుఁ డైన రాజకుమారకుం డభినవవిభవంబు లతిశయిల్ల
నసమానమణితోరణాలంకృతం బైన రాజమార్గంబున రమణతోడ
నానావిధవిభూషితానేకజనములు చెలువారఁ దనచుట్టు బలసికొలువఁ
గనకహర్మ్యము లెక్కి కామినీజనములు తనమీఁద శేషాక్షతములు చల్ల
వివిధశోభనవాద్యము ల్విస్తరిల్ల, నతులవందిమాగధజనస్తుతులు చెలఁగఁ
బ్రీతి మదిరావతీకన్యఁ బెండ్లియాడ, వైభవోన్నతు లలరార వచ్చుటయును.

క. ఏ నావిభవము గనుఁగొని, మానసమునఁ జాలఁ గుంది మదిరావతిపై
నూనిన యాస విడిచి యతి, దీనతఁ బురి వెడలి పోయి ధృతి మాలి వెసన్.

క. కాయజవేదన కోర్వక, కాయము విడువం గడంగఁగా దైవగతిన్
నాయున్నయెడకు బుద్ధిస,హాయుఁడు వచ్చుటయుఁ గాంచి హర్షం బెసఁగన్.

వ. గాఢాలింగనం బొనరించి వృత్తాంతం బంతయు నెఱింగించినం జింతింపవ
లదు నీహృదయవల్లభ నీక సిద్ధించునుపాయంబు గలిగెడు నని యూఱడించి
నీపడినయట్ల యేనునుం బడితి నాకథ విను మని యి ట్లనియె. ౯౦

గీ. అట్లు వింధ్యాద్రి మీఁదఁ బాసి యరిగి యేను
బెక్కుగహనంబులు తరించి యొక్కయడవి
నిందిరామందిరం బయి యందమందు
శంఖపాలాఖ్య నొప్పారుసరసిపొంత. ౯౧

క. పలువురుబోటులతోడను, జలకేళి యొనర్ప వేడ్కఁ జనుదెంచిన యు
జ్జ్వలయావనైకవసతిని, విలసితరూపవతి నొక్కవెలఁదిం గంటిన్. ౯౨
క. అంగనకబరీమేఘము, సంగతటిద్ద్యుతియుఁ జూచి యనురాగముతో
సంగజుకేళిమయూరము, భంగిని నమ్మదవిఘూర్ణభావుఁడ నైతిన్. ౯౩
క. ఆకాంతయు నన్నచట వి,లోకనములఁ జూచుచుండె లోలాత్మిక యై
యాకొలనివంక నొక్కమ,హాకరి యప్పటికి వచ్చె సంభోవాంఛన్. ౯౪
మ. గళదుద్యన్మదరంజితభ్రమరరేఖం గాలకూటచ్ఛవిః
కలితోదంచితమందరంబు విధ నై కర్ణానిలాలోల దీ
ర్ఘలసన్నిర్మలచామరంబుల బలాకావేష్టితాబ్దంబునా
నలి గర్జిల్లెడు నాగజంబుఁ గని కాంత భ్రాందలం బందఁగన్. ౯౫
వ ఓడకోడకు మని యస్థానినిం జేర నరుగుటయు. ౯౬
క. అతిభీతిరాగమోహో, ద్ధతకంపచ్ఛేదపులకితప్రసభసము
న్నతకుచము లురము గాడఁగఁ, సతివ ననుం గౌఁగిలించె నతిరభసమునన్.
చ. కనుకలిఁ జిక్కి యేను బిగికౌఁగిటఁ జేర్పఁగఁ గోరునాసరో
జనయన యపు కుంజరమిషంబునఁ బైపడి యుల్లు కౌఁగిలిం
చినఁ బులకించి యిట్టి దని చెప్పఁగరాని సుఖంబుఁ జెప్పిన
న్నను నెఱుఁగంగనేరక మనంబున నేన కరంగుచుండితిన్. ౯౮
వ. ఇవ్విధంబున నభినవసౌఖ్యంబు లనుభవించి యే నయ్యేనుంగు నుద్దేశించి.
ఉ. ఓకరిరాజ నీకతన నుత్పలలోచన దాన వచ్చి న
న్జేకొని కౌఁగిలించె వికసిల్లుచు నిట్టి పరోపకారికి
న్నీకుఁ బ్రియాసమాగమము నిచ్చలుఁ గావుతఁ దత్సరోల్లస
చ్ఛీకరశీకరప్రకరసేకసుఖంబులు నివ్వటిల్లఁగన్. ౧౦౦
వ. అని దీవించితిం దదనంతరంబ యాసామజంబు నపారానుసీత్కారపూరితశీ
కరాసారమండితం బైన కరదండం బార్చుచు నామీఁదన కవిసిన నయ్యింతి
నోసరిలం జేసి. ౧౦౧
క. కరికరము వట్టికొని,.........
నెరవుమెయి దాఁటి యరిగితి,మరలి కనుంగొనకమున్న మహితరయమునన్.
క. ఏను గరికర్దపడునా, లోనన నెచ్చెలులు పద్మలోచనఁ గొనుచుం
గానసము దరిసి రెచ.................. ౧౦౩

వ.........రంబు ప్రవేశించి యున్నంత దంతావళంబు సరఃప్రాంతంబున
నెంతయుం దడవు విహరించి యది తొలంగి చనుట యెఱింగి యయ్యెడ
వెడలి యమ్మ్యేలనాగ చనిన వలని......బున. ౧౦౪

ఉ. ఆవనజాక్షి నేవలన నారసి కానక యాతురుండనై
భావజవహ్నిఁ గ్రస్సికొని భావము గాల్పఁ జరించునంత రా
జీవవిరోధిమండలము చిచ్చుఱపిడ్గను బోలె నన్నుఁ
... ...చుఁ. ౧౦౫

వ. అప్పు డేపారు మదనానలతాపంబున కోర్వక మరణోద్యుక్తుండనై యాంగి
కంబు లగుశుభసూచకంబులు గల్గిన నంగనం గనుంగొనియెద నను...
..డనై పెక్కెడలం జరించి యిక్కడకు నరుదెంచి నిన్నుఁ గాంచితి నని
తనవృత్తాంతంబుఁ జెప్పిన యనంతరంబ మనోభవాధీనమానసుండనైన న
న్నూఱడించి యి ట్లనియె. ౧౦౬

క. ... ... మునిగుడికిం
జనిలో నొక్కెడ నుండఁగ,మనకోర్కి ఫలించు నిచట మసలఁగ నేలా. ౧౦౭

క. అని పలికి నన్నుఁ దోడ్కొని,చనఁగా నిరుపురముఁ బుష్పసాయకుగుడికిం
జని గర్భగృహంబున న,న్మనస... ... ... ౧౦౮

వ. ... ... యంబునం గరదీపికాసముదయంబు వెలుంగ నాందోళికా
రూఢ యై యమందవిభవంబున. ౧౦౯

క. ఘనవాద్యఘోషభీషణ, జనవననిధి నడుమ లక్ష్మి,నరణి నమరుచుం
జను ... ... నంగజుగుడికిఁ ౧౧౦

గీ. వచ్చి చెలువందఁగా నెల్లవారి నిలిపి, యొక్కతియ గుడిసొచ్చి చిత్తోద్భవునకు
మ్రొక్కి కరకమలంబులు మోడ్చి నిలిచి, కన్నునీరొల్క నిట్లని విన్నవించె.

క. అగణితవిలాసు నొక్కని ... ...
... ... కవేలఁ మొక్కని, మగఁ డని తగిలింపఁ దగునె మనసిజ నీకుఁ.

క. ప్రాణేశవిరహ మోర్వం, బ్రాణము విడిచెదను మీఁదిభవమున నైనం
బ్రాణేశ్వరుఁ గందర్పరతి, ప్రాణే..................... ౧౧౩

వ. నిర్భరతరం బగుసాహసంబున గర్భగృహంబు సొచ్చి కంఠంబున నురి యిడు
కొనుటయు. ౧౧౪

క. బాలిక డగ్గఱి మెత్తి కు, చాలింగనపులకకలిత మగుకేల మెడం
గీలుకొనిన యురి పుచ్చిన, నాలోకించి సను నెఱిఁగి యాసమయమునన్.
క. ఆనందకంపలజ్జల, నానినమదితోడ వెచ్చనూర్చుచు నయ్య
బ్జానన సబాష్పగద్గద, యై నన్నుం గౌఁగిలించె నత్యనురక్తిన్. ౧౧౭
వ. అట్లు ప్రియాలింగనసౌఖ్య తరంగితాంతరంగుండ నై యాకురంగలోచనం
గనుంగొని. ౧౧౮
క. వనజాతనేత్ర యడలకు, నిను వెరపునఁ గొనుచుఁ బోదు నిమిషములోనన్
మనపాలిపుణ్యదేవత, మనసిజుఁ డిచ్చోటఁ గూర్చె మనలం గరుణన్.
వ. అని యూఱడించు సమయంబున బుద్ధిసహాయుండు నన్నుం గనుంగొని యి
ట్లనియె. ౧౧౯
చ. వెలఁదుకభూషణంబులును వేషము నచ్చుపడంగఁ దాల్చి యే
వెలువడి పెండ్లికన్యయన వేకుక నందల మెక్కి యేగెదం
గలజను లెల్లఁ బాయ వెసఁ గామిని దోడ్కొనిపోయి యంబికా
నిలయములోన నుండు మని సేర్పున ధైర్యము విస్తరిల్లఁగన్. ౧౨౦
చ. కచభర ముడ్చి నుంకురుముగా నిడి మించినపూవుగుత్తులం
గుచములు గాఁగఁ గట్టికొని కోమలి భూషణవస్త్రమాలికా
ప్రచయము దాల్చి మీసములు రాని మొగంబునఁ గాంతిమొప్పఁగా
నచలగతి న్మసుంగిడి లతాంగిగతి న్వెలి కల్ల సేగినన్. ౧౨౧
వ. పరిజనంబులు సంభ్రమంబున నెద్దియు నెఱుంగక యాందోళిక యెక్కించు
కొని క్రందుకొనం గొలిచి యందఱు నరిగిన. ౧౨౨
క. మదిరావతిఁ దోడ్కొనిచని, మదిరాగం బెసఁగ దుర్గమందిరమున నె
మ్మది రాగిల్లుచు నుండఁగ, నది రాజ్యముకంటె నాకు హర్షముచేసెన్.
వ. అట్లుండునంత బుద్ధిసాహాయ్యుండు మూఁడవజామునఁ బ్రియకామినీ సహి
తుండై యచ్చటికి వచ్చిన నచ్చెరు వంది పిచ్చలించుచున్న యంతరం
గంబు లలర గాఢాలింగనం బాచరించి యిచ్చెలువ యెచ్చట నీకుం జే
కుఱె ననిన హాసభాసిత వదనుం డగుచు ని ట్లనియె. ౧౨౪
ఉ. ఏ వనితాకృతి న్నగరికేగి నృపాత్మజయుండునట్టి య
య్యోవరి కేగి తల్పమున నొప్పు ముసుంగిడి యున్నయంత న

న్బ్జాననకన్యఁగాఁ దలఁచి పొల్తికయొక్కతె చేరవచ్చి తా
నావనజాక్షి చిత్తగతి యంతయు మున్నె యెఱుఁగుఁగావునన్. ౧౨౫

వ. ఎవ్వరు వినకుండ నల్లన నిట్లనియె. ౧౨౬

ఉ. వందఁగనేల యల్ల వలవంత దొఱంగుము రాజకన్యకుం
బొందఁగవచ్చునమ్మ తనబుద్ధికి వచ్చినవాని దండ్రి యా
త్మం దలపోసి యిచ్చినయతండు వరుం డని యుండు నెమ్మితో
నందనిమ్రానిపండులకు నఱ్ఱులు సాఁపరు పద్మలోచనల్. ౧౨౭

క. ఈవేగుజాము పెండిలి, యీవిధమున నుండు టుచితమే తలపోయన్
భావజవహ్నియడంగెడు, భావంబున ధైర్య మింత పట్టుకొలుపుమా.

క. మానసభవు శిఖవేఁడిమి, యే నెఱుఁగనె దీని నవఁగ నేఁటికి విరహ
గ్లానిం గుందుచు మానిని, గానేరక యున్నదానఁ గమలదళాక్షీ. ౧౨౮

గీ. శంఖపాలాఖ్య నొప్పారుసరసి పొంత, నశ్వథాకారు నొక్క(కుమారు)ఁజూచి
యుల్లమలరంగఁ జేరఁ-బోనొకగజంబు,విధివశంబునమముఁబాపెవీఁకఁగదిసి.

క. కరి ప్రాణేశ్వరుఁ బాపిన, విరహమునకు నోర్వలేక వేఁదుర నై యా
మరుఁడు దగిల్చినచిచ్చున, నురిసెద నదిమొదలుగాఁగ నుత్పలనయనా.

క. నాపుడు మన్ప్రియుఁగా మది, భావించి ముసుంగు వుచ్చి భావం బలరన్
నీవల్లభుఁడను నే నని, నావృత్తాంతంబుఁ జెప్పినం దెలిసి వెసన్.

క. అంగము తాపము వాయఁగ, నంగన ననుఁ గౌఁగిలించి హర్షాగరంగం
బొంగెడునాదెసఁ గనుఁగొని, యంగనయిట్లనుచుఁబలికె నతిమృదుఫణితిన్.

క. ఈమదిరావతితల్లియు, నామాతయుఁ దోడఁబుట్టినా రట్లగుటన్
భూమీశునాజ్ఞఁ బెండ్లికి, నే ముదమున వచ్చి కంటి నిచ్చట నిన్నున్.

వ. అని చెప్పిన నత్యంతసంతుష్టాంతరంగుండ నై మదిరావతీకల్యాణనిమిత్త
మదిరాపానమత్త పరిజనప్రతీహారద్వారపాలాదుల వంచించి వచ్చితి నని
చెప్పినమెప్పొంగుచు నీశ్రాద్ధ కదలి యిద్దఱము నన్మార్గుల(?)మై యింతులం
దడవికొని కాంతారమార్గంబున నరుగుదెంచి యిచ్చట దేవరం గాంచి కృ
తార్థుల మైతి మని చెప్పిన నద్భుతరసాయత్తచిత్తుం డయ్యెఁ దదనంతరంబ.

క. ఆనరనాయకుఁ డత్తఱి, నేనికవేఁటాడ దూర మేగి యొకమహా
కాననములోన దుర్గా, స్థానముఁ గని యచటఁ జేరఁ జనియెనునంతన్.

వసంతకునికథ.

క. పరమేశ్వరి కతిభక్తిని, నరబలి యొనరింప వచ్చినకిరాతులు ద
న్నరపాలునిఁ గని పట్టిన, నరులవిడిచి భీతిఁ గాననముఁ దూఱుటయున్.

క. బుధ్యధికుండు వసంతకు, వధ్యశిలాగ్రమునఁ గాంచి వసుధాధీశుం
డత్యానందుం డగుచున్, విధ్యనుకూలతకు నాత్మ వికసిల్లంగన్. ౧౩౮

క. తనమంత్రులుఁ దానును వా, హనములు వే డిగ్గి చేర నరిగి యతని బం
ధనము లెడలించి యాలిం,గనముల నొనరించియపుడుఘనమోదమునన్.

వ. అతండును దానును సముచితోపాయనంబు లిచ్చి దేవికి సాష్టాంగదండప్ర
ణామంబు లాచరించి శీతలతరుచ్ఛాయ నాసీనులై యుల్లాసంబున నతం
డపుడు దమవృత్తాంతం బెఱింగింపఁ దదనంతరంబ వసంతకుండు కరయు
గంబు మొగిచి మహీకాంతున కిట్లనియె. ౧౪౦

రూపిణికథ.

క. భూరమణ నిన్ను వెదకుచు, ఘోరాటవిలోనఁ దిరుగఁ గొందఱు చోరుల్
క్రూరత మీఱఁగ నొకబే, హారిధనంబు హరియింప నతఁ డాతురుఁడై.

క. మొఱవెట్టఁగ నావైశ్యుని, వెఱపంతయుఁ బాపి చోరవీరుల నెల్ల
న్నుఱుమాడి యాతఁ డెంతయు, వెఱఁగందఁగ సొమ్ములెల్ల వెసనొసఁగుటయున్.

వ. అత్యంతసంతోషంబున నతండు వినతుండై నన్ను బహువిధంబులం గొని
యాడి మదనోల్లాసం బనుతనపురంబునకుఁ దోకొనిపోయి యపారధనంబు
లిచ్చి సంభావించె నప్పురంబు బహువిధ వినోదాస్పదంబు. ౧౪౩

సీ. శుకుఁడైన నవ్వీటి జోటులఁ జూచిన భంగంబు నొందు దర్పకునిచేత
శివుఁడైన నప్పురిచెలువలఁ జూచిన మరు లొందు భావసంభవునిచేత
శరజన్ముఁడైన నప్పురికామినులఁ గన్న రాగాంధుఁ డగు రతిరాజుచేత
వరదుఁడైనను నన్నగరకాంతలను గన్న మదనాతురుండగు మదనుచేత
బ్రహ్మచర్యంబులకు నెల్లఁబాయుదెరువు,వివిధనియమంబులకు నెల్లవీడుకోల్పు
మహితభోగంబులకు నది మందిరంబు, ల... ... ... న్మథోల్లాసపురము.

సీ. హాటకహర్మ్యంబు లంగరేఁడులవారు* పరిచారికావళి భటచయంబు
స్మరబంధచిత్రము లంకినలమంచము ల్పరుపు గీరంబులుఁ బారువంబు

---

(1) ఈపద్యము మూఁడవయాశ్వాసములో నున్నదని- శబ్దరత్నాకరము.

లాలవట్టంబులుఁ గీలుబొమ్మలు మంచి పైఁడిపన్నాదులుఁ బట్టుతెరలు
నిలువుటద్దములు గంటల యుయ్యాలలు హంసతూలికపాన్పులు దోమతెరలు
సారమృగమదకర్పూరచందనములు, లలితచీనాంబరాదులు పోలుపుమిగిలి
చెలువుమీఱ మనోహరశ్రీల మెఱసి, యొప్పుదురు వారకామినులప్పురమున.

వ. ఇట్లు మనోహరం బై యొప్పు నప్పురంబుననుండి యొక్కనాఁడు దేవాల
యంబున కేఁగి రూపిణి యనునర్తకినృత్యంబు చూచుచుండ నయ్యంగన
నన్నుం గను గొని యంగజాయత్తచిత్త యై తనయనురక్తి చెప్పి నాపాల్కి
దూతికం బుత్తెంచిన నది ప్రార్థించి తోడ్కొనిపోవఁ దత్సదనంబునకుం జనిన
నది యనురాగంబున నాతోడి యిష్టోపభోగంబులం దగిలి, ౧౪౬

ఉ. మెచ్చును పీటిలోనఁ బెఱమిండల నెవ్వరిఁ దన్నుఁగోరి వే
యిచ్చెద మన్న నందికొననీ దొకయప్పుడుఁ దల్లితోడ నా
యిచ్చిన యీగి సెప్పికొను నెందును బాయుట కోర్వ దాత్మలో
నచ్చపలాక్షి నన్నుఁ బ్రియమారఁగఁ బొందినయంతనుండియున్. ౧౪౭

క. ఎడపక నాఁడున్నాఁటికిఁ, గడునూత్నము లైన రతులఁ గౌతుక మొదవం
బడఁతి యలరింప నెక్కుడఁ, బొడిచితె ప్రౌఢయని యింపు పొంపిరివోవన్.

వ. నిరంతరానుమోదంబున నున్నయవసరంబున, ౧౪౮

సీ. *జిత్తుల పట్టంబు జలధి మూటలపోతు పలుగాము డాకిని బందికత్తె
చెనుగు బక్కోతక త్తె చిక్కొంకి రక్కసి యోడిసి జూదరిక ... ...
... ... దినంబులు పోరిపోరి. ౧౫౦

క. ఈపగిదిఁ బోరియును నను, రూపిణిఁ బాపంగలేక క్రూరత నొకరే
పాపాత్మిక యది నాప్రా, ణాపాయ మొనర్పఁ దలఁచి యతిదౌష్ట్యమునన్.

క. రూపిణికి నాకుఁ జొక్కిడి, యాపాలఁ తుకఁ బాపి యిద్ద ఱతివలచేతన్
మోపించుకొనుచుఁ గొని చని, వే పాఱెడు నీటిలోన విడిచి యరిగినన్.

క. మోచుకొని యరుగునప్పుడు, చూచుచునుండియును నేను జొక్కుకతమునన్
లేచి చనలేక నదిలో, వైచిన నొకకొంతతడవు వఱద నరుగఁగన్. ౧౫౩

క. అంగంబు నీటిలోన ము, నింగినఁ జొక్కుడలుటయును నెరిఁబడి యేనుం
డంగ వఱదఁబడి యొకమూ, తంగముఁ డొక్క నను జేరె దైవవశమునన్.

* యాలిరొట్లు?

దనువు బ్రహ్మంబని తాఁ జెడు టింతె కాకది బ్రహ్మ మెన్నఁటికైన నగునె
దేహంబు నేనను తెలివి యవిద్యది సంసారహేతువై జనులఁ జెఱచు
సచ్చిదానందమయుఁ డను సత్యమైన
వస్తువనువాఁడు నినుఁ జేరవార్యగతిని, నన ఘ॥ ౯౨

శివధర్మవర్ధనశీలుఁడ వగునీవు శివధర్మవర్ధనశీలుఁ డగుట
పుణ్యజనావనస్ఫురణుఁడై తగునీవు పుణ్యజనావనాస్ఫురణుఁ డగుట
అరిదరకరుఁడుగా కలరుచుండెడు నీవు నరిదరకరుఁడవై యలరుచుంట
సంతతాశ్రితవిభీషణత గాంచని నీవు సంతతాశ్రితవిభీషణతఁ గాంచు
టద్భుతం బయి కనుపట్టె నౌర నేఁడు
తేఁడ వెట్టయినను ననువాఁడు గలఁడె, యనఘ॥ ౯౩

జ్యాకర్షణోద్యద్భుజాప్తి గల్గిననీకు జ్యాకర్షణోద్యద్భుజాప్తి తగదె
సంతతామోదకుజాప్తి గల్గిననీకు సంతతామోదకుజాప్తి తగదె
మేఘనాదప్రాప్తి మెచ్చుచుండెడినీకు మేఘనాదప్రాప్తి మెచ్చఁ దగదె
సంతతాహీనప్రసక్తత దగునీకు సంతతాహీనప్రసక్తి తగదె
జగతిఁ దలపోయ నని సర్వజనములెన్న
వెలసితివి బళి సత్క్రియా కలిత విభవ, యనఘ॥ ౯౪

ఘననీలముల నేలఁగల లీలగలమేని డాలువాఁ డరులఁ బోఁద్రోలువాఁడు
బలువెక్కసపురక్కసులఁ జెక్కఁగలవాలుగలుగువాఁడవనిపై వెలుఁగువాఁడు
చెలిగోరి నలిమీఱి వెలిఁబాఱి మలఁజేరి పోవువాఁ డమరులఁ బ్రోవువాఁడు
తనుగప్పుకొన నొప్పుగను గొప్పబంగరు వలువవాఁడుడివోని చెలువవాఁడు
వీరశృంగారరసము లాకారమూని
నటులనుండెడి వాఁడు నన్నరయుఁగాత, యనఘ॥ ౯౫

నినుఁబోలు దొర లోకమున లేఁడు నీవంటి దేవదేవుండు నుతింప లేఁడు
కులరూప వితరణగుణముల పురుషుల దృష్టి చిత్తముల హరించినట్టి
వాఁడవు మఱి దొడ్డవాఁడవు సిరులిచ్చువాఁడ వన్నిటను బల్ ప్రోడ వెన్నఁ
దరమె నీగాంభీర్యధైర్యవీర్యస్థైర్య వినయాదిగుణముల విశ్వమందు
శేషునకునైన మఱియు నశేషనిగమ,
భాషునకునైన జగతిలోపల మహాత్మ, యనఘ॥ ౯౬

హరికుమారుని బట్టి హరికుమారుని గొట్టి హరికుమారుని వని కనిచినావు
ఖరకరాన్వయుఁడవై ఖరకరీంద్రుని ఖరసఖరాయుధుని మాఁడ్కి నఱకినావు

కమలాప్తుఁడై పూని కమలాప్తుపై వహ్నికమలాప్తశరములఁ గప్పినావు
శేషుఁడవయ్యు నశేషలోకంబులు శేషునితలలపైఁ జేర్చినావు
ఏమిచెప్పుదు నీమహాహీనచర్య
లార్యులకుఁగాక యితరులకగునె తెలియ, ననఘ॥ ౯౭

మునుశుక్తిఁగని వెండి యని భ్రాంతిచేఁ జని పనిఁబూని కైకొనఁబాఱినట్లు
నిండి బయల్వారు నెండమావులఁ గని వారిపూరం బని చేరినట్లు
తనముందుఁ బడియున్న త్రాడు నెంతయుఁ జూచి పామటంచని భీతిఁబఱచినట్లు
పిండిఁ గల్పిన నీళ్ళు దండనుండఁగఁ జూచి పారి క్షీరమని త్రావఁబూనినట్లు
దేవదేవుఁడ వని నిన్నుఁ దెలియ కన్య
దేవతలఁ జేరఁబోదు రీనీరమతులు, అనఘ॥ ౯౮

దేహమస్థిర మని తెలిసి దేహముమీఁద మోహంబు విడువక మూర్ఖుఁ డగుచు
నాయు వల్పంబని యరసి యాయువుమీఁదియాసఁ బోనాడక యజ్ఞుఁడగుచు
సారసంపదలెల్ల జలబుద్బుదము లని పరిహరింపఁగ లేక బద్ధుఁడగుచు
సంసార మత్యంతహింసాకరం బని తొలఁగఁజాలక లోభకలితుఁడగుచు
నరుఁడు మునుఁగుచుఁ దేలుచు ధరణినుండి
కడకు నరకంబుఁ జేరు నీకరుణలేక, యన॥ ౯౯

త్రిభువనోద్వేజకప్రభుతఁ బూనిన రావణాసురు నని నేర్చి వాసవాది
దేవతల్ నుతియింప దివ్యకోదండంబు వామహస్తంబున వసుధమీఁద
నిల్పి నిల్చుక మఱి నిరుపమేతరహస్తమున నొక్కశరమును మొనసిపూని
త్రిప్పుచు నారక్తదీప్తలోచనుఁడవై శరదారితాంగనిస్ఫురదమేయ
రక్తసంసిక్తుఁడై మోక్షీరవులమాడ్కి, వెల్గు శ్రీవీరరాముఁడవీవకావె, యన॥

కల్పవృక్షచ్ఛాయఁ గాంచననవరత్నసింహాసనమున నాసీనుఁ డగుచు
వామాంగమునను సీతామహాదేవియు జలదసంగతతటిత్సరణి వెలుఁగ
గస్త్యపాగస్త్యమార్కండేయకౌశికముఖ్యమానులు శాస్త్రములను దెల్పఁ
బరమభక్తుఁడయిన పవనాత్మజునకుఁ దత్త్వోపదేశముఁ జేయుచుచిత్రఫణితిఁ
బ్రేమమీఱఁగఁ బట్టాభిరాముఁ డగుచు
నవని వెలుఁగొందు నిన్ను నేనాశ్రయింతు, నన॥ ౬౧

అంభోధిమథన దివ్యాస్త్రనిర్జితనిర్జరారాతిచయ విజయాభిధాన
దానతర్పితవిప్రతతిసమర్పితమహాశీర్వాదలబ్ధవిశేషవిభవ

భవసమర్చితపాద భవవారివహపాలితాఘకృన్మనుజ మహానుభావ
భావజాభాంగ సంభావనీయచరిత్ర మిత్రవంశాంభోజ మిత్రరూప
నేత్రసౌందర్యజితపద్మగాత్ర కలిత,కనకమయనేత్రకరధృతకప్రవేత్ర,యనఘ॥
సీతామనోహరాశ్రితభక్తమందార శూరవంశోద్ధార శుభవిహార
హారకేయూరముద్రాదిభూషణభూషితావయవానంత శేవకాప్త
యాప్తాఖిలాశాంతరాధిపత్యాపత్యభూతసత్కుశలవ పూతచరిత
చరితమహావ్రత సరిదధీశవిహారమందిర సుందర వందనీయ
వందివందితగుణగణ నందితార్థి,బృందబృందావనాగతానందసుకర, యన॥
నిర్గుణనిరపాయ నిర్లేపనిరవద్య నిస్సంగ నిర్మోహ నిత్యసత్య
చిన్మయ చిద్రూప చిత్సేవ్య చిద్భాశ చిదచిదాత్మక యోగిచింత్య మహిమ
దద్వాచ్య తద్భేద్య తద్భోజ్య తత్సాధ్య తత్త్వవినిశ్చిత తత్త్వగమ్య
పరమతేజోమయ పరిహృతామయ మహాద్వంద్వ నిర్ద్వంద్వ పదప్రదేయ
హేయసంసారనిస్తారహేతుభూత, పాదపంకజ సర్వసంపద్విధేయ, యన॥
నారాయణానంత నరసింహ వామన దామోదరాచ్యుత కామపాల
కృష్ణహృషీకేశ కేశవ పరమాత్మ వాసుదేవ ముకుంద వారిజాక్ష
పక్షీంద్రవాహన రక్షితత్రిభువన వనవాసవాసవవర్ణితాంఘ్రి
వల్లవపల్లవీప్రాణేశ పరమేశ యోగిహృద్ధ్యేయ వియోగయోగ
భోగదూరాచలాఖండపుణ్యమూర్తి,సకలదిక్పాలితామేయసరసకీర్తి,యన॥
హారమందారడిండీరకర్పూరగోక్షీరనీహారశతారకాశ
తారకహారహీరశారదనీరదాహీంద్రసితాంభోజచంద్రచంద్రి
కామరతురగవాంసైరావతామృతశారదాభాపగాశంఖకుంద
కల్పకకలశాబ్ధికామపాలమహోక్ష తార్క్ష్యాగవాబ్జజతనయసముద
యాచ్ఛకీర్తిప్రపూరితాజాండభాండ,చండకోదండమండితోద్దండపాణి,యన॥
మంగళంబులకెల్ల మంగళంబైయుండు నీనామధేయంబు నిరతమందుఁ
బరలోకమున కేగుపాంథుల కీనామధేయంబు దివ్యపాథేయగ్రంథి
ధర్మవృక్షములకిద్ధ రిపై నీనామ ధేయంబు బీజమై తేజరిల్లుఁ
గామితార్థములెల్లఁ గలిగింప నీనామధేయంబు ఘనకామధేనువౌర
(సరస)నీనామ మత్యంత సౌఖ్యసమితి, దాయకంబగుధీరసంతతులకెల్ల, నన॥
శ్రీరామనామంబు కోరి పఠించిన బ్రహ్మహత్యాది పాపములుగ్రుంగు
శ్రీరామనామంబు కోరి పఠించినఁ దాపత్రయంబులు దారిపోవు

శ్రీరామనామంబు కోరిపఠించిన దుష్టగ్రహంబులు తొలఁగిపోవు
శ్రీరామనామంబు కోరిపఠించిన దారిద్ర్యదుఃఖము తొలఁగిపోవుఁ
గాన శ్రీరామనామంబు మానవులకు
సకలసౌఖ్యప్రదంబునై జగతి వెలయు, నన॥ ౬౮

నినుఁ జేరుకొని ముక్తిఁ గనియెద నంటినా నానాలుకా పనిఁ బూనలేదు
నీరూపుఁగని ముక్తి నెనసెద నంటినా నాకన్నుఁగవ దగ నాసగొనదు
నీకథల్విని ముక్తి నెనసెద నంటినా నాకర్ణములు వినరాక మరలు
నీపూజచే ముక్తిఁ బ్రాపింతు నంటినా నాకరంబులు దాని నాటనియవు
ఏమిసేయుదు నావశమేమిసాగ, నబలుఁ డనుగాన రక్షింపుమరసి నన్ను, నన॥

శిరముపై ధగధగ మెఱయు కిరీటంబు కంఠసీమను మణి కౌస్తుభంబు
కరముల నవరత్నకంకణవ్రాతంబు లత్యుచ్చభుజముల నంగదములు
నంగుళంబులయందు నంగుళీయకములు శ్రోణిస్థలిని హేమశ్రోణిసూత్ర
మంఘ్రియుగ్మంబున నమల మంజీరమ్ము లంగమ్మునందు హేమాంబరమ్ము
నెంచిమదిలోననీకునర్పించిమించి, చాలముదమందుచుందునిన్నోలిఁజూచి॥ యన॥

శ్రీరామ నీనామపారాయణముసేయువారికి భవభవభయము లుడుగు
శ్రీరామ నీనామపారాయణముసేయువారియఘంబు లాఱుచుండు
శ్రీరామ నీనామపారాయణముసేయువారి కింపైనసంపద లుగలుగు
శ్రీరామ నీనామపారాయణముసేయువారికి నీపాదభక్తిగలుగు
నంతఁగడతేఱివాఁడు దేహాంతమందు, నీపురంబందువసియించు నిన్నుఁ బొందు॥

వేదశాస్త్రాభ్యాసవిధి విసర్జనచేసి నిత్యనైమిత్తికకృత్య మెడలి
స్వాచారములు మాని వాచింపఁగారాని వాక్యములుప్పలుచు వర్జనీయ
వస్తువు ల్విడువక నైర మూరక కొనితెచ్చుచుఁ దముఁదామె మెచ్చుకొనుచు
వంచించి పరులద్రవ్యంబులార్జించుచుఁ గులహీనులనుగోరి కొలుచుకొనుచుఁ
బాపములు చేయుచుందురీప్రజలువారి, నెల్లఁబ్రోచెదో కడకది నీకె తెలియు॥

శీతభీతి దొలంగి ప్రాతర్జలంబులఁ గాయశుద్ధికి మునుఁగంగ లేదు
చపలచిత్తతమాని జపమాలలనుబూని తిన్నగా నీనామ మెన్నలేదు
నిష్ఠఁబోనాడక నిలుకడగా నుండి పెద్దల నీకథల్ వినఁగలేదు
భక్తితప్పింపక పరమార్థమునఁ దెచ్చి యెంచి నిన్నుబ్బలఁ బూజింపలేదు
ఏమియెఱుఁగనిమందుఁడ నెల్ల నన్నుఁ, బతితపావనప్రోచెదో గతులొసంగి, యన॥

అంగనాలింగనసంగమంబులు మహామంగళంబు లటంచు మదిఁదలంచుఁ
గరిరథాశ్వాందోళికానుగాదులు మహాసౌఖ్యదంబులటంచు సంభ్రమించుఁ
గాంచననవరత్నసంచయంబులు మహాభోగాస్పదములంచు బుద్ధినెంచుఁ
జందనతాంబూలమందారదామాదు లందంబు లని మేనియందు నించు
నింతె కాని నీదేహమంతయుఁ, మంటిపాలని తెలిసినిన్నంటఁ డెందు,నన॥
ఘనకేశికచభారగరిమఁ గాంచియు మోహఘోరాంధకారమగ్నుండుగాక
చపలేక్షణానేత్రజలజంబు లరసియుఁ జంచలచిత్తుఁడై మించిపోక
చంద్రాననాముఖచంద్ర నీక్షించియు వెలవెలపాటుతోఁ గలఁతవడక
గగనమధ్యామధ్యగతి నిరీక్షించియు జీవితసందేహభావమంద
కధికదృఢచిత్తుఁడై నిన్ను నాత్మనిలిపి, భజనసేయునరుండు నీపదముఁ జెందు,నన॥
అంగనాలింగనసంగమాదుల నాసఁజెంది కామాకులచిత్తుఁ డగుచు
దేశదేశంబులఁ దిరుగుచుఁ దినరానిలిండ్లకు లోకువై తినఁగఁ జనుచుఁ
జేయనిపనులెల్లఁ జేయుచుఁ గులహీననరనాథులను గొల్వఁ బయవులికుచుఁ
గల్లమాటలు పల్కు చెల్లవారలఁ జేరి యాచించుచును గష్ట మనుభవించుఁ
గానిచీయిది కోఁతనిపూనిదాని, విడిచి నిను జేరఁగోరఁడిప్పుడని జనుఁడు,నన॥
అజ్ఞానధారుణి నతితీక్ష్ణవిజ్ఞానకుంతాయుధంబుచేఁ గోరితవ్వి
కామాదివైరుల ఖరతరవైరాగ్యనామాసిచేఁ ద్రుంచి నాల్గుదెసల
బలిచల్లి మోహాహి నెలమినీమంత్రంబుచేఁ గట్టి పడవైచి జోకమీఱ
నాశాపిశాచిని నందుండకుండ నీయంత్రంబుఁజూపించి యవలికనిపి
భక్తిదివ్యాంజనమునేత్రపాళినలఁది, కడఁగి రామనిధానంబుఁ గనఁగవలయు॥
శ్రీరామనామంబు చేతిచింతామణి శ్రీరామనామంబు సిద్ధఘుటిక
రామనామము గృహారామకల్పకశాఖ రామనామము భక్తకామధేను
రావణారిచరిత్ర కేవలామృతధార రావణారిచరిత్ర పావనంబు
దశరథాత్మజుసేవ దగు పెన్నిధానంబు దశరథాత్మజుసేవ తాపహరము
మనుజులకునెల్లఁ గావున మానకతని, నేమమునఁగొల్చువారల కేమికొదవ॥
శ్రీరామనామంబు కోరిపఠింపని నోరుగా దది పెద్దభేరిగాని
శ్రీరామనామంబు కోరిలిఖింపని కరముగా దది ఘోరశరముగాని
శ్రీరామనామంబు కోరియాలింపని చెవులుగా వవి కొండగవులుగాని
శ్రీరామపదములు చేరిక మ్రొక్కని మేను మేనుగాదది యెండుమ్రానుగాని
రామమూర్తిని బూజింప రానివాని, పుట్టు గాదది చీమలపుట్టగాని, యన॥

మంత్రంబులకు మూలమంత్రమై శ్రీరామమంత్రంబు జగతిలో మహిమకెక్క
బీజంబులకు నాదిబీజమై శ్రీరామబీజంబు ధరణిలోఁ దేజమందు
సూక్తంబులకుముఖ్యసూక్తమై శ్రీరామసూక్తంబుధాత్రిలోశుభముగాంచు
వేదంబులకు ముఖ్యవేదమై శ్రీరామవేదంబు ధరణిలో వెలయుచుండు
మహిని శ్రీరామతత్త్వసమానమైన, తత్త్వమింక లేదుపరమసద్గతులొసంగ॥
శ్రీరామ యని భుజించినమాత్ర నన్నంబు పరమపవిత్రమై పాప ముడుపు
శ్రీరామ యని రచించిన కార్యజాతంబు సఫలమై తగమహాసౌఖ్యమొసఁగు
శ్రీరామ యని వచించిన వాక్యవర్గంబు నిహపరప్రదమునై యింపునింపు
శ్రీరామ యని జపించిన జపవ్రాతంబు నక్షయఫలదమై యతిశయిల్లు
రామరామయటంచని నేమమలరఁ, జేరిపాయింప సర్వార్థసిద్ధియగును,నన॥
ఆసన్నమైన దివ్యాన్నంబు విడనాడి తిరిపెపుఁగూటికై తిరిగినట్లు
తృషితుఁడై జాహ్నవీతీర్థంబుఁ బోనాడి బావినీరమ్ముఁ ద్రావఁగాఁ బఱచినట్లు
పెరటిలో పలి కల్పవృక్షంబు నశుగక మును లోభినడుగఁగాఁ జనినయట్లు
కల్పితతూలికాతల్పంబు వర్జించి ముండ్లపైఁ బవళింపఁ బోయినట్లు
ఖలులు సర్వేశ్వరుని నిన్నుఁగొలువ కన్య
దేవతలఁ గొల్వఁబోదురు తెలివిలేక, యన॥ ౮౨
దశరథమూలకంద ప్రసూతంబునై కైకయీసుతకాండ కలితమగుచు
సౌమిత్రివిస్తృతశాఖాయుతంబునై భూరివానరపత్రపూర్ణమగుచు
వాల్మీకిమునికావ్యవారివర్ధితమునై రావణానుజసుమభ్రాజి యగుచు
సీతాతనూలతాశ్రితమునై పవమాన తనయఫలాఢ్యమై ధరణి వెలయు
రామకల్పద్రుమంబు నేఁగామహరయఁ, జేరికొలిచెద సర్వార్థసిద్ధికొఱకు,నన॥
శివధనుర్భంగంబుచేసినప్పుడు మహీపతులెన్నఁదగు మహాద్భుతరసంబు
తండ్రియానతిఁగొని దండకాటవిఁ జేరనరుగునప్పుడు కరుణారసంబు
తనుబెండ్లియాడుమంచనుశూర్పణఖమోముసరసిమాటాడు చో హాస్యరసము
ఖరదూషణాదిరాక్షసులతోడుత రణరంగంబుఁ జేయుచో రౌద్రరసము
గానిపింపంగ జగతిలో ఘనచరిత్ర, నిలిపిభక్తులరక్షింపఁదలఁచితౌర,యన॥
పట్టాభిషేకసంపదఁబూని సీత నంకముఁ జేర్చునపుడు శృంగారరసము
మూలబలంబు నిర్మూలంబుఁజేయుచు విలుఁబూనునప్పుడు వీరరసము
కండలు మొండెముల్ నిండనెత్తురుచేర్లు పాఱించునపుడు బీభత్సరసము

వారాశిఁజేరి దర్భలమీఁద శయనించు సమయంబునందున శాంతరసము
గానుపింపంగ జగతిలో మానవావ, తారమందితివార సీతావిహార, యన॥
మునువిరాధుఁడు సీతఁ గొనిపోవఁగని దీనగతిఁ బూన నీకేమికారణంబు
అలరావణుఁడు సీత నపహరించెనటంచుఁ బలవింప నీకేమి పామరంబు
జనకజకొఱకునై కని లోకములనెల్లఁ గాల్పఁబూనుట దెంత కఠినవృత్తి
మాయామృగమువెంట మమతచేఁబఱువెత్తు చరుగ నీకేమంత యజ్ఞతాప్తి
సర్వలోకేశ్వరుండవై సాక్షివగుచుఁ, జన్మయానందమూర్తివై చెలఁగునీకు॥
శీతలచ్ఛాయావిశిష్టసద్వనముల నతిభక్తితో వేసినట్టివారు
వాపికూపతటాకరూపధర్మంబుల ననుదినం బొనరించునట్టివారు
క్షుత్పిపాసితార్థిసత్కుక్షిప్రపూర్తిగా నన్నదానము చేసినట్టివారు
పరమమహాపాపపటలంబు విరియింపఁ దీర్థయాత్రారతిఁ దిరుగువారుఁ
గోరిపొందఁగరానియీగురుపదంబు,నీపదధ్యానమునఁబొందునిపుణుఁడిందు॥
తొలియుద్ధమున మహాబలముతో రథమెక్కి రావణాసురుఁడు విభ్రాజితముగఁ
జనుదెంచి వానరసైన్యంబుపై ఘోరశరములు వర్షించి చక్కుపఱిచి
లక్ష్మణు నని నొంచి లఘుగతి నేతేర హనుమంతునెక్కి నీవాగ్రహమున
విరథుని గావించి వెంబడిఁ బడికిరీటంబులుఁ బడనేసి యంబరంబు
గాఁడఁగానేసి రౌద్రవిక్రమవిహార, కలననడరినవేళ నిన్గనఁదరంబె, యన॥
కుంభకర్ణుని రణకుంభిని గుంభిని సంరంభమున హరిచంపినట్లు
మకరాక్షు శరభగ్నమకరాక్షు పక్షీంద్రుఁ డక్షీణగతి నహి నణఁచినట్లు
అగ్నివర్ణుని బరుషాగ్నివర్ణశరాళి నగ్నివర్ణము శరంబార్చినట్లు
రావణు భువనవిద్రావణు నద్రీంద్రు నద్ర్యరియసి తెగటార్చినట్లు
నెలమిఁదెగటార్చి విజయలక్ష్మీవివాహ, మంగళముఁబొందితౌరణరంగమందు
ననఘకర్ణాట తేరపావననరేంద్ర, రమ్యగుణసాంద్ర దశరథరామచంద్ర. ౮౫
తనమహావిద్యచేఁ దాఁగప్పఁబడి తన్నుఁ దానెఱుంగఁడు తన్నుఁ దానెఱింగి
యుండిన సీతకై దండకాటవిలోనఁ బలవించునా మఱి పరువులెత్తి
పలవించ నెందుకుఁ బదుగురితో సాటిగాఁగ దేవుండెట్లు గాఁగలండు
రాముఁ డంచని కొండ జేమఱి యీరీతిఁదా మవిద్యావ్యాప్తిఁ దగిలిమిగులఁ
బల్లుచుండురు పల్లినఁ బల్లనిమ్ము, పల్లినందునసీకేమిచుల్లఁదనము,అన॥
నీరూపసౌందర్య మారూఢిభావించుపంచాస్త్రవైరి యేర్పడ నెఱుంగు
నీపేరు సొరుచి నిరవధి జపియించు మంచుగుబ్బలిపట్టి మది నెఱుంగు

కాంచనమాలికాకలితతురంగసంగతమహారథముపై వితతహేమ
రత్నభూషాంబరరాజితమూర్తివై కూర్చుండి భరతుఁడు గొడుగు రావ
ణానుజశత్రుఘ్ను లానిచామరములు సుగ్రీవుఁడును గుంచె చొచ్చిపట్టి
విసురుచుండఁగ హరివీరులు తురగవారణయానులై వెంట రాగవాద్య
ములను మ్రోయంగ సాకేతపురమునందు
వచ్చుచోఁ జూడవలదె నీప్రభుత భళిర, యనఘ॥ ౯౭

జాతినీతులుమాని చనరాని యువతులఁ బొందిచేసినపాప మొందకుండ
గురువిప్రమానిసత్పురుజులఁ జెలరేఁగి నిందచేసినపాప మొందకుండఁ
దెలియ కజ్ఞానసంకలితుఁడై నీసేవ పొంది చేయని పాపమొందకుండ
దుష్ప్రతిగ్రహమహాదురితాన్నములు దిని ముందుచేసినపాప మొందకుండ
నన్నుఁగాపాడిరక్షించు నన్నుతాంగ,పతితపావన లక్ష్మీశపరమపురుష,యన॥
నీపాదములమీఁద నిశ్చలతరభక్తి నీభక్తజనులతో నిరతసక్తి
నీకథాశ్రవణాభినిరతి నీమూర్తిసందర్శనంబునను నిత్యప్రపత్తి
నీనామజపమున మానని వాగ్వృత్తి నీగుణంబుల నెన్న నిబిడరక్తి
నీసేవయొనరింప నిరుపమ మగుశక్తి నిన్నువర్ణనసేయ నిపుణసూక్తి
కలిగియుండఁగ నాకు నిక్కముగ వరము
కరుణతో నిచ్చి రక్షించు సరసిజాక్ష, యనఘకర్ణాట॥ ౯౯

శ్రీరమాశ్రితవక్ష సేవకావనదీక్ష మత్తారికులశిక్ష మహావిరక్ష
రాజీవదళనేత్ర రమణీయతరగాత్ర కారుణ్యరసపాత్ర కాంతిమిత్ర
సీతాకళత్ర విస్తీర్ణాసితచ్ఛత్ర కాశ్యపమునిగోత్ర ఘనచరిత్ర
కపటనాటకసూత్ర కల్పితబహుచిత్ర కవితాకృతిస్తోత్ర కనకవేత్ర
దనుజకులజైత్ర వర్ధితధర్మసత్ర, పాపలతికాలవిత్ర సత్పార్థమిత్ర
యనఘకర్ణాట తేరపావనన రేంద్ర, రమ్యగుణసాంద్ర దశరథరామచంద్ర॥
అనియిట్లు సకలలోకాధీశ్వరుని పేర వితతాగమాంతసన్నుతుని పేర
నురుతరకర్ణాటవరవంశసంభవుఁడైన యుళ్ళక్కియంచ నెడువాని
తిమ్ముఁడఁ గామాక్షితాయి పెంచినవాఁడఁ జిరవిప్రపాదసంసేవనాప
యాతకల్మషుఁడఁ దేరాభిధానుఁడ నన్ను రక్షింపుమనుచు శ్రీరామమూర్తి
కంకితంబుగ శతక మియ్యదనఁ జెప్పి, యొప్పగించితిఁ గైకొమ్ము...
అనఘకర్ణాట తేరపావనన రేంద్ర,రమ్యగుణసాంద్ర దశరథరామచంద్ర.౧౦౧

సుబ్రహ్మణ్యశతకము.

— । బృహత్తటాకం నాగశాస్త్రికృతము । —

సీసపద్యములు.

శ్రీకంఠవరపుత్ర శృంగారతరగాత్ర సన్నుతిస్తుతిపాత్ర జలజనేత్ర
వల్లీమనోహర వాహీకృతమయూర యఖిలలోకాధార యరివిదార
దేవసేనాలోల దివిజసన్నుతశీల కుధరజాబాల సద్గుణ విశాల
భానుకోటిప్రతాప బ్రహ్మణ్యవరరూప యమరసేనాటోప యహికలాప
నీదు పేరింట శతకంబు నేర్చినటులు, విన్నవించెద వినవయ్య వేడ్కమీఱ
శూరసంహార కిరిగిరిసుఖవిహార, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ. ౧

సంతతమ్మును నిన్ను సంస్మరించుచు భూమి సంచరించెడువాఁడె సజ్జనుండు
నీపదాంభోజముల్ నిర్లజ్జుఁడై సదా భజనచేసెడువాఁడె భాగవతుఁడు
నిర్మలచిత్తుఁడై నిన్ను సేవించుచు ధర నుండువాఁడె పో ధన్యుఁ డరయ
సకలచరాచర సంవాసియౌ నిన్నుఁ బూజసేసెడువాఁడె పుణ్యపరుఁడు
వీను లలరంగ నీనామగానరసము, విని సుఖించెడువాఁడె వివేకఘనుఁడు,
శూరసంహార కిరిగిరిసుఖవిహార, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ.

మంచు కోర్వనివాఁడు మార్తాండుఁ గనినట్లు ఘనరోగి ధన్వంత్రి గాంచినట్లు
క్షుద్బాధితుఁడు దివ్యసుధ గన్గొనినయట్లు కడు దరిద్రుఁడు నిధిఁ బడసినట్లు
జడమధ్యగతునకు నుడువ మబ్బినయట్లు ధరఁ దపస్వికి సిద్ధి దొరకినట్లు
తిమిరావృతుఁడు మంచి దివ్వెఁ జూచినయట్లు శిశువు తల్లినిఁ జూచి చెలఁగినట్లు
నిన్నుఁ గనుఁగొంటి శుభములు నిండఁ గంటి
భూరిదారిద్ర్యభూతంబు పాఱఁగంటి, శూరసంహార. 3

పట్టింటిలో నుండు నవ్యనిక్షేపంబు గానక యాచించువానికరణి
నమృత ముపేక్షించి యౌషధకాంక్షి యై వనమూలికల కేగువానిపోల్కిఁ
గల్పకంబులఁ బాసి కాంతారములలోను దుమ్మచెట్లను బోయి నమ్మురీతి
భాగీరథిని వీడి పల్వలోదకముల వెదకి గ్రుంకులు వెట్టు వెఱ్ఱిమాడ్కి
నిన్ను నేమఱి మూఢుఁడై యన్యసురలఁ
గొలువఁ బోవుట వ్యర్థంబు కువలయమున, శూరసంహార. ౪

సమమైన జనులతోఁ జౌకనసేయక కుజనసేవారతిఁ గోరనీక
దారిద్ర్యబాధచేఁ దడఁబడనీయక ఋణసంకులంబుల మునుఁగనీక
శూలాదిరోగముల్ సుడివెట్టనీయక నీచకర్మంబులు తోఁచనీక
నీపాదముల భక్తి నెన్ని నేమఱనీక కాలకింకరులచేపాలుగాక
దేవనీదివ్యకరుణార్ద్రదృష్టిఁజూచి, కాచిరక్షించు నన్ను శంకరకుమార
శూరసంహార కిరిగిరిసుఖవిహార, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ. ౫
తాపత్రయాములు తగిలించుకొన్నవి వరద సుబ్రహ్మణ్య కరుణఁజూడు
దారిద్ర్యభూతంబు తల్లడఁబెట్టెని వరద సుబ్రహ్మణ్య కరుణఁజూడు
అప్పులవారెల్ల నొప్పింపఁజూతురు వరద సుబ్రహ్మణ్య కరుణఁజూడు
శూలాదిరోగముల్ స్రుక్కంగఁజేయును వరద సుబ్రహ్మణ్య కరుణఁజూడు
ఇట్టివేళల నన్ను పేక్షింపఁ దగదు, గరిమరక్షించునన్నుశంకరకుమార, శూ.
పుట్టినప్పుడె నభోభూభాగములఁబట్టి తాళంబువేయఁగఁ దలఁచినావు
కరగతశక్తిచేఁ గ్రౌంచభూమీధరంబునను గవాక్షిక పొడిచినావు
సప్తమాతృకలను సమరరంగంబున దట్టించి మట్టుగాఁ బెట్టినావు
అలకృత్తికాదుల నమరావతీపురంబునను శాశ్వతముగ నునిచినావు
నిన్ను మొఱవెట్టు నీభక్తనికరములను
దురితములఁగొట్టి ప్రోచుట దుర్ఘటంబొ, శూర. ౭
పూలమాలికలు వేవేలు పైఁదాల్చిన దేవుం డనుచు నిన్నుఁ దెలియలేరు
భువజీవరత్నభూషణరాజి గల్గినఁ బ్రభుఁడటంచును నిన్నుఁ (బట్ట) లేరు
ఖ్యాతిఁ బీతాంబరవ్రాతశోభితుఁడైన నీశ్వరుం డనుచు నిన్నెఱుఁగలేరు
మేళవాద్యము లెంతకోలాహలం బైన దిక్కు నీవని వచ్చి మ్రొక్కలేరు
భక్తజనముల పరితాపబాధ మాన్చి
యభయమొసఁగిన నిను దేవుఁ డంత్రుగాని, శూర. ౮
వేలాయుధంబు నేవేళఁ బూనఁగనేల సకలరక్షకుఁడైన స్వామినాథ
వన్నెమీఱుమయూరవాహన మేమిటి కన్నిటవెలసిన హరకుమార
కరమున నేవేళఁ గరవాల మది యేల పరిపంథి యెవ్వఁడు భవవిదూర
యీకుక్కుటధ్వజమేల ......నిఖిలలోకంబుల నెగడినావు
ఇన్నిబిరుదులు బిరుదు గా వెల్లఁబ్రోవ్వఁ, గరుణ భక్తులరక్షించుబిరుదుగాని
శూరసంహార కిరిగిరి సుఖవిహార, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ. ౯

ఇరుకరంబులు గలనరుని వేఁడినయంత వెలవద్దని చేయివేయుఁగాని
యొక్కపూఁటకు బత్త్య మున్న వానిని వేఁడఁ గలకొద్దిఁ గొమ్మని పలుకుఁగాని
రెండుకన్నులు గల్గియుండువాఁడైనను గరుణించు భృత్యులఁ గాంక్షతోడ
నిరుచెవుల్ బధిరుఁడౌపురుషుఁడైనను జనుల్ మొఱపెట్టుటేమని మొనసివినును
అనిన నీరాఱుకరములు ధనముఁగనులుఁ, జెవులుగలిగియుభక్తులు చేరినిన్నుఁ
జాల మొఱవెట్టవినరాదెయాలకించి, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ.

శ్రీకంఠసుతుఁడను ఖ్యాతి గావలెనంటె దుర్జనంబులఁ బొడ్చి ద్రోయవలయు
శక్తిధరుండను సూక్తి రావలెనంటె నిశ్చయాత్మలఁ జేరనీయవలయు
శూరసంహారుఁ డన్పేరు కావలె నంటె నీచవర్గంబులఁ బీఁచమణఁచు
బ్రహ్మణ్యమూర్తివై ప్రబలఁ గోరితివంటె భూసురవ్రాతంబుఁ బ్రోవు మిపుడె
నాఁడు చేసినపనులు కాఁజాచి యగునె, నేఁడు చేసిన నీపేరు నెగడుఁగాక, సు.

నీతల్లి చక్రాఁతికూఁతురై దయలేక మగని దేహంబును సగముచేసె
నీతండ్రి యేపాటి నీతిజ్ఞుఁ డందును పట్టణంబులు గాల్చి ప్రబలినాఁడు
నీయన్న యెంతటి నిర్మలుం డందును ఘనకాంక్షఁ గ్రోవలు కాచినాఁడు
నీమేనమామ యేలిజమువాఁ డందునా కొంచెమై కపుల యాచించినాఁడు
వారివలెఁ గాక నీవైన వసుధలోన, నాశ్రయించినభక్తుల నాదరించి
మంచివాఁడని పేరు కల్పించుకొమ్ము, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ.

తల్లి రాజ్యముచేసి ధర్మవర్ధనియని జనముచేతను జాల వినుతికెక్కెఁ
దండ్రి సర్వజ్ఞుఁడై ధర రాజశేఖరుం డనుచు వేదములచే నతిశయిల్లె
సోదరుం డాశ్రితసుధకారియై సర్వజనులచే నగ్రపూజలను గాంచె
వరదుఁడై సద్భక్తవత్సలుండయి మామ శరణుఁ జెందినవారిఁ గరుణఁగాచె
వారికన్నను మిక్కిలి వసుధలోన, నాశ్రయించిన భక్తులనాదరించి
మంచివాఁ డనుపేరు గల్పించుకొమ్ము, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ.

సురరాజు మెచ్చి కూఁతురు నిచ్చె నంచును గర్వభూయిష్ఠంబు గాంచినావొ
...శిగొట్టి చెఱదెచ్చినానని గర్వభూయిష్ఠంబు గాంచినావొ
క్రౌంచపర్వతము భేదించినానని మించి గర్వభూయిష్ఠంబు గాంచినావొ
...యికి మేనల్లుఁడైతి నటంచు గర్వభూయిష్ఠంబు గాంచినావొ
ధాలుఁడైతేని గర్వంబు కరుణఁజూచిన సొమ్మేమిపోయె(?) సు. గర్వ

శూరతారక వైరి వీరులఁద్రుంచిన గర్వంబుచేత నేకాంత మగుటో
భువనంబులకును బ్రభువును దానని యెంచి గర్వంబుచేత నేకాంతమగుటో
భక్తసందోహంబు కడులోభమునను నేకాంత మగుటో
దేవసేనాలతన్వితో వేడుకలు మీఱి మంతనంబాడ నేకాంత మగుటో
...రాంగనఁ జెఱవట్టి, గరిమ సంతసమాడ నేకాంతమగుటో
యింత మొఱవెట్టఁగాను నేకాంతమేమి, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ.
...కుండని కావా దిక్పతుల్ నిన్ను సేవింపలేదో
బహుమహామహిమచేఁ బ్రౌఢి మించఁగలేదో బ్రహ్మభవించిన...
...కోటి దోశ్శక్తిఖండించి విబుధుల ముదము గావింపలేదో
శిష్టకోటికి నెల్ల నిష్టదైవము గావో భక్తుల
...స్వామినాథ, కావకుండిన జనులకు గతియిఁకేమి, శూ. ౧౩
వేళవేళకు మ్లేచ్ఛపాలిపై
వసుధలోదుష్టార్థవర్తుల నఱకఁగఁ జేతఁగాకన్ను జేతహేతియేల
దుష్టకష్టులనెల్లఁ దోడఁకో
అవనీసురావళి నాదరి పనివాని కభయప్రదానైకహస్తమేల
ప్రబలనైదాఘసుప్రతాపంబు..., దేవసేనాధిపత్యంబదేల నీకు, శూర. ౧౪
సర్వసర్వంసహాచక్రంబులో దానమూర్త్యనుపేరునుఁ బొందినావు
మహిషశూరాదుల మర్దించి యింద్రాదివిబుధుల ముదము గావించినావు
వేదరాసులచేత విదితంబుగాను సుబ్రహ్మణ్యుఁడనుపేరు వడసినావు
నిఖిలలోకంబుల నీయాజ్ఞలో నిల్పి దళవాయిపట్టంబు దాల్చినావు
అఖిలజనములు నానందమందునటులు, నొక్క వర్షంబుగురియింపఁగక్కసంబో
జీవనదములు నిను సక్రమసేయలేదో, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ.
పాలించుచుంచు నేవేళఁ గొల్చెడివారి లోలతఁ జూడ నాలోచనేమొ
నీవె దిక్కని వచ్చి భావించువారిని నాదరించుటకుఁ బ్రయాసమేమొ
శరణు శరణని నిన్మొఱవెట్టు జనులను గాచి రక్షింప దుర్ఘటన యేమొ
పరితాపమును జెందు భక్తసంతతులను జల్లగాఁ జూడ నసాధ్యమేమొ
యింతమాత్రాన కిన్క తా మెంచి రేని, తాళఁజాలరు భక్తమందార దేవ, శూ.
భక్తపాలనుఁడైన పరమేశ్వరునికిని బ్రతిబింబితుండవై ప్రబలియుండి
ధరణిలో ధర్మవర్ధనిగర్భమందలి యభ్యుదయుండవై యతిశయిల్లి

భూరిబృందారకాధారుఁడై లోకత్రయావనశీలుఁడై యమరియుండి
ప్రణవస్వరూపమై బహుపురాణములచే బ్రహ్మణ్యవిఖ్యాతిఁ బడసియుండి
కడిసి మొఱపెట్టు జనులపైఁ గరుణలేక
పరమలోభంబు నీకేలప్రాప్తమయ్యె, శూర. ౨౦

వేయును నెనిమిది భైరవుగంటలుగల శక్తి చేఁబూనిన శౌర్యమేది
శూలముద్గరభిండిపాలఖడ్గాదులఁ గేలఁ బూనినశాస్త్రశీలమేది
శూరుఁడై మేటి మయూరవాహన మెక్కి మీసంబు వడివేయు రోసమేది
మనువంతు వాహినిమధ్యంబులో దైత్యభీకరుఁడైన నీధాటియేది
స్వామి యీవేళ నీభక్తజనులకొఱకుఁ, బాలుమాలక దుర్మార్గపటలినెల్ల
ధూళిసేయకయున్న నీమేలిమేల, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ. ౨౧

నీధాటికేగదా నిల్వనేరక భానుకోపాదివైరులు కూలఁబడిరి
నీధాటిచేఁగదా నిర్వహింపఁగలేక తారకాసురుఁడు మయూరమయ్యె
నీఘాతిచేఁగదా నీల్గెను బంచాస్యముఖరాక్షసానేకమూలబలము
నీశక్తిచేఁగదా నిహతిఁజెందిరి శూరపద్మాదిరాక్షసప్రవరులెల్ల
నాఁటి నీధాటి నీధాటి నాఁటిఘాతి, నాఁటిశక్తియు నేమూలనణఁచినావో
నేఁటిపాషండులను గొట్టనేరకిపుడు, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ.

దానధర్మములేని ధనరాసు లవియేల భోగింపఁగారాని పొలఁతియేల
శరణన్నఁ గావని నరపతిబ్రదుకేల సత్యంబుమాలినసఖ్యమేల
వేదహీనుండైన విప్రుజన్మంబేల తనయులఁ బ్రోవనితల్లియేల
అఫులు గాకున్నయన్నదమ్ములునేల దయతోడఁ బ్రోవనిదైవమేల
బుధులు పరికించి యిన్నియు వృథయటంచు
నిన్నుఁ గొలిచినవారెల్ల ధన్యులంద్రు, శూర. ౨౩

బ్రాహ్మణద్వేషంబు పాటింపఁగారాదు ధర్మంబులకు హాని తలఁపరాదు
ధరఁగృతఘ్నులఁదెచ్చి దాసజేర్పఁగరాదు దాయాదులనుగొట్టితలుపరాదు
తనసీమ పలుమాఱుకనకయుండఁగరాదు జారమార్గంబులు గోరరాదు
పాషండవర్గంబుఁ బ్రబలఁజేయఁగరాదు క్షుద్రమంత్రంబులఁ జూడరాదు
ఇటులునడిచిన నొకవేళ హీనుఁ డగును
బుణ్యశీలుండు మహితరాజన్యుఁ డరయ, శూర. ౨౪

తనకులాచారంబుఁ దప్పనివాఁడునై తరతరంబుగను బాంధవ్యుఁ డగుచు
బరభీకరస్ఫూర్తిఁ బరఁగినవాఁడునై ధైర్యసారసమగ్రశౌర్యుఁ డగుచు
దానమానానూనధర్మశీలుండునై సామాద్యుపాయైకచతురుఁ డగుచు
సంధివిగ్రహనీతిశాస్త్రకోవిదుఁడునై స్వామికార్యైకవిశ్వాసి యగుచు
నెగడు వానిని జతురంగనికరమునకు, నిలిపె నేనియు నామేదినీశ్వరుండు
శాశ్వతైశ్వర్యకీర్తివిస్తారుఁ డగును, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ.

నిర్మలాచారుఁడై నీతిశాస్త్రజ్ఞుఁడై ద్విజకులశ్రేష్ఠుఁడై ధీరుఁ డగుచు
గంభీరహృదయుఁడై ఘటనాసమర్థుఁడైమితభాషియైబహుశ్రుతుఁడునగుచు
సత్యవాచాలుఁడై జనరంజనుండునై లౌకికమతి జాగరూకుఁడగుచుఁ
బౌరుషవరుండునై పరమర్మభేదియై కాల దేశవిభాగకారి యగుచుఁ
జెలఁగుపురుషుని మంత్రిగాఁ జేయవలయు
మాన్యచరితుండు మహితరాజన్యుఁ డరయ, శూర. ౨౬

నిన్నహోరాత్రముల్ సన్నుతింపఁగ లేని నుడువులా జోగులబుఱబుడుకలు
నిన్నుఁ జూడఁగ లేని కన్నులా మిక్కిలి తరళమౌ జలబుద్బుదములు గాని
నిన్ను విశ్వాత్ముఁగా నిర్ణయింపఁగ లేని బుద్ధి బల్చీమలపుట్టగాని
నిన్నుఁ బూజింపని నిడుపాటిహస్తమా డంబమౌ సమ్మార్జనంబుగాని
సకలలోకేశ నీకు దాస్యంబుగాని, బ్రహ్మరుని కాయమలతోలుబొమ్మగాని, శూ.

కలుగునా నీకటాక్షంబు లేకను మహాసామ్రాజ్యవిభవంబు శాశ్వతముగ
దొరకునా నీదివ్యకరుణారసము లేక పుత్రబంధుజ్ఞాతి భోగచయము
అమరునా నిను బూజనములొండె సేయక భూరిసంపద్యశోదారగరిమ
పుట్టునా నిను మది గట్టిగాఁ బట్టక నిర్మలసుజ్ఞానధర్మగుణము
నీదుదయ లేక కల్గునా నిఖిలశాస్త్ర,వినుతకవితాప్రసంగవివేకమహిమ, శూ.

లెక్కకుమిక్కిలౌ చుక్క లెన్నైనను బూర్ణచంద్రోదయస్ఫూర్తియగునె
ధరలోన నిబిడభూధరము లెన్నైనను సరవిహేమాద్రికి సాటియగునె
సదమలాంబునిదానపదము లెన్నియైనను బుణ్యభాగీరథిఁ బోలనగునె
ఘనకాంతిసంయుతమణు లెన్నియైనను గరిమఁ జింతామణి సరియునగునె
యితరదేవత లవనిలో నెందఱైన, శ్రీకరుండగు నీకెన సేయనగునె, శూర.

జగదీశ్వరా నిన్ను సన్నుతింపఁగ లేక వెడఁగుల నుతియించి వెఱ్ఱినైతిఁ
బ్రణవాత్మకా నిన్ను భజనసేయఁగ లేక మూఢులఁ బ్రార్థించి మోసపోతి

హరకుమారక నిన్ను శరణుచెందఁగలేక ధరణీశులనునమ్మి కలఁవఁగొంటి
భావించి మది నిన్ను సేవింపఁగాలేక పృథివి లోభులఁ గొల్చి పేదనైతి
శూరసంహార నీదుపాదారవింద, దర్శనములేని నన్ను నీదాసుఁజేసి
కరుణఁజూడుము సద్భక్తకలుషహార, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ.

నిండుదాహముతోడ నెండమావులఁ జూచి వెంబడిం చలసిన వెఱ్ఱిరీతిఁ
గాలమేఘమటంచు గంధసింధురమును బ్రార్థించుచాతకపక్షిరీతి
లలితశాల్మలివృక్షఫలము లపేక్షించి చేరి వేసరినట్టి చిలుకపోల్కిఁ
గేతకీమకరందజాతంబు గోరి యుత్సాహ మెడలుషట్పదమ్ముమాడ్కిఁ
బరమలోభుల సభలందుఁ బ్రస్తుతించి
వ్యర్థమయ్యెను గరిమ కవిత్వమహిమ, శూ. ౩౦

సంగీతసాహిత్యసరసప్రసంగశృంగారంబు విని యిచ్చువారు లేరు
రసవాదవైద్యంబు పసలేదు కరణికమణీయంబులను మానమంచు లేదు
కృషిజీవనాదులు కిరుదయ్యె నానాఁట నారీతి నీమది కనుభవంబు
బిచ్చమెత్తుదమన్నఁ బృథివిలోపల దానధర్మంబులెల్లను దరిగిపోయె
నింకగతియేమి మాకు శశాంకమౌళి, తనయనీకటాక్షంబు... శూర. ౩౧

శరధితుంగాభంగవరతరంగాఘాతఘుమఘుమార్భటులు చేకూర్చినావా
... ... మేనుమఱచినావో
సురసిద్ధగంధర్వవరనారదాదిసంగీతగోష్ఠిని బరాకించినావా
యర్థివర్గమ్మును నధికమయ్యెనటంచు హాని వేమస్ఫూర్తి నూనినావా
ఇంతకంటెను దంధన లెందితేని, నిన్నువిడుతునె నేమాటనున్నయింక, శూ.

సతిశిరంబుననుంచి సభలోననటియించు సిగ్గుమాలినయట్టి శివునికొడుక
భద్రకాళితనానఁ బ్రబలి రుద్రునిచేతఁ గప్పెరనిచ్చు దుర్గాత్మజుండ
చేసెడుపనులెల్లఁ జెఱచివేసెడు పెన్నహోదరునికిఁ గూర్మిసోదరుఁడవు
ధర్మభంగము చేసి ధరఁ బుణ్యజనులను హరియించి నతని మేనల్లుఁ డవఁగఁ
బ్రజలు పలికెడిదుష్కీర్తిపాయునెట్లు, లోభమునుద్రోచి బహుదానలోలుఁడగుచు
మంచివాఁడనిపేరు గల్పించుకొమ్ము, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ.

కాచ మేకం బైన యాచకావళి కీక తంత్రికప్పెర దింపఁ దలఁచినావా
మాడ యొక్కటి యైన మార్గణావళి కీక గురుతఁ దల్లికి సొమ్ముగూర్చినావా

విలోకయన్త్య స్తమధో యువత్యః ప్రాసాదవాతాయనమణ్డలస్థాః
భ్రూభఙ్గ సంశోభిత వక్త్రపద్మై ర్విభూషయాంచక్రు రమూని ముగ్ధాః. ౨౩
పౌరాః పురస్త్ర్యోథ నలం సలాజై రవాకిరన్ హర్మ్యగతాః ప్రసూనైః
భిన్నాభ్రశుభ్రై ర్విష్ణు మివోర్మయోద్రి మన్థానసంక్షోభిత దుగ్ధసిన్ధోః. ౨౪
ఆరాత్రికార్థం నగరే నలస్య కర్పూరదీపా రమణీగృహీతాః
బభు ర్యథా వన్యబలాగృహీత స్ఫుటోదితోచ్చంపకకోరకాభాః. ౨౫
విలఙ్ఘ్య వీథీ స్సనల స్స్వవేశ్మ వివేశ చన్ద్రోపలబద్ధసౌధమ్
ఋతు ర్వసన్తోప్యవనీనివేశం నలం త మారాధితుమిచ్ఛ యేవ. ౨౬
ద్విజా ననేకా న్సమపక్షపాతా న్స్వతః ఫలేభూ త్సుమనస్సమగ్రః
ఉప స్వధీతా స్తగిరో విభు స్సోప్యతర్పయ ద్భూరిఫలై స్తదిష్టైః. ౨౭
భృఙ్గాఙ్గనాఙ్గీకృతగానలోలః కుహూవిపఞ్చీకలనాదరక్తః
సంసేవ్యమాన స్సుమనోభి రుర్వ్యాం విభుర్వసన్తో ప్యధికం జజృమ్భే. ౨౮
వసన్తకాన్తేన సమాహితాయాః వనీయువత్యా వదనే చకార
సంసక్తభృఙ్గి స్తిలకోభినీల భ్రూమధ్యభాజ స్తిలకస్య శోభామ్. ౨౯
కోశా న్యరాళానిపటూని లగ్న ద్విరేఫ డిమ్భానిచ కింశుకానామ్
రేజు ర్నఖానీవ చ కింశుకానాం గృహీత జమ్బ్వాన్యరుణప్రభాణి. ౩౦
కున్దాని వర్ణాకృతితస్సమాని సౌరభ్యశూన్యా న్యురుమౌక్తికాని
హారాత్మనోరోజగిరిం శ్రితాని వికాసదమ్భా దదహ న్వధూనామ్. ౩౧
భృఙ్గప్రియా దంశితపల్లవోష్ఠా ధుతవ్రతత్యుచ్చభుజా చకాశే
అశోకశాఖారుణపుష్పగుచ్ఛ నఖాంశుపుఞ్జా నివ విక్షిపన్తీ. ౩౨
స్మరానలోద్భూతసుశీతవాతభూత ప్రకీర్ణోజ్జ్వలముర్మురాభమ్
దృష్ట్వా వియుక్తానవచూతరేణుం బిభ్ర ద్భయం యాతి జనోహ్యసంజ్ఞః.
సఖ్యా వసన్తేన సమాహితాని రసాలపుష్పాణి సపల్లవాని
సకఙ్కపత్రస్మరసాయకత్వ ముపేత్య యూనాం ధృతిభఞ్జకాని. ౩౪
మూర్తా వసన్తా వివ తత్ర రేజు ర్వీథీషు తామ్బూలరసారుణోష్ఠాః
విలిప్తగాత్రా హరిచన్దనేన విప్రాః స్వపాణ్యర్పితతాళవృన్తాః. ౩౫
సమ్మోదితా న్తఃకరణా యువాన స్సర్వే సుఖస్పర్శకరేన్దుభాసా
కాలేన సర్వప్రసవాకరేణ సుశీతవాతేన చ రన్తుమీషుః. ౩౬

విలోక్యలోకా నఖిలా న్ప్రతీచ్యా స్సద్యోప పూషా పరిపీయ పాప్మం
రాగీ సరాగాం స్వయమ ప్యథాప్తు మియేష వారీశదిశం స్వయోషామ్.
స్వకాన్తి మాంజిష్ఠ విలేపితాయాః స్పర్శాదివ సైవ ర్హారితాశపీతైః
కరై స్స వారీశదిగఙ్గనాయా ముఖం స్పృశ న్నంతిక మాప భానుః. ౩౮
సాపత్న్యభాజాం నలినీవధూనా మినం పురస్తా త్స్మృతమాన మేనమ్
పీత్వ్యాభవ గ్గౌరముఖీ ప్రతీచీ తత్పాదయో స్సో వ్యపత త్స్మృతాగాః.
ఇదం కి మాశామహిలాముఖం స్యాత్ హారిద్రితం కాఞ్చన కన్దుకం కిమ్
కాశ్మీరలిప్తైకతరః కుచః కిం విస్రస్తవస్త్రో వరుణాఙ్గనాయాః. ౪౦
వాస న్తికం చమ్పకచక్ర మబ్జ జాణ్డం ను హైమం జనతాభి రేషః
ఇతీతి తర్కాకరకాన్తి రర్కః క్వవా కయావా కకుభా జగాళ. ౪౧
రవౌ రుషే. వా థ గతే విదేశం యోషా ప్రతీచీ చ వియోగి నీవ
విచారశారా విగత ప్రకాశా విలాపమాపేవ విహఙ్గవాగ్భిః. ౪౨
సా దిగ్వధూ స్సాంధ్యపయోదదమ్భా ద్బహిస్స్మృతం స్వాన్తరరాగ మేవ
రవి ప్రియాయత్త మియం హి దృశ్యం ప్రేమ్ణా జనానాం ప్రతరాం చకార.
తమః ప్రియాదర్శనజం వధానాం విలోక్య సర్వా హరిదఙ్గనాస్తామ్
ఆశ్వాసయ న్నణ్డజవాగ్భి ర (ర్ధా) సాజాత్యబాన్ధవ్య విచారశారాః. ౪౪
తాభిః ప్రపేదే హరిదఙ్గనాభి స్తమం సమం పశ్చిమదిగ్వధూట్యా
దయార్ద్రచిత్తాహి భవన్తి సన్తః ఖిన్నస్య దృష్టే రల మఙ్గనాసు. ౪౫
నిశా మహానీలమణి ప్రభాభి రిఙ్గాలచూర్ణై ర్ను విలిప్త మేతత్
వృష్ట్యా సమస్తం తత మఞ్జనస్య జగత్కథం నైల్యమిదం త్వముష్య. ౪౬
ప్రగృహ్య తేజఃపతి రేష తేజః కిం ప్రాణినాం నేత్రగతం ప్రయాతః
ప్రపశ్యతా రక్షితు మాత్మకుక్షౌ మిత్రేణ నిక్షిప్త మిదం జగత్కిమ్. ౪౭
గ్రస్తం సమస్తం తమ సైవ సర్వ మిన్దోరి వోర్వ్య వలయం బభూవ
సర్వే తదా దృష్టనికేతనా వ్యా హ్యత్కర్యర్ష ధ్వాన్త మనేకథైవ. ౪౮
తమిా తమస్తా న్నృలోకపీడా నమ్రా స్వబృన్దారకసున్దరీణామ్
విలోలనాసామణిమాలికేవ నక్షత్రమాలా భ్యుదియాయి లోలా. ౪౯
వైముఖ్యభాజః కుముది న్యరాళకేశా స్సహాసా ఇవ కర్తు మేషః
తమోభిభూతా మపి కాశ్యపాశా వధూం విధుః పూర్వ మథాద్రిమాళ.

ప్రాచీపురన్ధ్రీముఖ మేవ దృష్ట్వా విధు స్తమోనీలపటావకృష్టామ్
స్వకాన్తికాశ్మీరపటీరపిష్ట ముష్టిం విచిక్షేప సహాస మేనామ్. ౫౧
ప్రాచీ హరే ర్నగ్నికయా విముక్తతమో ప్రియాయా తాం విహరన్త మిన్దుమ్
కుముద్వతీ వీక్ష్య వనాః ప్రగల్భా వికాస దమ్భా న్నితరాం జహాస.
హర్షా ది వాచ్ఛేన్దుకరాభిమృష్టా ప్రాత స్తమో నీలపటీం సపత్నీమ్
వియోగినీవ న్నలినాం ప్రతీచీం దృష్ట్వాచకాశేవ హి హాస ముచ్చైః.
దిగ్యామినీకైరవిణీ శ్చ బహ్వ్య స్సాస్వాద నోద్భూతతమో ప్రకాశాః
సకాశనీకాశకరప్రకాశాః కుర్వ న్విధు ర్లక్షిణభూయ మాప. ౫౪
కామం త్రిలోకీవిజయైకకామం కామిన్యరోజస్థ మి వాభిషిక్తమ్
యామి న్యరాళాలక ఏవ నీతో రరాజ రాజా రజతోదకుమ్భః. ౫౫
శుభ్రామ్బరా రమ్యనిశా స్తశోభా నక్షత్రమాలా కృతభూషణా శ్చ
సత్పుష్పవ ద్భూషితమూర్ధభాగా యోషా ఇవాశా విబభు స్సహాసాః ౫౬
దృగాశుగం భ్రూత్రిణతాక్షిమీన ధ్వజం...నాయితనాసికం చ
రథాఙ్గయుగ్మాయిత సత్కుచం చ జ్యారజ్జుసంవేష్టనితోచ్చకణ్ఠమ్. ౫౭
చూతాఙ్కురాస్వాదనతో తిమత్తై స్సమగ్రసైన్యైః పికబృన్దకీరైః
జిష్ణు స్త్రిలోక్యామహిళాముఖాబ్జ శతాఙ్గ మారుహ్య యయౌ వనఙ్గః.
పికాః కుహూకాహళికాశ్చ కూజన్ రోలమ్బవీరాః పటు కున్దశంఖాన్
దద్ను ర్మహాకోరకదీపికాభి ర్నీరాజయ న్తీవహి చమ్పకానామ్. ౫౯
కామం విలోక్యైవ గృహీతచాపం వల్ల్యఙ్గనాశ్లేష మగు ర్మహీశాః
శాఖాభుజైర ప్యపిబ న్నళీనాం ద్వన్ద్వాని పాప్పం మధు పత్రపాత్రే. ౬౦
ఆవర్తనాభ్యుల్లసదబ్జవక్త్రా మహోత్పలాస్యోత్పలపత్రనేత్రాః
శైవాలలోమావళిజాలనీలాలకాస్సరిద్వ ద్వ్యరుచ న్వధూట్యః. ౬౧
ఇన్దీవరేన్దిన్దిరబృన్దగౌరారవిన్దనేత్రాలకబృన్దవక్త్రాః
ధృతాఙ్గరాగాంజనదివ్యమాల్యవిచిత్రవస్త్రాభరణా శ్శుభాఙ్గ్యః. ౬౨
తత స్సమస్తైః కుసుమై ర్వసన్త స్సర్వాస్త్రపూర్ణో మదన స్తదాసీత్
వాత స్సుశీతో మలయాద్రిజాతో మరన్దపుష్టశ్చ మిళిన్దబృన్దః. ౬౩
చూతాఙ్కురాస్వాదనరక్తకణ్ఠాః పికా శ్శశిశుభ్ర రుచిశ్చ హృద్యః
రతిప్రదేష్వి స్సమయే రతోత్కాః స్త్రీపుంసవారా రమణీయహారాః. ౬౪

జన్యం ప్రవృత్తం తుములం తతోభూత్ స్త్రీపుంసయో ర్లోకవిమోహనం ద్రాక్
నఖాంకుశై ర్వేణ్యురగాస్త్రశస్త్రకున్తై రపాంగాశుగబాహుపాశైః. ౬౫
ప్రియేణ దష్టాధరపల్లవాల్పం స్వవిక్షిపన్తీవ నఖాంశుపుంజాన్
విధూయ హస్తౌ కృతసీత్కృతోచ్చై ర్జఘాన కాచి జ్జఘనేన కాన్తమ్. ౬౬
కేళీనికాయే విరచయ్య కాచి త్కాన్తం స్వకాన్తే చిరయత్యజస్రమ్
ముక్తాగ్రముక్తాఫలపఙ్క్తి రాగప్రమోదమాస్తే ధికమంజసా స్వైః. ౬౭
కాచిచ్ఛ్రుతం వీక్ష్య నిమీలితాక్షీ ప్రియం సపత్నీరతిలబ్ధచిహ్నమ్
ఇలాం లిఖన్తీ...... నేత్రే కరో త్త్వ్వే నవమేఘమిత్రే. ౬౮
నిశమ్య దూతీవచనా త్ప్రియార్తిం కేళీనికాయం స్వమలం విభూష్య
కాచి త్సపత్నీభవనం గతేస్మి న్నతానవనా భూద్విశాబ్జినీవ. ౬౯
కృతాగసి ప్రేయసి పాదనమ్రే ప్యుదస్య కాచిద్గమనోద్యతేస్మిన్
చకారసాస్రం పరివృష్టధారం ధారాధరాంతశ్శశిమిత్ర మాస్యమ్. ౭౦
రతాన్త తాన్తానిమీలితాక్షీ విస్రస్తమాల్యాభరణాంబరైకా
భర్తుః పతత్యోరసి మాలికేవ విభా(త్య)పక్ష్మగ్రమగేవవల్లీ. ౭౧
కాచిత్కపోలం చ కుచం కరేణ చుమ్బన్త మహ్నాయ నిపీడయన్తమ్
నిపాత్య కాన్తం భుజగాభతల్పే సమారురోహాపరి తస్యకాన్తా. ౭౨
శుభ్రాస్మభిత్తిప్రతిబిమ్బితాభి ర్బహ్వీభిరాత్తాఞ్జలిదీపికాభిః
వ్యాప్తం నలో హాటకపుత్రికాభి ర్నిరాజయన్తీభి రివాఙ్గనాభిః. ౭౩
తక్కోలకాలాగురుక్లృప్తధూపం గోరోచనాకల్పితగోముఖం చ
వితానితం చిత్రపటై స్సురమ్య మవాప కేళీభవనం నరేన్ద్రః. ౭౪
శిఞ్జాన మఞ్జీరపదామ్బుజాథ ఘులంఘులత్కాఞ్చనరత్నకాఞ్చీ
సాధిక్యమాల్యాభరణా రమేవ కాన్తస్య కాన్తంగృహ మాస భైమీ. ౭౫
త్రపానతాస్య స్మితశుభ్ర పూర్వా ధమ్మిల్లధామ్నా ప్యసితీకృతోర్ధ్వా
భైమ్యుద్యదిన్దు ర్విశదాగ్రభాగా ప్రాచీవ రేజే తమసోర్ధ్వభాజా. ౭౬
స్మేరాననస్సోమకులావతంసో నలోథ జగ్రాహ కరేణ భైమీమ్
ఈష న్నిమీలన్నయనాం హ్రియైనా మపూర్ణహాసాం నళినీ మివేనః. ౭౭
ఆకేకరాంశూచ్చరవక్త్రచన్ద్రజ్యోత్స్నాయమాన స్మితశోభితాశాం
ఆశ్లిష్యభైమీ మధిశయ్య మేష నివేశ్య తామ్బూల మదా దముష్యై. ౭౮

సమూర్తిమా న్కామఇవ ద్వితీయాం రతిం యథా భీమసుతా ముపేతామ్
స్మరేషుతప్తో రజనీషు రాజా సంరంజయ న్నాస రతై ర్విచిత్రైః. ౭౯
కస్తూరికాచన్దనగన్ధవత్సు చిత్రప్రసూనేషు సుశీతలేషు
వనేషు సౌధేషుచ రాజపుత్ర్యా రేమే నల శ్చిత్రమృగాన్వితేషు. ౮౦
పపు ర్యువానో మృదు రాజతాభ సౌధం మధు స్వాదుతమం ప్రియాభిః
వక్త్రనారీముఖనేత్రబిమ్బ సౌగంధికాబ్జోత్పలజాతశోభమ్. ౮౧
కర్ణావతంసీకృతపుష్పలోల రోలమ్బపక్షాఞ్చలవాతపోతైః
రతాన్తఘర్మోదకబిన్దుజాల మవాప వక్త్రేషు శమం వధూనామ్. ౮౨
క్రీడా మవాప్యైవ మవాప్తఘర్మ నీరాం యువానో బహుచిత్రబన్ధైః
రతిం తతశ్చోపరతిం ప్రపన్నా స్తాశ్చాపి నిద్రాలసపక్ష్మమాలాః. ౮౩
సమ్మోహనం నామ సుమన్త్రితమ్బ గాన్ధర్వ మస్త్రం మదనప్రయుక్తమ్
సమేత్యసర్వే విముఖా ర్వరాఙ్గ ప్రహారరుగ్ణాః ప్రహరైకమాత్రమ్. ౮౪
ప్రచోదితాః కుక్కుటదేశికేన కామద్విజాః పశ్చిమరాత్రిపాఠ్యే
చక్రుర్హి వాత్స్యాయనవేదపాఠ మామ్రేడితోక్తం మణితస్వరాఢ్యమ్. ౮౫
దీపాననూనాం నయనస్థశౌక్ల్య మేత్యార్పయ త్స్వారుణిమాన మేషు
కాన్తావిలోక్యారుణలోచనాన్తాః భియేవ భాన్త్యప్యజహు న్నిజాభాః. ౮౬
రాజా ద్విజానాం రజనీప్రకాశో రాత్ర్యా శ్చతుర్వర్ణవిభో ష్షుదాభమ్
వక్త్రం విలోక్య త్రపయా విపాణ్డు రథామ్బరే కుత్రవిధు ర్విలిల్యే. ౮౭
కల్హారగేహాని విహాయ కల్యే భృఙ్గద్విజాః పుష్కరతీర్థవర్యే
యయుః పవిత్రే మకరందనీరే నిర్వాణదే స్నాతు మివా ఙ్గనాద్ధాః. ౮౮
పతత్రిణో నామసమాఙ్ సమస్తాన్ ద్విజాఙ్ప్రసుప్తానివ బోధయన్తః
సేవార్థ మారోగ్యకరస్య భానో శ్చుకూజు రుచ్చైః కలవాక్కలాపాః.
రథాఙ్గయు గ్మస్య వియోగవార్ధా మగ్నస్య నక్తం హృది సంప్రవృద్ధః
పరస్పరోపర్యనురాగపవ సాన్ద్రచ్ఛలాత్ప్రాప దిశం మహోనః. ౯౦
కపోతకాహుంకృతికుంతనాని ప్రకుర్వతీసాన్ద్రపయోదదమ్భమ్
వాసోవసానా సరజస్క మాశా హరే స్త్రియీవాప మసూతసూనుమ్.
సుత్రామదిక్కల్పలతోదయాద్రి శ్రితారుణాభాప్రసవోచ్చగుచ్ఛా
సాన్ద్రచ్ఛలద్రావిరసారుణం రుక్ప్రకాశితాశం ఫలమాప దివ్యమ్. ౯౧

భాను ర్యథా భానుభి రుజ్జ్వలాథ స్తదాతితామ్రై రుకుపుష్పతామ్రః
పూర్వాచల స్యాకరతః ప్రభూతో మణిర్యథా దీధితి దీపితాశః. ౯౩
వికాసమాయు ర్జపతాం ద్విజానాం చలోష్ఠపత్రాణి ముఖామ్బుజాని
సస్వేదవామభ్రుముఖామ్బుజాభిః సహోజ్జ్వమండై ర్జలబిన్దుమండైః. ౯౪
శైవం ను శాక్తం న్వథ వైష్ణవం వా వైనాయకం వా జపతాం ను సారమ్
సా రాజహంసేన నలేన కంచి దేవం మరాళీవ విహృత్యకాలమ్. ౯౫
భైమీ దధౌ గర్భ మథోత్తరే నిధిం......బృహద్భాను మివారణి......౯౬
సాపాణ్డురాస్యా విబభౌ కృశోల్ప కలాల్పజాలా శుచిశుక్లపక్షే
సామ్యుద్గతారాద్ధ నిశాకరేవ నిశాశరత్ఖిన్నశిఖణ్డినీవ. ౯౭
విరేజతు స్తేచక చూచుకోచ్చౌ కుచౌ సభృఙ్గా వివ పద్మకోశౌ
(వృత్తౌ) తదీయౌ పటుశాతకుమ్భ కుమ్భావివాగ్రచ్ఛురితేన్ద్రనీలౌ. ౯౮
గర్భస్థకాలాకరగేన్ద్రనీల ప్రభేవ వాన్తా బహి రాబభాసే
రోమాళిరస్యాః స్ఫుటగర్భభావి ప్రతాపవహ్నే రివధూమరేఖా. ౯౯
ప్రచీయమానావయవా విముక్త శ్రద్ధాళుఖేదా థ రరాజ భైమీ
పురాణపత్రాపగమాదుదూఢ నవప్రవాళప్రసవేవ వల్లీ. ౧౦౦
ప్రాచీవసూర్యం సమయే జయన్తం శచీవ రాశిః పయసా మివేన్దుమ్
చన్ద్రాఙ్గదం నామ సుధాంశువంశ రత్నం సుపుత్రం సుషువే థ భైమీ.
భభూవ పశ్చాత్తనయా నయాఢ్యా నవేన్దురేఖేవ వివర్ధమానా
శుక్తావిశుద్ధేవసువర్ణమౌక్తికాళి ర్దివ్యత్తమా కల్పలతేవ భైమ్యామ్. ౧౦౨
వైదర్భకీ రసిన్ధో ర్గుణమణినికరస్యాకరాజ్జన్మభాజా
భైమీ లక్ష్మ్యాసమేత స్సకలవసుమతీజాని రిజ్యాసు సాజ్యైః
అన్నై ర్విప్రైః ర్మహావిర్భి ర్విభురయమఖిలాన్ భూమిదేవాంశ్చ దేవాన్
కుర్వన్నిత్యేష్టభాజాన్ వసతి వసుమతీప్రాణిచన్ద్రోవనీన్ద్రః. ౧౦౩

ఇతి శ్రీ అగస్త్యకృతౌ నలకీర్తికౌముద్యాఖ్యే లక్ష్మీపదలాఞ్ఛనే మహాకావ్యే
చతుర్థః సర్గః.

నలకీర్తికౌముది.

శ్లో. కర్కోటకస్య నాగస్య దమయన్త్యా నలస్య చ
ఋతుపర్ణస్య రాజర్షేః కీర్తనం కలినాశనమ్.

కలిదోషనాశకమైన నలుని పవిత్రగాథను సంస్కృతమున రచియించిన కవి శ్రీహర్షుఁడు. అతని గ్రంథము సాహిత్యపరులకు సుధాప్రాయమై యుండును గాని యాలంకారికుల కశ్లీలవాఙ్మయవిశిష్టము గాఁ గొన్నియెడలఁ గాన్పించును. అందువలనఁ బ్రాచీనాలంకారికులు గొందఱు గాఢముగా విమర్శించి యుందురు. దీనిం బురస్కరించుకొనియె ప్రసిద్ధాలంకారికుఁడగు నగస్త్య మహాకవి నలకీర్తికౌముది యను నీగ్రంథమును రచియించినట్లు కాన్పించును.

అగస్త్యుఁ డెవ్వఁడు? ఎప్పటివాఁడు? అతనిగ్రంథములెవ్వి? అగస్త్యున కింకొక పేరేదైనఁగలదా? యనునంశములంగూర్చి విచారింతము. అగస్త్యుని గూర్చి కొంతకాలమునకుఁ బూర్వము రెడ్డిరాణిపత్రికకు నేనొకవ్యాసము వ్రాసియుంటిని. అగస్త్యుఁడు క్రీస్తుతర్వాత 1323 సంవత్సరమున రాజ్యముం గోలుపోయిన రెండవప్రతాపరుద్రచక్రవర్తిదగ్గఱ మంత్రిగనుండిన విద్యానాథుఁ డనువాఁడని పెక్కు నిదర్శనములతో నొకప్పుడు ముక్త్యాల సరస్వతీ పత్రికలోఁ జర్చింపఁబడియెను. అగస్త్యుఁడు విద్యానాథుఁడను బిరుదము గలవాఁడై యుండెనఁట. అందుల కీక్రిందిప్రతాపరుద్రీయశ్లోకముతార్కాణము.

"ఔన్నత్యం యదివర్ణ్యతే శిఖరిణః క్రుధ్యంతి నీచైఃకృతాః
గాంభీర్యం యది కీర్త్యతే జలధయః క్షుభ్యంతిగాధీకృతాః
తత్త్వాం వర్ణయితుం బిభేమి యదివా జాతో స్త్యగస్త్యస్థిత
స్తత్పార్శ్వే గుణరత్నరోహణగిరే శ్రీవీరరుద్ర ప్రభో.

అత్ర యదివా జాతో స్త్యగస్త్యః స్థిత ఇత్యనేన జలనిధిపర్వతేభ్యో నబిభేమీతి వ్యంగ్య మత్రాగూఢమ్". (కావ్యప్రకరణ- ౫౭ శ్లోకము.)

అగస్త్యుఁ డనుపేరుగల యీకవి డెబ్బది గ్రంథములు సంస్కృతభాషలో రచించె నని వాడుకలో నున్నది. అం దీతనిబాలభారత మను గ్రంథమునకు మంత్రి తిమ్మరుసు వ్యాఖ్యానముం జేసియుండెను. విశేషమేమన నగస్త్యునకు విద్యానాథబిరుదము గలదు. కథలయం దీతఁడు ప్రతాపరుద్రునికడ మంత్రిగా నుండెననికూడఁ జెప్పఁబడుచున్నది. విద్యానాథశబ్దము విద్యాంగ మంత్రిగా నుండెనను ధ్వనికలదైయున్నది. ప్రాచీనకాలమున మహాపండితు

లు భారతీయప్రభువులకడ మంత్రులుగాఁగూడ నుండి రనుటకుఁ బెక్కు నిదర్శనములు గలవు. శ్రీనాథమహాకవి కొండవీటి ప్రభువుకడ విద్యాంగ మంత్రిగా నుండె నని మఱియొక తార్కాణము. ప్రతాపరుద్రచక్రవర్తికడ నుండిన మంత్రియొక్క గ్రంథమునకు నాంధ్రభోజుఁ డగు శ్రీకృష్ణరాయచక్రవర్తి కడనున్న మంత్రియగు తిమ్మనను వ్యాఖ్యానము చేయుట ప్రశంసనీయము. అగస్త్యకృత బాలభారతములోని కొంత భాగమును గొన్ని యేండ్లకు ముందు బ్ర॥ కోలాచలము శ్రీనివాసరావుగారు తెనుఁగు చేసియున్నారు. ఇప్పు డీమూలగ్రంథము ముద్రణస్థితికిఁ దేఁబడుచున్న దని వినుచున్నాము. ఈనలకీర్తి కౌముది వసుచరిత్రము రచియింపఁబడునాఁటికి (క్రీ. శ. ౧౬౦౦) పఠనపాఠనములయం దుండియుండును. దీనిలోని (౨ సర్గ. ౭౪శ్లో.)—

శ్లో. భృంగానవాప్తిప్రతిపన్నఖేదా కృత్వా వనే గన్ధఫలీ తపోలమ్
తన్నాసికాభూ దనుభూతగన్ధా స్వపార్శ్వనేత్రీకృతభృఙ్గసేవ్యా.

అను శ్లోకమునకే వసుచరిత్రములో (ద్వితీ. ౪౭)

శా. నానాసూనవితానవాసనల నానందించుసారంగ మే
లా న న్నొల్ల దటంచు గంధఫలి బల్కానం దపంబంది యో
షానాసాకృతిఁబూని సర్వసుమనస్సౌరభ్యసంవాసియై
పూనెం బ్రేక్షణమాలికామధుకరీపుంజంబు లిర్వంకలన్."

అనుపద్యము సరిగా నాంధ్రీకరింపఁ బడియున్నది. నలకీర్తికౌముదిని వసుచరిత్రమును బరిశోధించినయెడల మఱికొన్ని విశేషములు కాన్పింపవచ్చును. నంది తిమ్మనార్యుఁడు పైపద్యమును రచించెననియు వసుచరిత్రకారుఁడు దానిని రు. 3000 కుఁ గొనియెననియుఁ గలయొకకథ వాడుకలోనున్నది. కాని, నంది తిమ్మనార్యుఁడైనను బైశ్లోకమునకే యాంధ్రీకరణము చేసియుండునుగాని యిది యతని స్వకపోలకల్పితమై యుండదు.

నలకీర్తికౌముది సంపూర్ణముగా నెచ్చటను గానిపింపదు. ఈ ౨, ౪, శిథిలసర్గలు పీఠికాపురమున నొకపండితకుటుంబముయొక్క ఛిద్రగృహమున దొరకినవి. దీనిప్రతినే నేను లండనులోని ఇండియా ఆఫీసు లైబ్రరీకిఁ బంపియున్నాఁడను.

నాకు దొరకిన శిథిలమాతృక జయసంవత్సర ఆషాఢ బ ౧౪ ఆదివారమున బొమ్మకంటి లక్ష్మీనరసింహముగారు వ్రాసినది.

పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి.

(59) త్రిమలమాసాదినిర్ణయము-గ్రం. సం. 596.

చోళరాజీయ మనునోక్తసిద్ధాంతగ్రంథములో మొదట నొకపత్రము మీఁద నీవిషయము వ్రాయఁబడియున్నది.

శ్రీమద్విజయాభ్యుదయప్రాభవశాలీ సశాలివాహనరాట్
జీయా ద్యస్య శకాబ్దా శ్చతురంబుధిశైలభూమిపరిమితయః. ౧
అద్యతనచిత్రభానౌ మాసత్రితయం మలీమసం భవతి
ద్వౌమాసౌ విగతరవీ ద్విరవి ర్మాస స్తథైక ఇత్యేవమ్. ౨
రవిరహితః ప్రక్షుద్ధ స్సంసర్పాఖ్య స్తతో ద్విసంక్రాంతః
అంహస్పతి రపి శుద్ధ స్తదుప ర్యరవి ర్మలిమ్లుచ స్త్వశుచిః. ౩
భాద్రపదమాసదర్శే కన్యామాప్నోతి భూయ ఆదర్శః
తదను ప్రతిపది తౌళే మాహూఘో మాసి మార్తాండః. ౪
తదుపరి దర్శ మతీత్య త్వష్ట్రౌ సముపైతి వృశ్చికం భూయః
తౌళీవృశ్చికసంజ్ఞే దర్శసమాప్తి ర్విభావ్యతే యత్ర. ౫
తత్సమసంఖ్యౌ మాసౌ తౌ ద్వౌ భవత స్తథాశ్వికార్తికౌ
బాహుళదర్శ మతీత్య ప్రతిపది ధను రేతి తదను దర్శేచ. ౬
మకరప్రవేశ ఇతిత న్మాసో భవతి ద్విసంక్రమాక్రాంతః
కుంభస్థేర్కే మాఘ స్సతి మీనస్థేచ భవతి ఫాల్గునికః. ౭
సంక్రాంతిహీనమాసః తత ఏక స్త్రిమలసంభవ స్త్వేవమ్
ఆశ్వినమాసవిధేయ ప్రత్యాబ్దికకర్మరూప ముభయత్ర. ౮
సాంకల్పికం సపిండం కుర్యా దిత్యేవ శాస్త్రసిద్ధాన్తః
మార్గశిరః పౌషగత శ్రాద్ధా న్యేకత్ర మాసి విదధీత. ౯
పూర్వాపరాహ్ణభేదా దిత్యేషా భవతి శాస్త్రమర్యాదా
దశమాస్యాః ప్రకృతిస్థాః వైకృతికాస్తు త్రయో భవంత్యేవ. ౧౦
సంసర్పాంహస్పత్యౌ మలిమ్లుచశ్చే త్యేత త్రయోదశైతే
వెల్లాలాన్వయజనుషా పూఁబలనరసింహనామధేయజుషా. ౧౧
విదుషా మేత త్త్రిమలీమసమాసవివరణం శరణమ్
వేదాద్రినందవర్షే శాకే పూర్వం గతోథ తిథిరంధ్రైః. ౧౨
పశ్చాదంగశరాక్షిక్షితిభి రథాష్టాద్రిరామ శశిభిశ్చ ౧౩౭౯

అథపర్యాయ త్రితయా దేశో ననభో(౧౯)నశశిజలేందు మితైః(౧౪౧)౧౩
సముపాగతా దుపేత స్త్రీమలీమసమాసవర్ష ఉదయాయ
వేదాబ్ధిశైలభూమితి రభిధేయ శ్చిత్రభానుశబ్దేన
ఉపరిష్టాదప్యేవం క్షయమాసః క్వాపి సంభవే దేవ. ౧౪
అపంచాబ్ద ముపేయుషి ద్విరధికే మాసేవ నైవ త్యజేత్సంసర్పి
పిత్ర్యవార్షికం తదుభయోః కుర్యా దపిండం పురా. ౧౫
తచ్ఛా హస్పతిమాస ఏవ విధివ త్కుర్యాద్వయో ర్మాసయో
యః కర్తవ్య మహః పురాపరభిదా మాశ్రిత్య ధర్మస్థితేః. ౧౬

(60) శ్రీరంగమాహాత్మ్యము—గ్రం. సం. 672.

ఇది యొకపద్యకావ్యము-ఏడాశ్వాసములు.

గద్యము—శ్రీమద్రఘురామచంద్ర చరణారవింద నిష్యందమరంద బిందు సందోహలాలసేందిందిరాయమాన మానస తాండవకేళికాతుకోజ్జృంభమాణ మహాభుజంగపుంగవవిభూషణోత్తమాంగ రంగద్గంగాతరంగాభంగుర చతురకవితారచనాధురీణ శ్రీహరిభక్తామృతసార ప్రబంధ నిర్మాణప్రవీణ చేకూరువంశపయఃపారావార రాకాసుధాకరాయమాన సిద్ధులు నామధేయ ప్రణీతంబైన శ్రీరంగమాహాత్మ్యం బనుమహాప్రబంధమునందు......అని—దీనివలనఁ గవిపేరు సిద్ధులు (సిద్దయ్య) యని తేలినది. ఈతఁడు శ్రీహరిభక్తామృతసార మను ప్రబంధమునుగూడ రచించియున్నాఁడఁట.

శ్రీనలగొండ్లలక్ష్మీనరసింహకవీంద్రుకృపావలోకనా
నూనసుధారసంబున వినూతనసాహితి లక్షణాదిక
జ్ఞానము గల్గి సత్సుకృతికాండము దండిగ నిచ్చమెచ్చి యా
సూనన రంగనాయకమహత్త్వ మనం గృతి నే నొనర్చెదన్.

అనుపద్యముంబట్టి నల్లగొండ్లలక్ష్మీనరసింహకవిగారిశిష్యుఁ డని తేలినది.

వ......లబ్ధమనోరథు లగుగంపకరబలిజకులంబునం జెలువలరు జలకలగోత్రపవిత్రులనం బరఁగు నాగునువంశం బలఘుతరంబై ప్రవర్తిల్లు.

ఉ. శ్రీమత్కంజదళాక్షు సత్కరుణ నాచేకూరువంశాంబుధిన్
సోముం బోలి జనించెఁ గృష్ణుఁ డనఁగా సువ్యక్తశీలాత్ముఁడై
శ్రీమంతుం డగుకృష్ణదేవపదరాజీవార్చనాసక్తతన్
ధీమంతుం డన బుచ్చమాంబను మహాతేజంబునం బెండ్లియై.

దీనింబట్టి కవి గండవరబలిజకులస్థుఁడు జలకలగోత్రుఁడు నని తెలిసినది, పైపద్యములోని కృష్ణయ్యకు గోపాలుఁడు వెంగళయ్య యను నిద్దఱుసుతులు. ఆవెంగళయ్యకుఁ జలమయ్య, కృష్ణుఁడు నని యిరువురుతనయులు. చలమయ్య గృహిణి మంగమాంబ.

గీ. ....మంగమాంబాభిధాన, సాధ్విగర్భాబ్ధిసంపూర్ణచంద్రమూర్తిఁ
బరఁగి సిద్ధాఖ్యఁ జెలువొందిపద్మనాభు, మదిని భావింతుఁబూర్వజన్మానుసరణి.

ఇట్లీ కవివంశావళి దీనిని బట్టి తెలియవచ్చుచున్నది. ఈతనికవిత్వము సంస్కృతపదజటిల మైనది గానున్నది. కృత్యాదిపద్యములు కొన్ని—

ఉ. శ్రీమిథిలాధినాథనృపశేఖరజాతసవర్ణభామిని
స్తోమలసద్ధరస్మితుఁడు సుందరవిగ్రహుఁ డాత్తపాళికా
రామవసంతుఁ డర్యమకులాంబుధిపూర్ణసుధాకరుండు శ్రీ
రాముఁడు సత్కృపామతి నిరంతరము న్మముఁ బ్రోచుఁ గావుతన్.

ఉ. ప్రీతి నమోనమో యనుచుఁ బెక్కువిధంబుల మ్రొక్కెదన్ మనో
జాతుని తల్లికిన్ సుకవిసంస్తుతకల్పకవల్లికిన్ ఖనీ
భూతదరిద్రవారిధరపుంజప్రభంజనదృగ్జగత్రయీ
పూతకు దుగ్ధసాగరసముద్భవకున్ జగదేకమాతకున్.

మ. సరిదిభ్యావృతగోభృదంశజవిభూషాంగార్చ్యరాజన్మహీ
ధరరాట్సంభవ కబ్ధిజాబ్జభవకాంతానంత సంతోష శ్రీ
కరమాధుర్యహితానులాపకు సమగ్రానుగ్రహాలోకనో
త్కరసంరక్షితభక్తజాలకుఁ గవిత్వాకాంక్షినై మ్రొక్కెదన్.

గ్రంథభాగములోనిపద్యములు—

చ. అన విని రామ రామ విను మాఁడది యంచుఁ దలంచెదీవు నీ
వనితఁ గనం గృతాంతయథవాజ్ఝథ వాదులకైన మృత్యుకై
నను భయమున్ ఘటించు మునినాథసుపర్వవినాశకారిణిన్
హనన మొనర్చి సంతతము హర్షమొనర్పుము సాధుకోటికిన్.

ఉ. అచ్చటిమానికాంతలు ధరాత్మజఁ గాంచి మహానుభావు లీ
సచ్చరితు ల్సమున్నతులు శస్త్రధనుర్ధరు లర్కతేజు లి
ట్లచ్చపుమానివేషు లెవరన్న మఱింది నెఱుంగఁ జెప్పితా
హెచ్చినలజ్జ నుండ నగి రింతి జనంబు గిలాకిలంబుగన్.

ఉ. రాముఁడు రావణాసురు శిరంబులు బాహులు ద్రుంచె మొల్చె నా
  స్తోమము ద్రుంచె మొల్చె మఱిద్రుంచెను మొల్చెను ద్రుంచె మొల్చినన్
  వేమఱుఁ ద్రుంచుచుండ నవి వేమఱు మొల్చె నవిస్మయంబుగా
  నామహి శీర్షముల్ కరము లస్త్రలభంగిఁ దనర్చె భూవరా.

(61) బాలభారతమ్-గ్రం. సం. 855.

ఇదియొక సంస్కృతకావ్యము. అగస్త్యకృతము. దీనినిఁ గొంత బ్ర॥ కోలాచలము శ్రీనివాసరావుగారాంధ్రీకరించి ముద్రింపించియున్నారు. వారికి మొదటినుండి పద్దెనిమిదిసర్గముల గ్రంథము దొరకినదఁట. అందాఱుసర్గములే వారు తెనిఁగించిరి. ఈపుస్తకములో, తృతీయసర్గము మొదలు షోడశసర్గము వఱకుఁ బదునాలుగు సర్గములుగలవు. "అగస్త్యకృతే బాలభారతే" యనియున్నది. ఒక్కచోట అగస్త్యసంవాదే యనివ్రాసి సంవాదే యనుదానిని గుండ లీకరించినారు. పరిషత్పుస్తకభాండాగారములోని గ్రంథము ప్రారంభమునందలి కొన్నిశ్లోకములు:—

జాతు జహ్నుదుహితు ర్జలే చిరం పద్మగంధిని విహృత్య నిర్గతైః
పౌరనైః పటగృహేషు భూషితైః భుక్తవద్భి రుషితం తటే సుఖమ్.
తత్ర వారివిహృతిక్రమాలసం నిద్రయా పరవశం వృకోదరమ్
సింధుసీకరభృత శ్శిషేవిరే మందరాద్రినవిరామవాయవః.
ఆయతాభి రహితం సుయోధన స్తం సుషుప్తి మవబుధ్య వల్లిభిః
భోగిబద్ధ మివమందరం హరిః సింధుగర్భవ దసి న్యపాతయత్.
స ప్రబుధ్య సరిత స్సముద్ధితః ఛిన్నబంధనశతః స్వపక్ పునః
విద్విషా కుకుసఃతేన మోచితై రుద్విషాగ్నిభి రదృశ్యతోరగైః—3 సర్గః.
పవనతనయే నాశ్వత్థామ్నః సనామ్ని హతే ద్విపే
చకితమనసా ద్రోణా దభ్యర్థితో మురవైరిణా
పతతి సమితా వశ్వత్థామా హతః పరవారణః
స్ఫుట మితి గిరం రాజా ధర్మాత్మజః స్వయ మబ్రవీత్-
ససత్యవచసో గురు ర్గిర మజాతశత్రోస్తదా
నిశమ్య సుతవత్సలః సపది హాసు తేతి బ్రువన్
విసృజ్య సశరం ధనుః ప్రబలశోకమూహ్యన్మనాః
రథోపరిని షేదివానభవ దశ్రుధౌతాననః.

దృష్టద్యుమ్నేన సద్యస్సముపగతవతో వాహినీం తస్యరోషా
దున్ముక్తప్రాణవాయోః కరకలితకచే నాసినా మూర్ధ్ని కృత్తే
సంక్షుబ్ధే సైన్యసింధౌ శ్రుతపితృనిధనః క్ష్మామపాలా మకృష్ణాం
కర్తుం నిష్పాండవంచ వ్యసృజ దరిబలే ద్రౌణి రాగ్నేయ మస్త్రమ్.
దగ్ధైకాక్షౌహిణీకే జ్వలితదశదిశా పార్థముక్తేన తస్మిన్
బ్రహ్మాస్త్రేణ ప్రశాంతే సపది గురుసుతం రోషసన్న్యస్త శస్త్రమ్
వ్యోమ్నః క్లుప్తావతార స్తరళతరజటావిద్యుదుద్యోతదీప్తా
ద్వ్యాసః కాంతారవాసవ్యవసితముచితై ర్వారయామాస వాక్యైః-౧౬.సర్గ.

పరిషత్పత్త్రిక 19 సం. 1-2 సంచికలలోఁ బ్రకటింపఁబడిన నలకీర్తి కౌముదిని రచించిన యగస్త్యుఁడు నీయగస్త్యుఁడు నొక్కఁడేనఁట. నలకీర్తి కౌముది పూర్తిగ నెక్కడనైనఁ గలదా!

(62) శకుంతలనాటకము—గ్రం. సం. 695.

ఇదియొక యక్షగాననాటకము. నరసింహకవికృతము- ప్రారంభము:—

ద్విపద.

శ్రీమంతుఁ డఖిలలక్ష్మీప్రసన్నుండు । భూమి సోమాన్వయాంబుధిసుధాధాముఁ
డరిశైలపవిహారుఁ డసహాయబలుఁడు । వరుసతో నంద్యాలవంశవిస్తారుఁ
డమలసదాచారుఁ డాత్రేయగోత్రుఁ । డమరేంద్రనిభవైభవస్ఫీతుఁ డనఁగ
రమణ నారాయణ రాజశేఖరుఁడు । విమలయశోరూపవిజిరితాంకుఁడు
ఆమహీపాలున కనుఁగుతనూజుఁ । డైమించు రాఘవావనినాయకుండు
అతులప్రతాపుఁ డూర్జితశక్తియుతుఁడు।నతనికగ్రసుతుండు నయగుణయుతుఁడు
రణకోవిదు.........................అన్నృపవర్యునకనుజన్ముఁడగుచు
అమలగాంభీర్యరత్నాకరుం డగుచు । రమణనారాయణ రాజదేవేంద్రుఁ
డొప్పునానృపవర్యుఁ డొకనాఁడు...   ...   ...
అనుదార వఝ్ఝులనరసింహాసుకవి । వరయంచు రావించి......
అంబరతాంబూలజాంబూనదాది...   ...   లోసంగి
పరికింప నన్నయభట్టారకుండు । విరచించె దుష్యంతవిభుచరిత్రంబు
నాకథ యక్షగానంబుగా మిగుల । శ్రీకరంబుగఁ గీర్తి చెలువొందఁ జేయు
మనిపల్కి దీవించి.........పెనుపొందహరిపేరఁ బ్రబలునీకృతియు

కమనీయమగుకథాక్రమ మెట్టిదనిన:—

దీనివలనఁ గవిసంగతియు తత్కృతికిఁ బ్రోత్సాహ మొసఁగిన నంద్యాల ప్రభువులపేరులును, కథ యెందుండిగ్రహించినదియు, దెలిసికొనుచున్నాము, కథాకల్పనము యక్షగానములకుఁ దగినట్లే యున్నది. భామవేషకథవలె నున్నది.

క. పచ్చలబాకు కరంబున, ముచ్చటగ హుమాయిపిట్ట ముంజేతిపయిన్
మచ్చికలర మంత్రులతో, వచ్చును దుష్యంతనృపతి వైభవమలరన్.

గీ. ఎవరవోయీ వీర లేదేశమేలుదొరలు, ఇపుడుమీరిటువచ్చుటయెందుకొఱకు
తల్లిదండ్రులు యెవ్వరు ధరణినాథ, తెలియ జెప్పుము మీనామధేయమేమొ.

దుష్యంతవచనము:—

ప్రేమమీరఁగ నాదు పేరేమనెదవు, ఏమిరాప్రియభృత్య యెఱుఁగవా నన్ను.

భటునివచనము- రాజేంద్రా !

గీ. మీరు యిటఁ జేరినది మొదలు మేదినీశ, సభికులందఱుఁ జాలఁగా సంతసించి
యెదురుచూచెదరయ్యయింకేలతడవు, తెరవెడలిరమ్మయిచటికిఁ దీవ్రముగను.

రాజు- ఆలాగేవచ్చెదమురా భృత్యా !

దరువు. వెడలివచ్చెనూ వేడ్కమీఱ దుష్యంతనృపతి- వెడలివచ్చెను-
పైమాటలే సర్వమును వేత్తలకుఁ దెలియఁ జెప్పుచున్నవి.

విళంబినామసంవత్సర భాద్రపద బ ౧౦ లు నాఁటికి సమాప్తముగా శ్రీమన్మహామండలేశ్వర నంద్యాల నారాయణరాజదేవమహారాజులుంగారు స్వహస్తముగా వ్రాసినది.

(63) లక్షణచంద్రిక—గ్రం. సం. 552.

దీనికి గవి యెవ్వరో తెలియదు- తొమ్మిదిపత్రములు గలవు- ప్రారంభము-

గీ. శ్రీమనోనాథ నుతచర్య శ్రీమహేశ, సర్వనత లసదచలాత్మజాకళత్ర
బాలజనములకెల్ల విస్పష్టముగను, జేతు లక్షణచంద్రిక చిత్తగించు.

గీ. పూర్వకవులకు భక్తితో మ్రొక్కి నాత్మ, కవుల వేడ్కనుతించి కాకవుల విడిచి
లఘుతరంబుగ జనులు సులక్షణంబు, దెలియ లక్షణచంద్రికఁ దెలుపు దీశ.

క. సుకవికృతిఘటపదార్థ, ప్రకరము ద్రుచ్చిలుచు నెపుడుఁ బరఁగుచు నుండీ
కుకవితనకముల కిలమ, త్సుకృతిస్నేహాభిలాష చొప్పడు నెటులన్.

గీ. మనువులక్షణంబు గనువా రెఱింగితే, దీనఁ గొన్ని మరలు దేటపడును
మున్నెఱుంగకుండి కన్న సూక్ష్మంబుగా, లక్షణంబు దెలియు లక్షణముగ-
(విషయము క్రొత్తదియును గాదు, చెప్పినంత సుకరముగాఁ దెలియుపద్ధతి యును గాదు.)

క. కంద మిారీతిగా కొక, యందంబున నైనఁ జెల్లు నాదిమపాదం
బందుఁ బదిరెండు మాత్రలు, చెందిరువది రెండవదియు శేషం బటులన్.

ఇందుకులక్ష్యము- జ్ఞానవాసిష్ఠరామాయణము.

క. ఇది తత్త్వరహస్యార్థము, పదసంగతిఁ దెలుఁగుపఱుచు ప్రాజ్ఞులకును బె
ట్టిదము తాత్పర్యవాసన, విదితంబుగఁ గవులు మెచ్చ వివరింతుఁ దగన్.

భారతము- శాంతిపర్వము-

జననీజనకసోదరులు, తనూభవులు.........
తేలుమందాయె బోనము, పాలాయెను మంచినీళ్ళు పండితవర్యా.

ఉ. బ్రహ్మవిరామమున్ భరనభారలగంబుల నుత్పలంబగున్.
మ. పదమూర్టన్ సరభంబులున్ నమయవల్ వల్లిన్న మత్తేభమా.
చ. నజభజజల్ జరేఫల గనంగ దశాయతి చంపకంబగున్.
క. పదుమూఁడుగోటులును న, ల్బదిరెండగులక్షలు దగుఁ బదియేడువేల్
పిదపేఁనూఱులు న్నిరు, వదియాఱుసమాంఘ్రివృత్త పంక్తులు దేవా.

49 పద్యములైన పిమ్మట- సేనాధిపత్యము శేషాచార్యులు నలనామ సం॥ జ్యేష్ఠ బ ర ఆదివారమునకికి యీలక్షణచంద్రికవ్రాసెను. అని- తర్వాత మరల మకారమెతికి యరలవశషసహామాత్రలకు యీ ౮ అక్షరములకు దాపల సున్నలు వున్నయెడల మకారము మాత్రమే యెతులుచెల్లును- ఇత్యాది గొన్నిపంక్తులు గలవు. పూర్తికాలేదు.

(64) అచ్చతెనుఁగునిఘంటువులు. —

ఒక తాటియాకుల చిన్నపుస్తకము. ఇందు చౌడప్ప సీసములు- ప్రగడపువారికందము లని రెండుభాగములు గలవు. ప్రగడపువారికందము లని మే కాని కవిపేరు లేదు. సుమారు 80 పద్యములు గలవు. చౌడప్పసీసములు ప్రారంభములో,

క. కప్పామెయిజేనిపేరిట, ముప్పదిసీసంబు లాంధ్రముగఁ జెప్పెను జౌ
డప్పయు నీకబ్బంబునఁ, దప్పెంచకుఁ డార్యులార తగనుతిసేతున్.

అనియున్నది. ఈతఁడు కవిచౌడప్పయో మఱియింకొకరో తెలియదు.

అంత్యోక్తపద్యము—

సీ. గోలనా ముగుదారిగోలనాఁ గను ముల్లుఁగోల యౌడయుఁబరిగోలయనఁగ
డిండు వనంబు కడిండు తోరంబు నుడిండు నుంటకును బేరిండు క్రీడ
తీర్థంబు చికిలి మెట్టంత్రు మట్టాట వాడంత్రు వాకంటఁ బ్రేగంత్రు బరువు
వెల్లి నిండుట పాలవెల్లి పాల్కడలి శే పెల్లి నాఁగను గొడుగెల్లి నాఁగ
తట్టియన యెడ్డె పెనుచోరపత్రె మీఁలు, తోట్టుపట్టాలవొడ్డి క్రోల్పత్తె నాఁగ
మత్త్రిచిట్టఁ బరున్న రాకుట్టమిన్న, కత్త్రిచెలివేల్ప ముజ్జగాల్బొబ్బిబాల్ప.

ప్రగడపువారికందములు ప్రారంభము.

క. శ్రీరమణీకుచలిప్తసు, సౌరభఘనసారగంధసారవనీరా
సారఘనసారసారస, సారరజోవత్స వత్ససారవిదారీ!

క. ఇమ్మహి నిరసించుట కగు, గిమ్మో నవఘుళించె నేవగించెను బలుమే
లమ్మాడెఁ దెగడె నెరస, క్రిమ్మాడె దురంగలించెఁ గేడించెనర్క.
పేరొప్పును మరుభూమికి, మోరపురతనాలమెట్ట మొరకబువి యనా
వారిజము బాడిదము నిం, డారును గంకేళి పేరు లంబురుహాక్షా.
ఏడ్తెఱయు సాంపరాయము, నేడ్తెఱయు నితాంతమునకు నిలఁ బేరొప్పుం
దోడ్తోనన సంప్రతి యగుఁ, దోడ్తోననఁ బూర్వమునకుఁ దొడరుర మేశా.
సారవయనఁ గేదారము, సారవయన సేతువునకుఁ జనుఁ బేరవనీ
బూరుగయన శాల్మలియును, బూరుగయనఁ గాహళంబు భూసురవినుతా.

ప్రాఁతలప్పులు మెండుగా నున్నవి. దానితోపాటు కవి బుద్ధిపూర్వకముగాఁ జేర్చిన "బుయనాఁగయోని గెబ్బియనా జయింపు మబ్బియనాఁగ మొయిలు గబ్బియనత్రుళ్లు" ఇట్టి పొరపాటులును గలవు.

క. వనదేవత కాల్రేఁడనఁ, దనరును గువ్వాకరి యేకతమునకుఁ జేరై
చను పంకకత్తి లాతా, మనఁ గూఁకటి యనఁగఁ జుట్టు అంబుజనేత్రా.

అను కందపద్యముకూడ సీసములచివర నున్నది. దీనిచివర సంస్కృతము ద్విరూపకోశముకొంతఁ గలదు.

వికృతినామసంవత్సర చైత్ర బ ౧ సోమవారము వఱకు క్రొత్తపల్లి లచ్చయ్య స్వంతమునకు వ్రాసికొనినపుస్తకము.